ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 115 పేజీలు: 12 వెల: 6.50

యూనస్‌ను దించేందుకు ఆర్మీచీఫ్ కసరత్తు

8 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు

9లో

## మోడీని ఢీకొంటే ఫలితం చూపించాం



### గుజరాత్ పర్యటనలో పాక్‌పై ప్రధాని ఆగ్రహం

**దాహోద్(గుజరాత్),మే 26:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దాహోద్ సభలో పాకిస్తాన్ చర్యలను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పిల్లల ముందు తండ్రిని దారుణంగా చంపి ఉగ్రవాదులు 140కోట్ల మంది భారతీయులకు సవాల్ విసిరారని అన్నారు. మోడీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో పాకిస్తాన్‌కు చూపించామన్నారు. పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా తన రక్తం మరిగిపోతోందని మోడీ పేర్కొన్నారు. భారత మహిళల సిందూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేసినట్టు ప్రకటించారు. పహల్గామ్ దాడికి భారత ప్రజలు కోరుకున్న రీతిలో ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పాక్‌లో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భారత్ మహిళలకు హాని కలిగించేవారు లేదా ఉగ్రవాదాన్ని >>2

# మహానాడుకు అంతా రెడీ

### నేడు మొదటిరోజు టిడిపి సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై ప్రధాన చర్చ

### రెండోరోజు ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా నివాళులు, ఇతర కార్యక్రమాలు

### కడపకు చేరిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మరికొందరు మంత్రులు

### పబ్బాపురంలో 101ఎకరాలలో సంబరాలు నిర్వహణ

### చివరి రోజు 5 లక్షల మందితో భారీ బహిరంగసభ



కడపలో మహానాడుకు ముస్తాబైన ప్రధాన వేదిక దృశ్యం

**కడప మే 26, ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడును 43 సంవత్సరాల తరువాత కడపలో మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. న బూతో న భవిష్యత్ అన్న రీతిలో మూడు రోజులు జరగబోవు మహానాడు పండుగకు సర్వం సిద్ధం అయింది. గత వారం రోజులుగా మంత్రులు సభా ప్రాంగణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేశారు. మహానాడు సంబరం నేటి నుంచి ప్రారంభం అవుతుంది. కడపలో నిర్వహిస్తున్న మహానాడు సంబరం చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కడప ఇంచార్జీ మంత్రి సబిత, అన్నమయ్యజిల్లా ఇంచార్జీ మంత్రి జన్నార్దన్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్య రెడ్డి, మాధవి రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మహానాడు ప్రాంగణం ఏర్పాట్లు పూర్తి చేశారు. మహానాడు సంబరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారంరాత్రి కడపకు చేరుకోనున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ కుప్పం నుంచి కడపకు రాత్రి 9గంటలకు కడపకు చేరుకున్నారు. ఇప్పటికే మంత్రులు తరలి వచ్చారు. కడప నగరంతో పాటు సభా ప్రాంగణం కమలాపురం నియోజకవర్గంపార్టీ >>2



## రిమాండ్‌కు కాకాణి

### నెల్లూరు సెంట్రల్‌జైలుకు తరలింపు

**నెల్లూరు క్రైమ్, మే 26, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డికి వెంకటగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. పొదలకూరు మండలం పరిధిలోని రుస్తుం క్వారీలో అక్రమ మైనింగ్ తవ్వకం, ఈ తవ్వకాల కోసం గిరిజనల్ పై దౌర్జన్యం చేయడం వంటి సంఘటనలపై పోలీసులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో ఏ5గా ఉన్న కాకాణి గత రెండు నెలలుగా అజ్ఞాతంలో ఉంటూ న్యాయస్థానాల్లో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోను ఆయనకు ముందస్తు బెయిల్ లభించకపోవడంతో ఇక ఆయన అరెస్టు తప్పదని భావించి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. గత నెల >>2

# జమిలి ఎన్నికలు సాధ్యమే



చెన్నైలో వన్ నేషన్, వన్ ఎలక్షన్‌పై జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

### వన్‌నేషన్-వన్ ఎలక్షన్‌తో ఎన్నోప్రయోజనాలు

### దేశానికి, తమిళనాడుకు ఇది కొత్తకాదు..

### చెన్నైలో ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల కలిగే ప్రయోజనా ఎన్నో ఉన్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తరచుగా ఎన్నికలు జరగడం వల్ల మన దేశం ఎన్నికల పనుల్లోనే కూరుకుపోతోందన్నారు.అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు నిరంతరం పనిచేయాల్సి వస్తోందన్నారు. ఎన్నికల ఖర్చుల వల్ల ప్రజా సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా ఎన్నికల ఖర్చు తగ్గించవచ్చు అన్నారు.ప్రజలకు మరిన్ని పథకాలు అమలు చేయవచ్చునని అన్నారు. చెన్నైలో తమిళనాడు రాష్ట్ర బీజేపీ నేతలతో ఒకే దేశం, ఒకే ఎన్నిక( వన్ నేషన్ వన్ ఎలక్షన్) జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు, ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రధాని ఒక ఆలోచన చేస్తే అది దృష్టితో ఉంటుందన్నారు. వికసిత్ భారత్ 2047ఆశయాలు నేరవేరాలంటే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశం ప్రజల్లో బలీయంగా వెళ్ళాలన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నికపై తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతోందని, కొందరు దీనిపై ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తీసుకొచ్చి ఉంటే మద్దతు ఇచ్చేవారు. గెలిస్తే ఈవీఎం సూపర్ అని, ఓడిపోతే అక్రమాలు జరిగాయని అంటున్నారని ఆయన అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని కరుణానిధి మద్దతు ఇచ్చారు. కానీ స్టాలిన్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో తమిళంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళ దేవుడు మురుగ స్వస్థలం తమిళనాడు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తమిళంలో మాట్లాడుతూ నేను పూజించే తమిళ దేవుడు మురుగ స్వస్థలం, మహాకవిస్వస్థలం, సిద్ధుల స్వస్థలం, నాకు చాలా ఇష్టమైన ఎంజిఆర్ స్వస్థలం. తమిళనాడుపై నాకు ఎప్పుడూ గౌరవం ఉంది అని అన్నారు. దీనిని వ్యతిరేకిస్తున్నవారు కరుణానిధి రాసిన నేంజుక్కు నీతి పుస్తకం చదవాలి. ఎందుకంటే కరుణానిధి ఆ పుస్తకంలో ఒకే దేశం ఒకే ఎన్నికకు మద్దతు ఇచ్చినట్లు రాశారు అని పవన్ కల్యాణ్ అన్నారు. హిమాలయ పర్వతాలు ఎలా తలవంచవో ప్రధానమంత్రి మోడీ సైతం ఎక్కడా తలవంచరు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మన దేశ శక్తిసామర్థ్యాలను చాటిన ఘనత మన ప్రధానమంత్రిదే అని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రధానికి ఎన్నడూ ఓట్లు వస్తాయా రావా అనేది ఆలోచన చేయలేదు. దేశ అభివృద్ధే లక్ష్యంగా కర్తవ్యనిర్వహణలో ఉన్నారు. ఇందుకు ప్రత్యక్ష తార్కాణం పి.ఎం-జన్‌మన్ కార్యక్రమం. కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్న ఈ కార్యక్రమం ద్వారా పర్టిక్యులర్లీ వల్నరబుల్ ట్రైబల్ >>2



యువకుల గల్లంతుపై ఆరా తీస్తున్న పోలీసులు

### విహారంలో విషాదం

## గోదావరిలో 8మంది యువకులు గల్లంతు

### శేరుల్లంకలో వేడుకకు వచ్చి నదీస్నానానికి వచ్చిన 11 మంది

### గాలింపు చర్యలు ముమ్మరం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 26 ప్రభాత వార్త :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని లంక సమీపంలో గోదావరి నదిలో పెను విషాదం చోటుచేసుకుంది. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరైన పలు కుటుంబాలకు చెందిన 11మంది యువకులు నదిలో స్నానానికి దిగగా, దురదృష్టవశాత్తు ఎనిమిది మంది గల్లంతయ్యారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల ప్రకారం, కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు శేరుల్లంకలో జరిగిన ఓ వేడుకకు వచ్చారు. వేడుక అనంతరం సరదాగా గడిపేందుకు 11 మంది యువకులు సమీపంలోని గోదావరి నదికి వెళ్లారు. నదిలో దిగిన కొద్దిసేపటికే ప్రమాదవశాత్తు లోతు ఎక్కువగా ఉండటంతో వారు నీటిలో మునిగిపోయారు. ఈ దుర్ఘటనలో గల్లంతైన యువకులను కాకినాడకు చెందిన క్రాంతి (20), పాల్ (18), సాయి (18), సతీష్ (19) గా గుర్తించారు. అలాగే, ఐ.పోలవరం మండలం ఎర్రగరువుకు చెందిన మహేష్, రాజేష్ (13), మండపేటకు చెందిన రోహిత్, మరియు శేరుల్లంకకు చెందిన మరో మహేష్ కూడా గల్లంతైన వారిలో ఉన్నారు. ఈ విషయం తెలియగానే బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. ఒక్కసారిగా ఇంతమంది యువకులు గల్లంతు కావడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. శేరుల్లంక గ్రామంలో విషాదకరమైన వాతావరణం నెలకొంది. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా ఎస్.పి ముమ్మిడివరం సి.ఐ, ఎస్.ఐ ల పర్యవేక్షణలో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. స్థానిక మత్స్యకారులు మరియు సహాయక సిబ్బంది >>2

### యువకుల గల్లంతుపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ,మే26, ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం కమిని లంక సమీపాన గోదావరిలో ఎనిమిది మంది యువకులు గల్లంతవ్వడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోదావరిలో స్నానానికి దిగి ఎనిమిది మంది యువకులు గల్లంతైన విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్‌తోఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గల్లంతైన యువకుల కోసం చేపట్టిన గాలింపు చర్యల గురించి సీఎంకు కలెక్టర్ వివరించారు. గల్లంతైన వారిని రక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. >>2

### పూర్తి స్థాయి డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా



**విజయవాడ,మూ26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇన్‌చార్జ్ డీజీపీగా వ్యవహరిస్తున్న హరీశ్‌కుమార్ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆయన ఏపీ పూర్తి స్ధాయి డిజీపీగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హరీశ్‌కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా జమ్మూకాశ్మీరుకుచెందిన వారు, ఖమ్మం ఏఎస్పీగా తన తొలి పోస్టింగ్ పొందారు. మెదక్, పెద్దపల్లిలో ఏఎస్పీగా >>2

## పవన్ సినిమాలు ఆపే దమ్మెవరికి?

### థియేటర్లు మూసివేయడం జరగని పని

### ఎపి మంత్రి దుర్గేష్‌కు కృతజ్ఞతలు

### తెలంగాణ ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు వివరణ



ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే26:** రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల యాజమాన్య సమస్యలు, బంద్ ప్రకటనల నేపథ్యంలో నెలకొన్న గందరగోళంపై ప్రముఖ నిర్మాతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. తమపై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సినిమా థియేటర్ల బంద్ విషయమై జరుగుతున్న చర్చపై ప్రముఖ నిర్మాత, పంపిణీదారుడు, ఎగ్జిబిటర్, తెలంగాణ ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు వివరణ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమా రంగానికి అండగా ఉంటామని ప్రకటించిన ఎపి సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌కు కృత జ్ఞతలు తెలిపారు. ఈ వివాదానికి ఆయన ఓ రకంగా ఫుల్ స్టాప్ పెట్టారని అన్నారు. తొమ్మిది రోజులుగా జరుగుతున్న ఓ ఇష్యూని కన్ క్లూజ్ చేయడం ఆనందంగా ఉందని, మినిస్టర్ ఇచ్చిన స్టేట్ మెంట్‌తో ఫుల్‌స్టాప్ పడిందని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 19న తూర్పు గోదావరిలోని పంపిణీదారులు, ఎగ్జిబిటర్స్ >>2



## ఆసుపత్రికి వల్లభనేని తరలింపు

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:**వైకాంగ్రెస్‌పార్టీ నేత,మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీకి తీవ్ర అస్వస్థతతో ఇబ్బంది పడుతున్నారు.ఆయనను ఆయన పరిస్థితి ఎంత మాత్రం బాగాలేదని వంశీ బంధువులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో ఆయనకు ఉద్దేశపూర్వకంగా వైద్యం అత్యవసరంగా అందించాల్సి ఉందని వారు అంటున్నారు. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రికి తీసుకొచ్చారు. మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య వంశీపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా వైద్యం అందించకుండా చేస్తున్నారని అభియోగించారు. విజయవాడ జీజీహెచ్‌ఈ క్రమంలో గుంటూరు జీజీహెచ్ ప్రధాన ద్వారాన్ని పోలీసులు మూసివేశారు. పోలీసుల హడావుడితో రోగులు,వారి బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేస్టేషన్ వైపు ఉన్న ద్వారం నుండి రోగులను లోపలికి రావాలన్నారు. దీంతో నడవలేని పరిస్థితిలో చుట్టూ ఎలా తిరిగి రావాలని వారు వాపోతున్నారు. నకిలీ ఇళ్ళ పట్టాల కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శ్వాసకోస సంబంధిత సమస్యలతో ఆయన ఇబ్బంది పడుతున్నారు. దీంతో కంకిపాడు ఆస్పత్రిలో వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు.

**కోర్టులో చుక్కెదురు:** వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టులో చుక్కెదురైంది. వల్లభనేని వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వంశీ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. వంశీ బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కాగా వంశీ ఇదే కేసులో అరెస్టై విజయవాడ >>2

## వానొచ్చె.. వరదొచ్చె..




భారీ వర్షాలకు ముంబయిలో ఏరులైన వరద

### నాలుగు రాష్ట్రాల్లో కుంభవృష్టి

### మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, తమిళనాడులో స్తంభించిన జనజీవనం

### ముంబయలో రెడ్ అలర్ట్, 'మెట్రో' స్టేషన్ నీట మునక



**ముంబయి, మే26:**మహారాష్ట్రలోని తీరప్రాంత జిల్లాలతోపాటు అర్బన్ జిల్లాలను కూడా భారీ వర్షాలు ముంచెత్తాయి. ఉరుములు మెరుపులతోపాటు తీవ్రస్థాయిలో ఈదురుగాలులు మహారాష్ట్ర ప్రజలను అతలాకుతలంచేస్తున్నాయి. సోమవారం ఉదయం నుంచి కొనసాగుతున్న వర్షాలు మహారాష్ట్ర రాజధాని ముంబ యిని వరదలతోముంచెత్తాయి. ఇప్పటికే థాణె, రత్నగిరి, రాయ్‌గఢ్ జిల్లాలకు రెడ్‌అలర్ట్ జారీచేసింది. రాత్రికిరాత్రే కురిసిన భారీ వర్షం ముంబయిలోని లోతట్టుప్రాంతాలను ముంచివేసింది. కొన్ని సబర్బన్‌రైళ్ల రాకపోకలు నిలిచి పోయాయి. ఛత్రపతి శివాజి మహరాజ్ ఎయిర్ పోర్టునుంచివెళ్లే విమానసర్వీసులనుకూడా నిలిపివేసారు. స్పైస్ జెట్, ఇండిగో సంస్థలు తమతమ ప్రయాణీకులకు సందేశాలు పంపించాయి. >>2



నీట మునిగిన ముంబయిలోని మెట్రో స్టేషన్

27-5pg2exHMNWJQE.qxd:27-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:24 AM Page 1





సోమవారం కర్ణాటకలో భారీ వర్షం



సోమవారం తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఎడతెరిపిలేని వాన దృశ్యం

# వానొచ్చె.. వరదొచ్చె..

>> నారిమన్ పాయింట్‌నుంచి లోతట్టుప్రాంతాల్లో భారీ ఎత్తున వర్షం నీరునిలిచిపోయింది. ఆరునుంచి ఏడు గంటలకే 40 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గ్రాంట్‌రోడ్‌లో 36 మిల్లీమీటర్లు, కొలాబాలో 31 మిల్లీమీటర్లు, బైకుల్లాలో 21 మిల్లీమీటర్లు వర్షంకురిసింది. ముంబయి, కొంకణ్ ప్రాంతాల్లో మరింత భారీ ఎత్తున వర్షం కురుస్తోంది. వొర్లిలోని భూగర్భ మెట్రోప్రాంతం మొత్తం వర్షపునీటితో నిండిపోయింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా చుట్టుముట్టాయి. రానురాను ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. గంటకు 50నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కొన్ని జిల్లాలను చుట్టుముట్టాయి. పూణె, సతారా, సింధుదుర్గ్, పాల్ఘర్, థాణె, రాయ్‌గడ్, రత్నగిరిజిల్లాల్లో భారీవర్షాలు కురిసాయి. అలిహియానగర్, కోల్హాపూర్, సాంగ్లి, సోలాపూర్, లాతూర్‌జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసారు. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీవర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ (ఐఎండి) శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆతర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది. ఇకపోతే కర్ణాటక కోస్తా జిల్లాల్లో కూడా భారీ వర్షం కురిసింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డిఆర్‌ఎప్ బృందాలనురంగంలోకి దించింది. ఐదురోజులపాటు కర్ణాటక కోస్తా జిల్లాలకు రెడ్ అలర్ట్ అమలులో ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఇక తమిళనాడులోని వాతావరణకేంద్రం ఇప్పటికే నీలగిరి హిల్స్‌కు రెడ్ అలర్ట్ జారీచేసింది. కోయంబత్తూరు ప్రాంతంలో కూడా ఇదే విధంగా భారీ వర్షాలు కురుస్తాయి. 28వ తేదీవరకూ ఇదే తీరు ఉంటుందని పశ్చిమఘాట్ ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించినట్లు వాతావ రణకేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప ఇళ్లనుంచి బయటికి రావద్దని హెచ్చరికలు జారీచేసింది. అదేవిధంగా కేరళలోని 11 జిల్లాల్లోకూడా రెడ్ అలర్ట్ జారీ అయింది. కొట్టాయం, ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిశూరు, పాలక్కడ్, మలాప్పురం, కోజికోడ్, వాయనాడు, కన్నూరు, కాసరగడ్ జిల్లాలకు రెడ్‌అలర్ట్‌జారీచేసారు. తిరువనంతపురం, కొల్లం, అలప్పూజ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసారు. దక్షిణాసియా ప్రాంతం ఈ వేసవిలో అత్యంత వేడి, గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదుచేసింది. రానురాను వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీనితో ఈప్రాంతంలో ఇప్పటికే సగటు వార్షిక వర్షపాతంలో 80శాతం నమోదయినట్లు వాతావరణశాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

## అభివృద్ధిపనులపై ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**కుప్పం, మే 26 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సిఎం చంద్రబాబునాయుడు జిల్లా ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ద్రవిడ వర్సిటీ హెలిప్యాడ్ వద్ద సిఎం చంద్రబాబునాయుడు తన కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ విద్యాధరిలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. కుప ్పంతోపాటు జిల్లాలో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సిఎం సూచించినట్లు తెలిసింది.



సోమవారం శివపురం వద్ద ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

## ప్రజలనుంచి వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు

**శాంతిపురం, మే 26 ప్రభాతవార్త:** మూడు రోజుల కుప్పం పర్యటనకు విచ్చేసిన సిఎం చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం శివపురం వద్ద ఉన్న తమ నివాస ం వద్ద ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు వింటూ వారి నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుకు ఆదేశించారు. అనంతరం 10.50గంటలకు ద్రవిడ వర్సిటీలోని హెలిప్యాడ్‌కు రోడ్డుమార్గంలో బయలుదేరారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, స్థానిక నేతలు విశ్వనాథనాయుడు, ఉదయ్‌కుమార్, జనార్ధనరెడ్డి, బాలు, రమేష్, జయరాంరెడ్డి, నాగభూషణరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా వర్షాలే

**విజయవాడ,మూ26,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు కేరళతో పాటు గోవా,కర్నాటక, మహారాష్ట్ర,మిజోరాం,మణిపూర్,నాగాలాండ్ లోని మరి కొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. రాగల మరికొద్ది గంటల్లో రాయలసీమను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణం విభాగం (ఐఎండీ) తెలిపింది. దాంతో రానున్న మూడు రోజుల పాటు ఏపీలో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. ఆవర్తనం,ద్రోణి ప్రభావంతో ఇప్పటికే ఉత్తర కోస్తా జిల్లాల్లో వానలు,ఈదురుగాలులు కొనసాగుతున్నాయి. వారం రోజుల ముందుగానే ఏపీకి రుతుపవనాలు వస్తున్నాయి. మహారాష్ట్ర లోని రత్నగిరి సమీపంలో తీరం దాటిన వాయుగుండం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది.ప్రస్తుతం మహారాష్ట్ర,కర్నాటక పరిసరాల్లో కొనసాగుతోన్న అల్పపీడనం...క్రమంగా తూర్పు దిశగా పయనించి ఈ రోజుకి మరింత బలహీన పడుతుందని ఐఎండీ పేర్కొంది. ఇక మంగళవారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో రాబోయే 4 రోజుల్లో కోస్తాంధ్ర,రాయలసీమ,తెలంగాణ లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది.ఈ నెల 27 నాటికి పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కొన్ని ప్రాంతాల్లో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. బలమైనఈదురుగాలులు గంటకు 40 నుంచి 50కిలోమీటర్లతో వీచే అవకాశంఉంది.రాగల 7రోజుల్లోగరిష్ట ఉష్ణోగ్రతలు3 నుంచి5 డిగ్రీలు తగ్గే అవకాశం ఉంది.

# మోడీని ఢీకొంటే ఫలితం చూపించాం

>> వ్యాప్తి చేసేవారు మట్టిలో కలవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు. పహల్గామ్ ఘటన దేశాన్ని కదిలించింది. కఠినమైన చర్య తీసుకోవాలని అంతా డిమాండ్ చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏప్రిల్ 22న, దాడి చేసిన వారిని ఆపరేషన్ సిందూర్‌తో మట్టిలో కలిపేశామన్నారు. పాకిస్తాన్ ఏకైక లక్ష్యం భారత్‌ను ద్వేషించడం. మనకు హానికలిగించాలన్న మార్గాలపైనే ఆలోచిస్తోందని మండిపడ్డారు. కానీ మన దేశం మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికవృద్ధి సాధించే లక్ష్యంతోముందుకువెళుతున్నదన్నారు. దహోద్‌లో రూ.24వేలకోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

**మే 26.. చాలా ముఖ్యమైన రోజు:** 11 ఏళ్ల క్రితం 2014లో ఇదే రోజు ప్రధాని పగ్గాలు చేపట్టానని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణంలో మే 26ని ఒక ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. 2014లో ఇదే తేదీన తాను తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ రోజు మే 26. 2014లో ఇదే తేదీన, నేను మొదటిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని మొదట, గుజరాత్ ప్రజలు నన్నుఆశీర్వదించారు, తరువాత కోట్లాది మంది భారతీయులు నన్ను ఆశీర్వదించారు. అంటూ మోడీ పేర్కొన్నారు. వడోదర తర్వాత దాహోద్‌కు వెళ్లిన ప్రధాని, భారతీయ రైల్వేలకు కొత్త గిఫ్ట్ ఇచ్చారు. దాహోద్‌లో రైలు ఇంజిన్ల తయారీ కర్మాగారాన్నిదేశానికి అంకితం చేశారు ప్రధాని మోడీ. ఈ ప్లాంట్‌లో తయారైన తొలి ఎలక్ట్రిక్ రైల్ ఇంజిన్‌కు ప్రధాని పచ్చజెండా ఊపారు. భారతీయ రైల్వేల లోడింగ్ కెపాసిటీ ఈ రైలు ఇంజిన్లు పెంచబోతున్నాయన్నారు. మూడేళ్లక్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపనచేసానని, ఎన్నో విమర్శలుచేసారని, ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాదివేసారని, ఏనిర్మాణాలు చేపట్టరని విమర్శించారని, కానీ ఇపుడు లోకోమోటివ్ తయారయిందని అది మనకు విమర్శలు చేసినవారికి కూడా కనిపిస్తోందన్నారు. ఇక్కడ 9000 హార్స్‌పవర్ సామర్థ్యమున్న ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్ల ఉత్పత్తి చేస్తారు. మొత్తం 80వేల కోట్ల పనులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

# మహానాడుకు అంతా రెడీ

>> జెండాలు, తోరణాలు, భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో పసుపుమయమైంది. ఎటు చూసినా జెండాలు రెపరెపలాడుతూ పసుపు రంగులో కనిపిస్తోంది. కడప నగరంలోనే పబ్బాపురం సమీపంలో సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో మహానాడు ప్రాంగణం ఏర్పాటు చేసి మూడు రోజుల పండుగ నిర్వహిస్తున్నారు. చివరి రోజు 29న జరుగు భారీ బహిరంగ సభకు 5 లక్షల మందికి పైగా తరలివస్తున్నట్లు మంత్రులు తెలిపారు. గతంలో జరిగిన మహానాడుకు, ఇప్పుడు జరుగుతున్న మహానాడుకు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని మంత్రులు పేర్కొన్నారు. ఇప్పటికే మంత్రులు అచ్చెన్నాయుడు, పొల్లా రవీంద్ర, నారాయణ, నిమ్మల రామానాయుడు, పార్థసారధి, వాసిరెడ్డి సుభాష్‌తోపాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తరలివచ్చారు. ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన నేతలు, మంత్రులు మహానాడుకు సంబంధించి విజయవంతం చేసేందుకు భారీగా జనాభాను సమీకరించేందుకు బాధ్యతలు ఆయా పార్టీ నాయకులకు సమీక్షలో అప్పజెప్పడం జరిగింది. ఈ మహానాడులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 10 మంది ఎస్పీలు, 5వేల మంది సిబ్బంది, 150 సిసి కెమెరాలు, డ్రోన్ల సహకారంతో నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొదటి రోజు మంగళవారం ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు ప్రారంభం కానుంది. తరువాత ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళితో మహానాడు ప్రారంభం కానుంది. 12 గంటలకు ముఖ్యమంత్రి ఉపన్యాసం చేస్తారని మంత్రులు తెలిపారు. రెండవ రోజు ప్రతినిధుల సభతోపాటు పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 152 జయంతి సందర్భంగా నివాళులు అర్పించి, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మాణంపై చర్చించి ఆమోదించనున్నారు. ఈ రెండు రోజులు జరుగు సభకు సుమారు 20 వేల మంది హాజరవుతారని



మహానాడు ప్రాంగణం వద్ద పోలీసు బందోబస్తు

వారు తెలిపారు. సభా వేదిక 450 మంది కూర్చునేలా వారు నిర్మాణం చేపట్టారని తెలిపారు. చివరి రోజు 29వ తేది 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని, ఇది చరిత్రలో నిలబడిపోయే విధంగా ఉండిపోతుందన్నారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వాహనాలలో కడపకు చేరుకుంటున్నారు. ఎవరికి ఎలాంటిఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టామని మంత్రులు తెలిపారు. రోజువారి కార్యక్రమాలలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానికనాయకులతో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయలసీమ వంటలతో భోజనవసతి కల్పించామన్నారు. రాయలసీమ అభివృద్ధి తోపాటు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.ఈ సభావేదిక ద్వారా రాయలసీమ అభివృద్ధి బాట పడుతుందన్నారు. మహానాడు మూడు రోజుల పండగ చరిత్రలో నిలబడే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహానాడు కార్యక్ర మానికి ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి ఆ పార్టీ నాయకులు, అభిమానులు తరలిరానున్నారు.

## రిమాండ్‌కు కాకాణి

>> నాలుగవ తేదీ నుండి పోలీసులు ఆయన కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు బెంగళూరు శివార్లలో ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఆయనను వెంటనే నెల్లూరులోని పోలీస్ శిక్షణ కేంద్రానికి తీసుకువచ్చి జిల్లాకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అనంతరం సోమవారం ఉదయం కాకాణిని ప్రత్యేక బందోబస్తుతో వెంకటగిరి కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో వాదన అనంతరం న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డికి 14 రోజులపాటు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పోలీసు అధికారులు, సిబ్బంది ఆయననెల్లూరుకేంద్రకారాగారానికి తరలించారు.

**అరెస్ట్ అక్రమం.. వైసీపీ నేతలు:** కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ప్రభుత్వం నమోదు చేయించిన కేసు అక్రమమని, ఆయన్ను అన్యాయంగా ఇరికించారని ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన వైసిపి నేతలు ఆరోపించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేసిన మొదలు కోర్టు తీర్పు వెలువడిన అనంతరం జైలుకు తరలించేంతవరకు ఆయన అభిమానులు వైసిపి కార్యకర్తలతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నాయకులందరూ అన్నిచోట్ల ఆయన వెంట ఫాలో అయ్యారు. ఈ సందర్భంగా పలుచోట్ల వారు విలేకరులతో మాట్లాడుతూ ఏ 1 నుండి ఏ 4 వరకు ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్నవారందరికీ న్యాయస్థానాలు బెయిలు మంజూరు చేశాయని, ఏ 5 గా కాకాణి గోవర్ధన్ రెడ్డికి మాత్రం ప్రభుత్వం కొట్టపల్లి బెయిలు రాకుండా చేసిందని ఆరోపించారు. కాకాణిని జైలు లోపలికి తరలించే సమయంలో జైలు వద్ద ఆయన అనుచరులు, వైసీపీ నాయకులతో ఉద్రిక్తత వాతావరణం కనబడింది.

## ఆసుపత్రికి వల్లభనేని తరలింపు

>> జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

**పోలీసుల కస్టడీ పిటిషన్:** మరోవైపు ఇదే కేసులో వల్లభనేని వంశీని కస్టడీకి కోరుతూ హనుమాన్ జంక్షన్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. మరో 2 రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ నూజివీడు కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

## గోదావరిలో 8మంది యువకులు గల్లంతు

>>కూడా గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. అయితే, చీకటి పడుతుండటంతో గాలింపు చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఒకేసారి ఎనిమిది మంది యువకులు నీటిలో మునిగిపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నదిలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఇది మొదటిసారి కాదని స్థానికులు అంటున్నారు. నదిలో లోతు ఎక్కువగా ఉండటం మరియు సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మరియు స్థానిక అధికారులు గల్లంతైన యువకుల ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రేపు ఉదయం వెలుగు వచ్చాక గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేసే అవకాశం ఉంది. ఈ విషాదకరమైన ఘటనతో ఆ ప్రాంతంలో అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. గల్లంతైన వారి కుటుంబాలకు గ్రామస్థులు మరియు బంధువులు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# జమిలి ఎన్నికలు సాధ్యమే

>> గ్రూప్స్ (పి.వి.టి.జి.) ఉండే ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించగలుగుతున్నాము. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే పి.ఎం.- జన్ మన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.555.61 కోట్ల నిధులతో 612.72 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తున్నాము. ఇవన్నీ పి.వి.టి.జి. ఆవాసాలను అనుసంధానించే రహదారులే. వీటి ద్వారా ఏడు జిల్లాల్లో 239 పి.వి.టి.జి. ఆవాసాలకు రహదారులు ఏర్పరచగలుగుతున్నాము. ఓట్లు కోసం చూస్తే... 239 ఆవాసాలకు రహదారులు మూలంగా సుమారు 50 వేల మందికి రోడ్డు సౌకర్యం వస్తుంది. వారు మనకు ఓట్లు వేస్తారా లేదా అనే ఆలోచన ఎక్కడా చేయలేదు మన గౌరవ ప్రధాన మంత్రి. అదే మొత్తాన్ని ఓట్లు వస్తాయి అనే చోట వెచ్చించవచ్చు. ప్రతి ఒక్కరికీ, అన్ని ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందాలి అనే ఉద్దేశంతో మోడీ ముందడుగు వేస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ముందుకు వెళ్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర క్యాబినెట్ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలియచేసింది. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారికి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ మూడు నెలలపాటు రాష్ట్రంలో పర్యటించి రూపొందించిన నివేదికను అనుసరించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాము. ఆపరేషన్ సిందూర్, అందుకు దారి తీసిన పరిస్థితులు చాలా క్లిష్టమైనవి. ఇటువంటి దశలో కూడా ప్రజల రక్షణతోపాటు వారి భవిష్యత్తు కోసం ప్రధానమంత్రి ఆలోచన చేశారు. కుల గణన చేపట్టడం అనేది ఎంతో అవసరం. దేశంలో ఉన్న కులాల పరిస్థితులు, వారి జీవనం, వృత్తులు, స్థితిగతులు తెలుస్తాయి. వారికి జీవనోపాధుల మెరుగుదలకు ఏ విధమైన చర్యలు చేపట్టాలి, ఏ పథకాలు తీసుకురావాలో పాలన వర్గాలకు ఒక స్పష్టత వస్తుంది" అన్నారు.1952- 67 వరకు దేశంలో ఒకేసారి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జాతీయ కన్వీనర్ అనిల్ ఆంథోనీ, బీజేపీ తమిళనాడు నేతలు అర్జున మూర్తి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ విచారణ రెండో రోజు పూర్తి, ముగిసిన కస్టడీ

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ అక్రమాల కేసులో నిందితుడు ఐపిఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు రెండో రోజు విచారించారు.కోర్టు పీఎస్ఆర్‌ను పోలీసు కస్టడీకి రెండు రోజుల పాటు అనుమతినిచ్చింది.. పీఎస్ఆర్ ఆంజనేయులుకు సోమవారం కస్టడీ ముగిసింది.రెండు రోజుల పోలీసు కస్డడీలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఏ మాత్రం సహకరించలేదని అధికారులు అంటున్నారు.ఆయన ప్రతి విషయాన్ని దాటవేసారని తెలిపారు.ఈ రోజుతో ఆయన కస్టడీ ముగిసినందున ఆస్పత్రిలో వైద్య పరీక్షలు జరిపించి,కోర్టు హాజరు పరుస్తామని,తరువాత సబ్ జైలుకు పంపిస్తామని తెలిపారు. ఆయనతో పాటు ఏ2 మధుసూధన్‌ను కూడ పోలీసులు ప్రశ్నించినట్లు సమాచారం.విచారణఅనంతరం పీఆర్ఎస్ఏతో పాటుగా విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. వీరిద్దరిని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు అధికారులు ప్రశ్నించారు. వారిని రాత్రి సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచారు. పీఎస్ఆర్ ఆంజనేయుల్ని సుమారు 30కి పైగా ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. దేనికి వారి నుంచి బదులు రాలేదంటున్నారు. కనీస సాక్ష్యాధారాలు లేకుండా మీడియా కథనాలు ఆధారంగా తమను అరెస్ట్ చేసారని వారిద్దరు విచారణ సందర్భంలో ఆరోపించారంటున్నారు.విచారణాంశాలను పోలీసులు వెల్లడించాల్సి ఉండగా ఉహాజనీతంశాలు బయటకు వస్తున్నాయని పీఎస్ఆర్ ఆంజనేయుల్ని పోలీసులను ప్రశ్నించినట్లు సమాచారం.

## సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

>> బాధిత కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సీఎం సూచించారు. **హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి:** నీటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అధికా రులకు సీఎం పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని నీటి వనరులు ఉన్న అన్ని ప్రాం తాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నీటి కుంటలు, చెరువులు వంటి ప్రాంతాలను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు కనిపించక పోయినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

## పూర్తి స్థాయి డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా

>>సేవలందించారు.కృష్ణా,నల్గొండ జిల్లాల ఎస్పీగా ఆయన పనిచేసారు. ప్రజా ఫిర్యాదులపై ఆయన స్వయంగా స్పందించేవారు.ఎస్ఐలు, సీఐలు ఉమ్మడి కృష్ణా జిల్లాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారి ప్రజా ఫిర్యాదు మేరకు విచారించి కఠిన చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. గుంటూరు రెంజీ ఐజీగా, శాంతి భద్రతలు విభాగంబ, ప్రోవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ,అదనపు డీజీపీగా పని చేసారు. 2022 మే నుంచి హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. జనవరి31న అప్పటి డీజీపీ ద్వారకా తిరమలరావు పదవి విరమణ చేసారు. దాంతో ఇన్ చార్జి డీజీపీగా హరిశీకుమార్ గుప్తాను ప్రభుత్వం నియమించింది. తాజాగా పూర్తి స్థాయిలో బాధ్యతలు అప్పగించింది.

## సౌర విద్యుత్తును ప్రోత్సహించడానికి సమగ్ర విధానం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** సౌర విద్యుత్ ద్వారా దేశం 2030 నాటికి 500 గిగా వాట్ల స్వదేశీ తయారీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్‌ను ప్రోత్సహించడానికి ఒక సమగ్ర విధాన చట్టాన్ని అభివృద్ధి చేసిందని అన్నారు. ఇది ఫలితాలను ఇస్తూ మన రాష్ట్రం భారతదేశపు సౌర తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుండటం సంతోషంగా ఉందని అన్నారు. తాము రాష్ట్రానికి మరిన్ని తయారీదారులను తీసుకువచ్చి, దేశ పర్యావరణ పరివర్తనను నడిపించటంతో పాట ప్రజలకు లక్షలాది ఉద్యోగాలను కూడా సృష్టిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# పవన్ సినిమాలు ఆపే దమ్మెవరికి?

>> ఏర్పాటు చేసుకున్న మీటింగ్ లో పర్సెంటేజ్ విధానంలో ఆడితే తమకు బాగుంటుందని థియేటర్ ఓనర్స్ చెప్పారు. ఇవాళ యేడాదికి 150 సినిమాలు విడుదలైతే, 90 శాతం పర్సంటేజ్ సిస్టమ్‌లోనే ప్రదర్శితమోతున్నాయి. కొన్ని సినిమాలే రెంట్ లేదా పర్సంటేజ్‌కు ఆడుతున్నాయన్నారు. ఆ విషయంలోనే ఎగ్జిబిటర్స్ అభ్యంతరం చెబుతున్నారు. ఈస్ట్ గోదావరి ఎగ్జిబిటర్స్ తమ నిర్ణయాన్ని హైదరాబాద్‌లోని ఎగ్జిబిటర్స్‌కు తెలిపారు. దీనిపై ఏప్రిల్ 26న జరిగిన గిల్డ్ మీటింగ్‌లో మేం చర్చించాం. ఆరు నెలల పాటు వారి ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని నిజంగా నష్టం వస్తోందనిపిస్తే, తప్పకుండా వారికి సాయం చేద్దామని మేం అనుకున్నాం. సహజంగా పెద్ద సినిమాలకు మొదటివారం రెంట్ ఇస్తున్నాం. ఆ తర్వాత పర్సెంటేజ్ ఇస్తున్నాం. ఇది కొందరు ఎగ్జిబిటర్స్‌కు నచ్చడం లేదు. మేం ఈ విషయాల గురించి గిల్డ్‌లో మాట్లాడే సమయానికి 'హరిహర వీరమల్లు' రిలీజ్ డేట్ ఫిక్స్ కాలేదు. కాబట్టి ఇది ఆ సినిమా వ్యతిరేకంగా జరిగిన నిర్ణయం అనేది కరెక్ట్ కాదు. ఇక థియేటర్ల విషయానికి వస్తే... నైజాంలో 370 సింగిల్ స్క్రీన్ ఉంటే మాకు, మా మిత్రులకు కలిపి 30 థియేటర్లు ఉన్నాయి. ఏసియన్ ఫిలిమ్స్ సునీల్ నారంగ్, సురేశ్ బాబుకు వాళ్లకు 90 ఉన్నాయి. మిగిలిన వాటిని ఓనర్స్ లేదా వారి సంబంధీకులు నడుపుతున్నారు. మా గిల్డ్ మీటింగ్ తర్వాత తెలంగాణలోని సింగిల్ థియేటర్స్ ఓనర్స్ కూడా పర్సంటేజ్ గురించి శిరీష్‌ను అడిగారు. అతను నా దృష్టికి తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే... మే 18న ఎపి, తెలంగాణ ఎగ్జిబిటర్స్ మీటింగ్ పెట్టుకున్నారు. ఆ మీటింగ్ చివరిలో నేను వెళ్లాను. ఆ రోజున మీటింగ్‌లో ఏం జరిగిందో పూర్తిగా తెలుసుకోకుండానే 'జూన్ 1 నుండి థియేటర్స్ బంద్' అనే ప్రచారం మీడియాలో మొదలు పెట్టారు. నిజానికి ఆ సమస్యను ఫిల్మ్ ఛాంబర్ దృష్టికి తీసుకెళ్లమని చెప్పాను. ఎగ్జిబిటర్స్ కూడా త్వరలో జరుగబోయే జాయింట్ కమిటీ మీటింగ్‌లో తమకు అనుకూలంగా నిర్ణయం రాకపోతేనే థియేటర్లు బంద్ చేస్తామని చెప్పారు. కానీ అప్పటికే ఓ నిర్ణయం తీసుకున్నట్టుగా తప్పుడు ప్రచారం అంతటా జరిగిపోయింది. అయితే ఆ తర్వాత నిర్మాతలు, పంపిణీ దారులు జరుపుకున్న మీటింగ్‌లో థియేటర్ల బంద్ చేయకూడదనే నిర్ణయం తీసుకున్నారు. ఎగ్జిబిటర్స్‌తో చర్చలు జరిపి సానుకూల నిర్ణయం తీసుకుందామని భావించారు. ఈ నెల 30న జరిగే ఛాంబర్ ఇసి మీటింగ్ ఓ కమిటీని ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకుంటారు' అని దిల్ రాజు తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో అనవసరంగా 'హరిహర వీరమల్లు' మూవీని లాగారని దిల్ రాజు వాపోయారు. కల్యాణ్ సినిమాను ఆపే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని తెలిపారు. సినిమా వాళ్లకు రెండు ప్రభుత్వాలతో పని ఉంటుందని, ఎపిలో ప్రభుత్వం మారిన తర్వాత సినిమా వాళ్లకు చాలా చక్కని యాక్సెస్ లభించిందని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రలోనూ తనకు ఇరవై థియేటర్లు ఉన్నాయని చెప్పారు. సినిమా రంగానికి ప్రభుత్వాలతో ఖచ్చితంగా పని ఉంటుందని, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు అండగా ఉండాలని కోరుకుంటామని అన్నారు. కొందరు ఆయనకు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్లే పవన్ కళ్యాణ్ కోపానికి గురయ్యారని అన్నారు. ఒకవేళ ఆయన తిట్టినా పడతామని, పెద్దన్న స్థానంలో ఉన్న ఆయనకు ఆ హక్కు ఉందని తెలిపారు. సినిమా ఇండస్ట్రీలో ఏకాభిప్రాయం లేని కారణంగానే చాలా సమస్యలు వస్తున్నాయని, తమ గిల్డ్ లోనే కాకుండా... ప్రతి చోట ఈ సమస్య ఉందని దిల్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నిర్మాతలు సైతం గేమ్ ఛేంజర్ పైరసీని నేనే చేశానంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారని, ఎవరైనా తమ సినిమాను తాము చంపుకుంటారా అని దిల్ రాజు అన్నారు.

**ఆస్కార్ నటులు అంటూ బండ్ల గణేశ్ సెటైర్**

అయితే, దిల్ రాజు మీడియా సమావేశం జరుగుతున్న సమయంలోనే మరో ప్రముఖ నిర్మాత బండ్ల గణేశ్ చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 'ఆస్కార్ నటులు, కమలహాసన్లు ఎక్కువైపోయారు. వీళ్ల నటన చూడలేకపోతున్నాం' అంటూ బండ్ల గణేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఆయన ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై స్పష్టత లేనప్పటికీ, దిల్ రాజు ప్రెస్ మీట్ జరుగుతున్న తరుణంలో ఈ ట్వీట్ రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. బండ్ల గణేశ్ వ్యాఖ్యలు దిల్ రాజును ఉద్దేశించే కావొచ్చని పలువురు సామాజిక మాధ్యమాల్లో కామెంట్స్ చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు,
అమావాస్య ఉ.8.33
శుక్ల పాడ్యమి తె.5.03
రోహిణి రా.2.51
వర్జ్యం ఉ.7.55-9.21
దు.ఉ.8.11-9.03, 2) రా.11.48-12.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తు సేకరణ.

**వృషభం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. విందు వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వాహనసౌఖ్యం.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం:** అనుకోని ఖర్చులు పెరుగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సోదరుల కలయిక.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడుతాయి. ఋణబాధలు తప్పవు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కన్య :** ప్రయాణాలు లాభిస్తాయి. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వస్తు సేకరణ.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూరప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యవహారాలలో నిదానం అవసరం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. బాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** అనుకోకుండా వచ్చిన అవకాశాలు చేజారతాయి. ఖర్చులు పెరుగుతాయి. ఋణవత్తిడులు తప్పవు.

**మీనం :** భూవివాదాలు తీరిన తన ఒప్పందాలు కుదురుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-05Pg3exHMNWJQECL.qxd:27-05Pg3exHMNWJQECL.qxd 01/01/01 9:58 AM Page 1



## ప్రభుత్వం సంవత్సర పాలన కానుకగా ప్రజలపై 784 కోట్ల ఆస్తి పన్ను - సిపిఎం

విజయవాడ.మే26,ప్రభాతవార్తప్రతినిధి: కూటమి ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తి సందర్భంగా పట్టణ ప్రజలపై 784 కోట్ల రూపాయల ఆస్తి పన్ను(ఇంటి పన్ను) పెంపు కానుకగా ఇస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు తెలిపారు. ఆస్తి పన్నుల సర్వేపై విజయవాడలోని శ్రీశ్రీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పన్నుల బాదుడులో వైసిపి ప్రభుత్వ దారిలోనే కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తుందని విమర్శించారు. 123 నగరాలు, పట్టణాలలో 40 లక్షల గృహాలకు పన్ను పెంచటానికి ఇంటింటికి సర్వే ప్రారంభం అయిందని ఆయన పేర్కొన్నారు. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అనధికార కట్టడాల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లపై 100 పెనాల్టీ విధించిందని ఆగ్రహించారు. ఒకవైపున 15,485 కోట్ల రూపాయల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం, మరోవైపు ఇంటి పన్ను భారం వేస్తుందని మండిపడ్డారు. పట్టణాలలో మంచినీరు, డ్రైనేజీ పారిశుధ్యం, రోడ్లు తదితర సదుపాయాల కల్పనను విస్మరించి, నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పన్నులు పెంచడానికి సర్వే చేపట్టడం



చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలనలో ఆస్తిపన్నుపై సీపీఎం నాయకులు డాక్యుమెంట్ ఆవిష్కరణ

దుర్మార్గమన్నారు. మేయర్లు, చైర్మన్ ల పదవుల కోసం ఫిరాయింపులు, బెదిరింపులకు పాల్పడడంపై దృష్టి తప్ప పట్టణ ప్రజల సదుపాయాల కల్పనపై కూటమి పార్టీలకు దృష్టి లేదన్నారు. అదానీ ఇతర కార్పొరేట్ కంపెనీలకు ఆస్తి పన్ను పూర్తిగా రద్దు చేస్తూ రాయితీలు ఇస్తూ, పేద మధ్యతరగతి ప్రజలపై ఇంటి పన్నుల భారాలు శోచనీయమన్నారు. మహానాడులో టిడిపి నేతలు, ప్రజాప్రతినిధులు విద్యుత్ భారాలు, ఇంటి పన్నుల పెంపును చర్చించాలని, రద్దు చేయాలన్నారు. ఇంటి పన్ను పెంపు కొరకు సర్వే ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పౌర సంఘాలను కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్పు!

విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీనిపై ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో జిల్లా పేరు మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కడప జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం కడప పేరును తొలగించి వైఎస్సార్ జిల్లాగా పరిగణించడంపై గతంలో ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తాయి. పేర్ల పిచ్చితో మార్పు: గతంలో జిల్లాలో ప్రతిపక్ష నేత హోదాలో పర్యటించిన సీఎం చంద్రబాబు పేరు మార్పుపై హామీ ఇచ్చారు. మంత్రి సత్యకుమార్ సైతం పేరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గతంలో సీఎం చంద్రబాబుకి లేఖ రాశారు. పేర్ల పిచ్చితో మాజీ సీఎం జగన్ కడప అనే పదాన్ని లేకుండా వైఎస్సార్ జిల్లాగా మార్చడాన్ని తప్పుబట్టారు. ప్రజల నుంచి కూడా ఫిర్యాదులు రావడంతో వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అభిప్రాయానికి వచ్చి పేరు మార్పుపై నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు ఇచ్చింది.

## మద్యం కుంభకోణం కేసు.. దిలీప్ బెయిలు పిటీషన్‌పై విచారణ వాయిదా

విజయవాడ మే 26,ప్రభాతవార్త ప్రతినిధి:వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి(ఎ1) ప్రధాన అనుచరుడు దిలీప్ దాఖలు చేసిన బెయిలు పిటీషన్‌పై విచారణ వాయిదా పడింది. విచారణను విజయవాడ ఏసిబి కోర్టు ఈ నెల 28కి వాయిదా వేసింది. చెన్నై నుండి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో దిలీప్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. చెన్నై విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకుని..సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. అప్పటికే దిలీప్ కదలికలపై నిఘా పెట్టిన అధికారులు చెన్నైలోనే మకాం వేసి ఉండటంతో వెంటనే విమానాశ్రయానికి వెళ్ళి అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరుపర్చగా అప్పటి నుండి రిమాండులో ఉన్నారు.

# గుంటూరు-గుంతకల్లు మధ్య పూర్తైన డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు

గుంతకల్లు రైల్వే,మే 26,ప్రభాతవార్త తూర్పు-నైరుతీలను కలిపే రైలు మార్గంలో అంతర్భాగమైన రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో నం ద్యాల- గాజులపల్లి-దిగువమెట్ట సెక్షన్ మినహా మిగిలిన సెక్షన్‌లలో డబ్లింగ్ రైలు మార్గం


నల్లమల అడవుల్లో రైలు మార్గం(ఫైల్)

పూర్తయ్యింది. 2018నుండి పనులు ప్రారంభమైన ఈ మార్గాన్ని 23దశలుగా విభజించి పనులు చేపట్టగా ఇప్పటివరకు 21దశలలో 343.462ట్రాక్ కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని పూర్తి చేశారు. ఆయా దశలలో, సెక్షన్‌లలో పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసి ప్రారంభించిన డబ్లింగ్ రైలు మార్గం మొత్తం ట్రాక్ కి.మీలు (టికెయం)వివరాలు ఇలా వున్నాయి. పెరిచెర్ల-సాతులూరు మధ్య 24.004కి.మీలను 4-2-2020న ప్రారంభించారు. డోన్-పెండేకల్లు మధ్య 27.441కి.మీలను 8-3-2020న,నల్లపాడు-పెరిచెర్ల మధ్య 7.788కి.మీలను 1-12-2020న, పెండేకల్లు-ఎద్దులదొడ్డి మధ్య 8.581కి.మీలను 21-1-2021న,దొనకొండ-గజ్జెలకొండ మధ్య 12.403కి.మీలను 28-3-2021న, కురిచేడు-దొనకొండ మధ్య 12.523కి.మీలను 28-9-2021న,ఎద్దులదొడ్డి-మద్దికెర మధ్య 22.546కి.మీలను 22-2-2022న,గుండ్లకమ్మ-కురిచేడు మధ్య 11.451 కి.మీలను 8-3-2022న, గజ్జెలకొండ-తర్లుపాడు మధ్య 25.428కి.మీలను 19-10-2022న, చీకటిగలపాలెం- గుండ్లకమ్మ మధ్య 6.835కి.మీలను 6-12-2022న, మునుమాక-శావల్యాపురం మధ్య 21.578కి.మీలను 28-2-2023న, బేతంచెర్ల-మల్కాపురం మధ్య 25.285కి.మీలను 26-3-2023న,తర్లుపాడు-జగ్గంభొట్ల(క్రిష్ణాపురం మధ్య(జెబికె)20.377కి.మీలను 5-7-2023న, మద్దికెర-గుంతకల్లు మధ్య 10.748కి.మీలను 25-7-2023న, శావల్యాపురం-చీకటిగలపాలెం మధ్య 14.903కి.మీలను 2-8-2023న,మనుమాక-సాతులూరు మధ్య 16.613కి.మీలను 3-11-2023న, మల్కాపురం-డోన్ మధ్య 11.232కి.మీలను 26-11-2023న,జగ్గంభట్ల-క్రిష్ణాపురం (జెబికె)-గిద్దలూరు మధ్య26.447కి.మీలను 4-1-2024న,బుగ్గానపల్లి సిమెంట్ నగర్-బేతంచెర్ల మధ్య 6.233కి.మీలను 27-3-2024న,గిద్దలూరు-దిగువమెట్ట మధ్య 12.011కి.మీలను 20-9-2024న, పాణ్యం-బుగ్గానిపల్లె సిమెంట్ నగర్ మధ్య 19.035కి.మీలను 27-12-2024న అందుబాటులో తెచ్చింది. ఈ మార్గంలో తూర్పు కనుమలలో భాగమైన దిగువమెట్ట-బొగద-చెలమ-బసవాపురం-గాజులపల్లి మధ్య 27కి.మీల సెక్షన్‌లోని నల్లమల ఫారెస్ట్‌లో డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు ప్రారంభం కాగా గాజులపల్లి-నంద్యాల మధ్య 16కి.మీలు, నంద్యాల-పాణ్యం మధ్య మరో 14కి.మీల డబ్లింగ్ రైలు మార్గాన్ని సెప్టెంబరు నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు దక్షిణ మధ్య రైల్వే సన్నాహాలు చేస్తుంది.

## గోదావరిలో 8మంది గల్లంతుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోంమంత్రి అనిత

విజయవాడ.మే26,ప్రభాతవార్తప్రతినిధి: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయిన ఘటనపై హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ కృష్ణారావుతో హోంమంత్రి అనిత ఫోన్ చేసి అప్రమత్తం చేశారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరిలో దిగి గల్లంతైనట్లు కలెక్టర్... హోంమంత్రికి వివరించారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. ఏపీఎస్పీ ఆర్ఎఫ్ ఐజీ రాజకుమారితోనూ హోంమంత్రి అనిత ఫోన్ చేసి మాట్లాడి అప్రమత్తం చేశారు. రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి భద్రత బలగాల ద్వారా సత్వరం గాలింపు చర్యలు చేపట్టాలని హోంమంత్రిఆదేశించారు.

# కుటుంబంలో నలుగురిని కబళించిన రోడ్డుప్రమాదం..

## మృతులలో ముగ్గురు మహిళలు

రాజమహేంద్రవరం సిటీ మే 26 ప్రభాతవార్త. ..జాతీయ రహదారి దివాన్ చెరువు నాలుగు వరుసల రహదారి బ్రిడ్జిపై సోమవారం రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్త అత్త మరణించారు. భార్య మృతి చెందగా భర్త అపస్మారక స్థితిలో ఉన్నాడు. ఈ రోడ్డు ప్రమాదం ముగ్గురు మహిళలు, ఒక వ్యక్తి ప్రాణాలు బలి తీసుకుంది. కొవ్వూరు వైపు బొగ్గు లోడు వేలుసుకుని లారీ జాతీయ రహదారి గామన్ బ్రిడ్జి సమీపంలో లారీ టైర్ పేలిపోయింది. దీంతో లారీ బ్రేక్ వేయడాని డ్రైవర్ ప్రయత్నం చేశాడు. అయినా టైర్ రహదారిపై సుమారు 30 మీటర్లు రాసుకుంటూ అదుపు తప్పి రహదారిపై కుడివైపుకు ఒకసకు వేగంగా తిరిగింది. అదే సమయంలో కొవ్వూరు నుండి దివాన్ చెరువు వస్తున్న కారు వేగంగా ఢీ కొట్టింది. దీనిలో ప్రయాణం చేస్తున్న కొవూరుకు చెందిన ఉప్పులూరి వర ప్రసాద్(60), ఉప్పులూరి శివ లీలావతి(56), లంకసాని బిందు (34) అక్కడికక్కడే మరణించారు. తీవ్రగాయాలైన ఇమ్మాని వీర వెంకట సత్యవతి(75) లంకసాని సురేష్ 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సత్యవతి మరణించింది. సురేష్ , బిందు భార్యాభర్తలు. ఇతను అవంతి సీడ్స్ లో సూపర్ వైజర్ గా పని చేస్తున్నాడు. వరప్రసాద్ కు శివ లీలావతి భార్య, వీరి వెంకట సత్యవతి అత్త అవుతుంది. కాకినాడలో శివ లీలావతి కుమార్తె ఇంజనీరింగ్ చెందుతుంది ఈరోజు ఆమె పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పడానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృత్యువు కదిలించింది. బిందు పుట్టినిల్లు చాగొల్లు గ్రామంలో వరప్రసాద్, శివ లీలావతి, సత్యవతి మార్కుంపాడు గ్రామంలో విషాదఛాయలు నెలకొంటున్నాయి. బిందు, సురేష్ లకు పెళ్లి జరిగి ఆరేళ్ల అయింది పిల్లలు లేరు. ఈ ప్రమాదంలో భర్త భార్య ను కోల్పోయి అపస్మారక స్థితిలో ఉన్నారు. మరొకరు అత్త కూతురు అల్లుడు మృతి చెందారు. రెండు కుటుంబాల్లో నాలుగురు మృత్యువాతకు గురైనారు. సంఘటనా స్థలాన్ని నార్త్ జోన్ డిఎస్పీ వై. శ్రీకాంత్ పరిశీలించారు. లారీని వేగంగా ఢీ కొట్టడం వలన కారు ముందు భాగం లారీలోకి ఇరుక్కుపోయింది ప్రొక్లీనర్ సహాయంతో తీసారు.

అయితే లారీ టైర్ పేలిపోవడం లేదా బ్రేక్ ఫెయిల్ అవ్వడం వలన ప్రమాదం జరిగిందా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో ముగ్గురు చాగల్లు మండలంగా భావిస్తున్నారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈమేరకు డిఎస్పీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రైటప్..1) ప్రమాదంలో మృతిచెందిన వరప్రసాద్ శివ లీలావతి భార్యాభర్తలు.

(ఫైల్ ఫొటో) 2) వీర వెంకట సత్యవతి (ఫైల్ ఫొటో), 3) మృతురాలు బిందు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేష్ (ఫైల్ ఫొటో), 4. ప్రమాదానికి గురైనారు.

## ఢిల్లీలో సిఆర్‌డిఎ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు సమాలోచనలు

విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ సీఆర్‌డిఏ కమీషనర్ కూనపరెడ్డి కన్నబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. అమరావతిలో పెట్టుబడులు సమీకరించేందుకు ఢిల్లీ,గుడ్‌గావ్‌లో ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఆదివారం ఏరో సిటీ,గుడ్‌గావ్ లోని కీలక ప్రాంతాల్లో పర్యటించి, అమరావతి మాస్టర్ ప్లాన్,పెట్టుబడుల సమీకరణ వ్యూహంపై పలువురితో చర్చించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జాతీయ,అంతర్జాతీయ నిర్మాణ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అమరావతి విమానాశ్రయా నిర్మాణం,నదీతీర ప్రాంత అభివృద్ధి తదితర ప్రధానమైన ప్రాజెక్టుల నిర్మాణంపై సమీక్షించారు.

# పంచాయతి సంబరాల్లో విద్యుద్ఘాతం

## ముగ్గురు మృతి, మరో ఇద్దరికి గాయాలు

కంచిలి (శ్రీకాకుళం జిల్లా), మే 26 ప్రభాతవార్త: కంచిలి మండలం తలపంపర పంచాయతీ సిర్లపుట్టుగ గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన విద్యుత్ ఘాతానికి ముగ్గురు బలయ్యారు. తలపంపర పంచాయతీలో గత నాలుగైదు రోజులుగా సంబరాలు జరుగుతున్నాయి. ఈ సంబరాల కోసం వీధిలో ఏర్పాటు చేసిన అలంకరణలో విద్యుత్ తీగ తెగిపడి ముగ్గురు ప్రాణాలను బలిగొంది. ఈ గ్రామంలో 30 కుటుంబాలు నివశిస్తున్నాయి. సంబరాల కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి చుట్టాలు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఆదివారం రోజు చుట్టాలంతా గ్రామానికి వచ్చి సంబరాల్లో పాల్గొన్నారు. ఒరియా నారాయణపురం గ్రామానికి చెందిన నలియా కృష్ణ మూడు సంవత్సరాలు ఇంటి బయట ఆడుకుంటుండగా విద్యుత్ తీగ తగలడంతో మృతి చెందాడు. అతన్ని కాపాడడానికి వచ్చిన అతని మేనమామ ఈశ్వర్ (28) కూడా విద్యుత్ షాక్ తగిలి అక్కడే మృతి చెందాడు. ఆ పక్కనే నివసిస్తున్న పురుషోత్తపురం గ్రామానికి చెందిన బహడపల్లి నందిని (12) కూడా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.మృతి చెందిన ఈశ్వర్ శ్రీకాకుళంలోని హోటల్లో సర్వర్‌గా పని చేస్తున్నాడు. ఈశ్వర్‌కు కొద్దిరోజుల క్రితమే బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం కుదిరింది. ఈశ్వర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న అమ్మాయి రోదన వర్ణనాతీతం.వీరితో పాటు విద్యుత్



షాక్‌కు గురైన మరో ఇద్దరు సోంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలానికి సోంపేట సీఐ, కంచిలి ఎస్సైలు పారినాయుడు చేరుకొని విచారణ చేపట్టారు. అయితే పోలీసులు చేరుకునే సరికి గ్రామంలో అంతా ఒక్కటై జరిగిన సంఘటన ఆనవాళ్లు లేకుండా విద్యుత్ వైర్లని తొలగించారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులతో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారని నాయకులు పేర్కొన్నారు. చనిపోయిన మృతులంతా నిరుపేదలకు చెందినవారు. రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## శ్రీసిటీని సందర్శించిన థాయిలాండ్ కాన్సుల్‌జనరల్ - పెట్టుబడి అవకాశాల పరిశీలన

సత్యవేడు, మే 26 ప్రభాతవార్త: సత్యవేడు మండలం సమీపం శ్రీసిటీలో రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ సోమవారం శ్రీసిటీని సందర్శించారు. తన భార్య నరఫాన్‌అరిబార్గ్, కాన్సుల్ పిన్‌పాంగ్ చౌవాచాటాతో కలసి రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ అసిస్టెంట్ వైస్‌ప్రెసిడెంట్(బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ శ్రీసిటీలోని థాయిలాండ్ పరిశ్రమ రాక్‌వర్త్ స్థాపన, ప్రస్థానాన్ని కాన్సుల్ జనరల్ బృందం దృష్టికి తెచ్చారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, అంతర్జాతీయ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం, వ్యాపార ప్రయోజనాలను వారికి వివరించారు. మొదటి రోజు పర్యటనలో శ్రీసిటీ అధికారులతో చర్చలు, పారిశ్రామిక వాడ పరిసరాల వీక్షణతో పాటు స్థానిక రాక్‌వర్త్, మొండెలెజ్ పరిశ్రమలను ఆయన సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతోను సమావేశమయ్యారు. రెండవ రోజు పర్యటనలో బ్లూస్టార్, మురుగప్ప గ్రూప్ కంపెనీలను ఆయన సందర్శించనున్నారు.



శ్రీసిటీలో రాయల్ థాయ్ కాన్సుల్ రాచా అరిబార్గ్

## మద్యం కుంభకోణం నిందితుల కస్టడీ పిటిషన్‌పై ఎసిబి కోర్టు తీర్పువాయిదా

విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి: మద్యం కుంభకోణం కేసులో నిందితుల కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు తన తీర్పును వాయిదా వేసింది. మే 29వ తేదీకి ఈ తీర్పును వాయిదా వేస్తున్నట్లు కోర్టు సోమవారం వెల్లడించింది. మద్యం కుంభకోణంలో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో సోమవారం ఉదయం వాదనలు జరిగాయి. వాదనలు విన్న కోర్టు... సాయంత్రం తీర్పు వెలువరిస్తామని తెలిపింది. దీంతో తీర్పును రిజర్వు చేసింది. కానీ తీర్పును మే 29వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ఆ తర్వాత ప్రకటించింది. మద్యం కుంభకోణం కేసులో కసిరెడ్డి రాజశేఖరరెడ్డి కీలక సూత్రదారంటూ వైసీపీ మాజీ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగంగా మీడియా ముందు ప్రకటించారు. దీంతో అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో మారు పేరుతో గోవా నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన అతడిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని ఆంధ్రప్రదేశ్‌కు తరలించి.. సిట్ పోలీసులు విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారు. వారిని సైతం విచారించారు. ఇక ఇదే కేసులో బాలాజీ గోవిందప్ప కూడా అరెస్టయ్యారు. వీరిని తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఈ కేసులో కీలక సూత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డిని సైతం మరోసారి తమ కస్టడీకి అప్పగించాలంటూ వారు కోర్టును కోరారు. ఆ క్రమంలో సోమవారం ప్రభుత్వం తరపు న్యాయవాది, సిట్ తరపు న్యాయవాదితోపాటు నిందితుల తరపు న్యాయవాది కోర్టులో తమ వాదనలు వినిపించారు.

# తిరుమల సమాచారం

## పలకరించిన 'నైరుతి'! - చల్లబడిన తిరుమల

తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: నైరుతిరుతుపవనాలు సకాలంలో రావడంతో మేనెలలో ఎండవేడినుండి ఉపశమనం కల్పిస్తూ వరుణదేవుడు సోమవారం మధ్యాహ్నం తిరుమలను పలకరించాడు. మోస్తరుగా కురిసిన వర్షంతోభక్తులు పులకించారు. అసలే మండుతున్న ఎండలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశంమేఘావృతమై చల్లటిగాలులు వీయడంతో రెండురోజులుగా ఆకాశంలో వాతావరణంలో మార్పులు రావడంతో వర్ష రూపంలో ప్రభావం చూపింది. తిరుమల కొండపై, తిరుపతిలోనూ సుమారు పదినిమిషాలు పాటు మోస్తరు వర్షం కురిసింది. వర్షంతో వాతావరణం మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి. మధ్యాహ్నం కురిసిన వర్షంతో భక్తులు ఆలయంలోపలకు, వెలుపలకు తడుస్తూ సేదదీరారు.



## టిటిడి ట్రస్ట్‌లకు రూ.11లక్షలు విరాళం

తిరుమల,మే 26ప్రభాత వార్తప్రతినిధి: తిరుమలతిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. సోమవారం ఉదయం అమెరికా టెక్సాస్‌కు చెందిన వేదాల రంగనాథ్, కృష్ణకుమారి టిటిడి ట్రస్టులకు 11లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాల్లో ఎస్వీ అన్నదానంకు 10లక్షలు, ఎస్వీగోసంరక్షణకు ఒకలక్ష డిడిలను టిటిడిఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందించారు.





## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి:తిరుమలలో ప్రముఖులు

తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని పలువురు ప్రముఖులు వేడుకున్నారు. సోమవారం ఉదయం మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టీస్ మానవేంద్రనాథ్‌రాయ్, ఏపి హైకోర్టు జడ్జి జస్టీస్ టిసిడి శేఖర్, కర్నాటక లోకాయుక్త జస్టీస్ బిఎస్ పాటిల్, మాజీమంత్రి మండలి బుద్ధప్రసాద్, సినీనటి సురేఖవాణి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు.

ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రికార్డుస్థాయిలో వెంకన్న దర్శనాలు

తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: వేసవిసెలవుల రద్దీ తిరుమలలో కొనసాగుతున్న నేపధ్యంలో ఆదివారం ఒక్కరోజే 91,538మంది భక్తులకు రికార్డుస్థాయిలో శ్రీవారి దర్శనం కల్పించారు. అంతేగాక శనివారం రోజు కూడా 90,211మంది భక్తులకు రికార్డుస్థాయిలో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు.




గతంలో 2014-15లో 91వేలమంది దాటినా గత ఐదేళ్ళలో వేసవిసెలవుల్లో ఇంతమందికి దర్శనం చేయించడం రికార్డుగా నమోదైంది. అందరి భక్తులకు సంతృప్తికరంగా ఆలయంలోపల దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వీయపర్యవేక్షణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎస్వీవిరామ్‌కుమార్ సహకారంతో ప్రశాంతంగా దర్శనం చేయించారు. మరోవైపు వేసవిసెలవులు ముగింపుకు వస్తుండటం...వారాంతం సెలవులతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. ఆది,సోమవారాల్లో కూడా తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 25గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. సాయంత్రానికి 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇదిలా ఉండగా అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ఈనెల 24రోజుల్లో 51లక్షలమంది భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ జరిగింది. ప్రతిరోజూ సగటున 2.5లక్షల అన్నప్రసాదాలు, 90వేలకుపైగా అల్పాహారాలు, పానీయాలు అందిస్తున్నారు. శనివారం ఒక్కరోజే వెంగమాంబ అన్నదానభవనంలో 93,950మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గత మూడురోజుల్లో 3.32లక్షమంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు.

## మొదటిఘాట్‌లో చిరుత సంచారం

తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకొండల్లో చిరుతల సంచారం మళ్ళీ భయంగొల్పిస్తోంది. సోమవారం రాత్రి 8గంటల ప్రాంతంలో ఓ చిరుతపులి ఏకంగా దిగువఘాట్‌లో (మొదటి)వినాయకుడిగుడి వద్ద రక్షణగోడపై కూర్చుని ఉండటం, వాహనాల రాకతో వెలుతురుఫోకస్‌కు గోడపై వెళ్ళడం జరిగింది. మొదటిఘాట్‌రోడ్డు దాటడాన్ని వాహనదారులు గమనించారు. వెంటనే భయంతో విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. సాధారణంగా శేషాచలంఅటవీప్రాంతంలో ఆగస్ట్-సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తి జరుపుకునే అవకాశం ఉన్నందున తిరుమల ఘాట్‌రోడ్లలో చిరుతపులుల సంచారం ఉంటుంది. అయితే వేసవిలో వర్షాభావ పరిస్థితులతో కుంటల్లో నీరులేక,ఆహారం దొరక్క జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి.చిరుతపులి సంచారంతో భక్తులు భయపడుతున్నారు.



వార్త

మంచి కథ కల్పించినట్లుగా కాక
నిజంగా జరిగినట్లుగా ఉండాలి.
చదివే వారికి కథ అనే శంక కలిగితే అది కథ కాదు.

-చలం

# కబళిస్తున్న మత్తు రక్కసి

మాదక ద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారితీస్తుందని, దానిని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెప్తూనే ఉన్నారు. ఆ రాక్షసిని ఉక్కుపాదంతో అణచివేయాలని కూడా పిలుపునిస్తున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో ఈ మహ్మమారి యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్ల లోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపు లేకుండాపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పధ్నాలుగు శాతానికి పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం. 2004 దశకంలో భారత్‌లో కోటి డెబ్భైలక్షల మందికిపైగా మత్తువాడకం దార్లు ఉండగా ప్రస్తుతం మద్యం, ఇతర మత్తు పదార్థాలు సేవించే వారిసంఖ్య దాదాపు నలభై కోట్లకు చేరుకుందని చెబుతున్నారు. ముఖ్యంగా అస్సాం, హర్యానా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, యుపి, పశ్చిమబెంగాల్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ మత్తు పదార్థాల వినియోగం పెరిగిపోతున్నది. కేంద్ర సామాజిక న్యాయ సాధికార వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘం గతంలో వెల్లడించిన గణాంకాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. మత్తుమందులు వాడకంలో ఉత్తరాది రాష్ట్రాలతో దక్షిణాది రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతున్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణ ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లోనూ అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు విస్తరిస్తున్నట్లువార్తలు అందుతున్నాయి. గతంలో గంజాయి సాగు రవాణా, వినియోగాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకునేవారు. ఎందుకోఏమోకానీ నిఘా తగ్గిపోతున్నది. 2021అక్టోబరు మూడో వారంలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో నల్గొండ జిల్లా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విష యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయ నేతల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్స హిస్తున్నది మీరంటే మీరని పరస్పర ఆరోపణ చేసుకున్నారు. ఆ తర్వాత ఎందుకో ఆ ఆపరేషన్ ఆగి పోయిందనే చెప్పొచ్చు. దీనికితోడు విదేశాల నుండి భారీ ఎత్తున డ్రగ్స్ అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రాపోర్టులో ఇరవై ఒక్కవేల కోట్ల విలువైన మూడువేల కిలోల హెరా యిన్ పట్టుబడినట్లు విజయవాడ లింకులు వెలుగు చూశాయి. మత్తు మందు సరఫరాలో కోట్లాది డాలర్లలోఅధిక శాతం ఉగ్రవాదుల సంస్థలకే చేరుకుంటుందని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకుంటున్నాయి. ఈ మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంటున్నాయి. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడా ఈ మత్తుమందు వ్యాపారులు ఉప యోగించుకుంటున్నారు. ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే 'క్రిప్టోకరెన్సీ' వాడకం సైతం జరగడంతో ఈ లావాదేవీలకు అదుపులేకుండా పోతున్నది. గతంలో మత్తు మందులు కొనేవారు తెలిసినా, వాడకం దారులు వారికి నమ్మకం ఉన్న వ్యాపారినే సంప్రదించేవారు. మత్తు మందును తీసుకొని డబ్బు చేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెప్పించి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్నా నిఘా విభాగం అధికారులు కన్నువేయడంతో ఎక్కడో ఒక దగ్గర దొరికిపోయేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇండియాలో మారుమూల ప్రాంతాల్లో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్నమత్తుమందు వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తుమందు రవాణా, చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోతు న్నాయి. ప్రపంచమంతా విస్తరించిపోతున్నది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించలేక పోవడం వల్లనో లేక చట్టంలో ఉన్న లొసుగులేమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇంకొక పక్క సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఏదోఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే నియంత్రించడం సాధ్యం కాదనేది కొంతవరకు నిజమే కావొచ్చు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణరూపొందించి అమలు చేయాలి. ఏదిఏమైనా మానవ జీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలోచూపాల్సిన తరుణమిది. ఈ బాధ్యతంతా పాలకులపై వదిలి పెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరు కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది.



మీరు గౌరవాన్ని కోరుకుంటే ముందు మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీ అనుమతి లేనిదే మిమ్మల్నెవరూ చిన్నచూపు చూడరు.

శామ్యూల్



వయసు మీరిన తర్వాత మనకు అవసరమైన ఆశ్రయాన్ని ఇవ్వగలిగింది విజ్ఞానమే.


చెస్టర్ ఫీల్డ్

# జీవన గమనాన్ని మార్చుతున్న సాంకేతిక రంగం

**సాంకేతిక రంగం లేనిదే పూట గడవని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఊహించడానికే భయంగా ఉంది. భువన గగనాల్లో ఆధిపత్యం కోసం పోరాటం జరుగుతున్నది. ఇందులో సాంకేతికత ప్రముఖ భూమిక పోషిస్తున్నది. యుద్ధాలు కూడా టెక్నాలజీ ఆధారంగా జరుగుతున్నాయి. అణ్రస్త్రాల్వు, ఇతర యుద్ధ పరికరాలు, యుద్ధవిమానాలు ఆధునికత సంతరించుకున్నాయి. అన్నింటా టెక్నాలజీ దే అగ్రస్థానం. ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం విషయంలో తగు జాగరూకత వహించాలి. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు మాత్రమే సాంకేతిక పరిజ్ఞానం వినియోగపడేటట్లు తగిన యంత్రాంగం నెలకొల్పాలి. విధ్వంసానికి, విద్వేషాలకు సాంకేతికతను దుర్వినియోగపరచకూడదు. సాంకేతిక పరిజ్ఞానమంటే యుద్ధాలకో, విధ్వంసానికో కాదు ఉద్యోగ కల్పన కోసం, మెరుగైన జీవన శైలికోసమనే భావన ఏర్పడింది.**

**సుంకవల్లి సత్తిరాజు**

సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా ప్రపంచాన్ని పెను మార్పులకు గురి చేస్తుందని ఎవరూ ఊహించలేదు. రాబోయే కొద్ది సంవత్సరాల్లో ప్రపంచాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పూర్తిగా ఆవహించే అవకాశాలు మెండుగాఉన్నాయి. వచ్చే ఏడాది నాటికి 50శాతం కోడింగ్ ఏఐ చేస్తుందని మెటాప్లాట్‌ఫామ్స్ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ చెబుతుంటే, మైక్రోసాఫ్ట్‌లో ఇప్పటికే 30 శాతం కోడింగ్ ఎఐ చేతుల్లోకి వెళ్ళిందని ఆ సంస్థ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొనగా, హేమాహేమీల కందని కోడింగ్ ఏఐ సొంతమని స్పేస్‌ఎక్స్, ఎక్స్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించడాన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో ఏఐ ప్రాధాన్యత ఎలా ఉండగలదో ఊహించగలం. భవిష్యత్తులో ఎఐ మీద పట్టుగల వారికే ఉద్యోగాలు దక్కుతాయి. సాఫ్ట్‌వేర్ రంగం సాఫ్ట్‌నెస్ కోల్పోయింది. కష్టించి పనిచేసి, అప్పగించిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలిగితేనే కొంతకాలం ఉద్యోగాల్లో కొనసాగగలరు. నేటి చదువులు, మార్కులు సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించడానికి ఉపకరించగలవా? అనే సంశయం కలగడం సహజం. మారుతున్న టెక్నాలజీని ఎప్పటికప్పుడు ఒడిసిపట్టుకుని, ఉద్యోగాలు సంపాదించాలి. ఉద్యోగార్థులు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో తక్కువ వేతనాలతో పని చేసే వారికే టెక్ కంపెనీలు ప్రాధాన్యత నిచ్చే అవకాశాలున్నాయి. ఇప్పటికే అరకొర జీతాలతో గొడ్డుచాకిరీ చేస్తున్నవారిని చూస్తున్నాం. మానసికంగా నలిగిపోతూ, ఉంటుందో, ఊడుతుందో తెలియని భద్రత లేని ఉద్యోగాల కోసం మనశ్శాంతి కోల్పోవడం కంటే ప్రత్యామ్నాయ ఉపాధిని అన్వేషించుకోవడం మంచిది. మార్కులతో, బట్టీ చదువులతో తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని భ్రమపడే తల్లిదండ్రుల ధోరణి మారాలి. బోధనా పద్ధతులు కూడా మారాలి. అన్ని రంగాలు సాంకేతికతతో మేళవించిన కారణంగా ఎక్కడ ఏచిన్న పొరపాటు జరిగినా యావత్ ప్రపంచం స్తంభించిపోయే ప్రమాదముంది. సాఫ్ట్‌వేర్ రంగానికి చెందిన నిపుణులు, ఉద్యోగులు, టెక్ కంపెనీలు సాంకేతిక వ్యవస్థలు దుర్వినియోగంకాకుండా ప్రపంచ జీవన గమనం సాఫీగాసాగడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయి. వర్తమాన ప్రపంచంలో చోటుచేసుకుంటున్ననేరాల్లో అత్యంత ఆధునిక నేరంగా 'సైబర్ క్రైమ్' పేరుగాంచింది. ఈ మాట వింటుంటే ముచ్చెమటలు పట్టక మానవు. ఒకప్పటి సినిమాల్లో భయంకరమైన రౌడీ వేషాల్లోవచ్చి, కిడ్నాపులు చేయడం, దోపిడీలకు పాల్పడడం వంటి సన్నివేశాలు కనిపించేవి. అయితే ఈ ఆధునిక సమాజంలో నిజంగా నిర్లజ్జగాక్షణాల్లో మోసాలు జరిగిపోతున్నాయి. కాలు బయటకు కదపకుండా, కోట్లు కూడబెట్టే విద్యలో కొంతమంది ఆరితేరిపోయారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరగాళ్లకు కాసుల పంటగా మారింది. కోట్లు దండుకునే ఘరానా మోసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎక్కడో విదేశాల్లో కూర్చుని, చెమట పట్టకుండా, విద్యాధికులకు సైతం ముచ్చెమటలు పట్టించే వికృతమైన క్రీడా విన్యాసానికి పర్యాయపదంగా 'సైబర్ క్రైమ్' పేరుగాంచింది. అశ్లీల దృశ్యాలను సాంఘిక మాధ్యమాల్లో పెడతామని బ్లాక్ మెయిల్ చేసి, సామాన్యుల నుండి సెలబ్రిటీలను సైతం మోసం చేసి, డబ్బులు గుంజుకోవడం చూస్తున్నాం. ప్రభుత్వ పథకాల పేరుతో, బ్యాంకు అధికారుల పేరుతో వివిధ రకాలుగా బెదిరింపులకు పాల్పడుతూ, ఎటియం పిన్‌చెప్పమంటూ అజ్ఞాత వ్యక్తులు మాయ మాటలు చెప్పడం, కెవైసి అప్‌డేట్ కోసమంటూ ఓటిపి అడగడం, మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపడం, వాట్సాప్‌లలో లింకులు పంపించి, క్లిక్ చేయమనడం ద్వారా డబ్బులు కాజేయడం వంటి సంఘటనలు పలుచోట్ల చోటుచేసుకుంటున్నాయి. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే తేడా లేకుండా నమ్మించి, బ్యాంకు ఖాతాలను ఖాళీ చేయించడంతో ఏం చేయాలో అర్థంకాక ఎంతోమంది ఆవేదన చెందుతు




న్నారు. కష్టించి, సంపాదించిన సొమ్మంతా క్షణాల్లో మాయం కావడంతో ఏంచేయాలో అర్థంగాక అమాయకులు తీవ్రమైన మనోవ్యథకు గురవుతున్నారు. మన మాటలను, వీడియోలను పరిశీలించి, ఎడిట్ చేసి, మోసంచేయడం, శీల హననం చేయడానికి యత్నించడం, బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడడం, తమ మాట వినకపోతే తీవ్రంగా నష్టపోతారంటూ, బెదిరింపులకు పాల్పడడం జరుగుతున్నది. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరుతో తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న ముఠాలు బయలు దేరాయి. సైబర్ క్రైమ్ నేరాలను నిరోధించడానికి టోల్ ఫ్రీ నెంబర్లు ఇవ్వబడ్డాయి. అనేక కేసులు నమోదవుతున్నాయి. అయితే కేసులు పెట్టడం వలన ఎంత మంది నేరస్థులు పట్టుబడుతున్నారో, ఎలాంటి శిక్షలు విధిస్తున్నారో అర్థం కావడం లేదు. భారతదేశంలో డిజిటల్ అరెస్టులకు చట్టబద్ధత లేకపోయినా, వీటి పేరుతో నేరస్థులు సాగిస్తున్న కార్యకలాపాలకు బెంబేలెత్తిపోతున్న అమాయకుల ఆక్రందనలకు అడ్డుకట్టవేయలేమా? సాంకేతిక రంగంలో పెను విప్లవం 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్'. కృత్రిమ మేధస్సుతో వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి, ఆధునీకరించిన సాంకేతిక ప్రక్రియతో వేగవంతంగా పనులను పూర్తి చేసి, ప్రగతిని పరుగులు పెట్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతం చేసే ప్రయత్నాలు వేగం పుంజుకున్నాయి. భవిష్యత్తులో కృత్రిమ మేధ కీలక భూమిక పోషించే అవకాశముంది. అయితే ఇలాంటి కృత్రిమ మేధ సైబర్ నేరస్థులకు స్వర్గధామంలా మారడం దురదృష్టకరం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో మన మాటలను, మన వీడియోలను మార్ఫింగ్ చేసి, వాట్సాప్ ద్వారా పంపించి, డబ్బులు పంపించమంటూ కోరడం, ఆ వీడియోలు నిజమేనని నమ్మి డబ్బులు పంపించడం ద్వారా ఆర్థికంగా నష్టపోతున్న వారు ఎవరిని ఆశ్రయించాలో తెలియక తికమకపడుతున్నారు. కేసులు పెట్టినా ఫలితం ఉంటుందనే నమ్మకం లేక దిగాలు పడుతున్న వారికి న్యాయం జరుగుతుందా? టెక్నాలజీ దుర్వినియోగం విశృంఖలంగా కొనసాగుతున్నది. మన ప్రయోజనాల కోసం మనం నిర్మించుకున్న సాంకేతిక ప్రపంచం వక్రమార్గంలో పయనిస్తున్నది. విద్య, వైద్య, ఆర్థిక, రవాణా, కమ్యూనికేషన్, సాంస్కృతిక రంగాల్లో నిర్మాణాత్మకంగా వినియోగపడవలసిన టెక్నాలజీ అసాంఘిక శక్తుల చేతుల్లోకి పోయి, అడ్డదారుల్లో పయనిస్తున్నది. మొబైల్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. మొబైల్ ఫోన్ లేనిదే రోజు గడవని పరిస్థితులు ఏర్పడ్డాయి. యూట్యూబ్, వాట్సాప్ ఫేస్బుక్, ఇన్‌స్టాలు, ట్విట్టర్, ఎక్స్ వంటి సాంకేతిక వేదికలు సమాజానికి ఉపకరించాలి. అయితే సోషల్ మీడియా అన్ని విలువలను అతిక్రమించి, అత్యంత ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో కొత్తగా పుట్టుకొచ్చిన "ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్" వలన ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇప్పటికే దీని ప్రభావం వలన అనేక మంది బాధితులైనారు. మొబైల్ ఫోన్లలో నిక్షిప్తమైన మన వ్యక్తిగత భద్రత ప్రశ్నార్థంగా మారుతు న్నది. నిర్మాణాత్మకంగా ఉపయోగపడవలసిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అసాంఘిక కార్యకలాపాలకు, ఆర్థికనేరాలకు వినియోగించడం వలన వ్యక్తిగత గోప్యతకు, ఆర్థికభద్రతకు, స్వేచ్ఛకు ముప్పుగా పరిణమించింది. డేటాచౌర్యం యథేచ్ఛ గా సాగుతున్నట్టు పలు వార్తా కథనాలు సూచిస్తున్నాయి. ఇకనైనా సైబర్ నేరాల పట్ల పటిష్ఠమైన, వేగవంతమైన చర్యలు తీసుకోవాలి. సైబర్ నేరాలను అణచివేయడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకంకావాలి. సమిష్టితత్వంతోపటిష్ఠమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవాలి. సాంకేతిక రంగం లేనిదే పూట గడవని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఊహించడానికే భయంగా ఉంది. భువన గగనాల్లో ఆధిపత్యంకోసం పోరాటం జరుగుతున్నది. ఇందులో సాంకేతికత ప్రముఖ భూమిక పోషిస్తున్నది. యుద్ధాలు కూడా టెక్నాలజీ ఆధారంగా జరుగుతున్నాయి. అణ్రస్త్రాల్వు, ఇతర యుద్ధ పరికరాలు, యుద్ధవిమానాలు ఆధునికత సంతరించుకున్నాయి. అన్నింటా టెక్నాలజీ దే అగ్రస్థానం. ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం విషయంలో తగు జాగరూకత వహించాలి. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు మాత్రమే సాంకేతిక పరిజ్ఞానం వినియోగపడేటట్లు తగినయంత్రాంగం నెలకొల్పాలి. విధ్వంసానికి, విద్వేషాలకు సాంకేతికతను దుర్వినియోగపరచకూడదు. సాంకేతిక పరిజ్ఞానమంటే యుద్ధాలకో, విధ్వంసానికో కాదు ఉద్యోగ కల్పన కోసం,

# అవినీతిరహిత సమాజాన్ని నిర్మిద్దాం

**బుగ్గన మధుసూదనరెడ్డి**

ప్రభుత్వం నెల నెల టంచన్‌గా అందించే వేలాది రూపాయల జీతాలతో ఎంతో హుందాగా ఉండాల్సిన, బాధ్యతగా మెలగాల్సిన కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు నెల విడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి, చిన్న, సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కు పిండి మరీ వసూలు చేస్తూ తమ వికృత, నికృష్ట నైజాన్ని చాటుకుంటుండటం తీవ్ర హేయమైన, ఆక్షేపణీయమైన విషయం. ఆ విధంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల డబ్బు పిచ్చి ఏ విధంగా తయారు అయింది అంటే 'అయ్యగారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది' లాగా, కాస్తో, కూస్తో 'సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే' వారికి ఆరోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. ఒక విధంగా చెప్పాలంటే ఒక వేటగాడు తన కడుపు నింపుకోవడానికి ఏదేని జంతువును ఎలా వెంటాడి వెంటాడి వేటాడుతాడో ఆ తరహాలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సామాన్య ప్రజలను ఒక జలగ లాగా పీక్కుతుంటూ వారి నుంచి బలవంతంగా అయిన దానికి కాని దానికి కాసులు దండుకుంటుండటం



అత్యంత జుగుప్స కరం, సిగ్గు చేటైనా విషయం. కొన్ని సందర్భాలలో వీరి అవినీతి, లంచాలు శృతిమించి, సామాన్య ప్రజలకు వెర్రెత్తి వీరి బాగోతాన్ని ఎసిబి అధికారులకు చేరవేస్తే వారు ఆఘమేఘాల మీద వచ్చి వీరి మీదపడి వీరిని అత్యంత అవమానకరంగా సస్పెండ్ చేస్తున్నప్పటికీ వీరి వక్ర బుద్ధిలో ఏ మాత్రం మార్పురాకపోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత బాధాకరమైన, దురదృష్టకరమైన విషయం. ఏదిఏమైనా వీరికి ఏ మాత్రంపేద, నిరుపేద ప్రజలపై, సామాన్య రైతులపై జాలి, దయ, సానుభూతి అంటూ ఏ మాత్రం, ఏ కోశానా ఉండదు. ఎంతసేపు వీరి బొక్కసాలను నింపుకోవడం పైనే వీరి దృష్టి అంతా. ఏమి చేస్తాం వీరికి ఎంతసేపు డబ్బు సంపాదనపై తీరని వ్యామోహం తప్పించి వీరిలో మానవత్వం ఇసుమంతైనను కానరాదు. 'పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు' కొంత మంది నిజాయితీ గల ప్రభుత్వ ఉద్యోగులు సైతం వీరిని చూసి అవినీతికి, లంచాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారే ప్రమాదం సైతం పొంచి వుంది. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏమైనా ఆ కాలమే వీరి దుర్బుద్ధిని, వక్ర స్వభావాన్ని మార్చాలి తప్ప వీరు మారరు గాక మారని దురాశపరులు, లంచాలను అడుగడుగున రుచి మరిగిన బొత్తిగా వ్యక్తిత్వం లేని ధనాశపరులు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపేందుకు మనమంతా ఒక యుద్ధ ప్రాతిపదికన ఉద్యమిద్దాం. అవినీతి, లంచం అనే మహమ్మారిని తరిమి తరిమి కొడదాం! అవినీతి రహిత సమాజ రూపకల్పనకు మన వంతుగా పాటుపడదాం. ●

# వ్యూహాత్మక సంకల్ప వేదిక మహానాడు

**సిద్ధార్థ రాయ్**


దేశ రాజకీయ చిత్రపటంలో కొత్త అధ్యాయానికి తెర లేపిన తెలుగుదేశం పార్టీ ఈసారి మహానాడుతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపబోతున్న సంకేతాలు అం దుతున్నాయి. ఎన్నోఆశలు, ఆకాంక్షలతో లక్షలాది మంది తెలుగుదేశం తమ్ముళ్లు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. అదే మహానాడు విశాల వేదిక. ఈసారి టీడీపీ మహా నాడు మాత్రం సాదాసీదా సభగా భావించలేము. ప్రత్యే కించి నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగే ఈ మహానాడు, గతంలో అన్నింటకన్నా విభిన్నంగా, విస్తృతంగా, విశిష్టంగా మారుతోంది.

## ప్రత్యర్థులకు స్పష్టమైన సంకేతం

ఈ సమావేశానికి కడప వేదిక కావడం రాజకీయంగా ప్రతీకాత్మకంగా మారింది. ఇది వైఎస్సార్ కాంగ్రెస్ కోటగా ఉన్న కడప జిల్లాలో నిర్వహించడమే. కడప అంటేనే వైఎస్ కుటుంబానికి అఖండ వేదికగా భావించిన స్థలం. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా వైఎస్ రాజ్యమేలిన ఈ భూభాగంలో టిడిపి మహానాడు నిర్వహించడం వాస్తవానికి రాజకీయ ధైర్య సాహసానికి నిదర్శనం. ఈ నిర్ణయం ద్వారా చంద్రబాబు కొన్ని స్పష్టమైన సంకేతాలు పంపిస్తున్నారు. ఒక్క కడపనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ తిరిగి పునరుత్తేజానికి సంకేతం. ఎవరూ ఊహించని స్థలంలో మహానాడు నిర్వ హించడం, ప్రత్యర్థుల గూఢార్థాలను కట్ చేస్తూ, పార్టీ సామర్థ్యాన్ని రుజువు చేయడం అనే వ్యూహాత్మక సంకల్పమే దీని వెనుక ఉంది.

## పునరుత్తేజ స్ఫూర్తి

టిడిపి మహానాడు అంటే కేవలం ఒక వార్షిక సమావేశం మాత్రమే కాదు. ఇది పార్టీలో సామూహిక ఆత్మపరిశీలనకు, బహిరంగ చర్చలకు వేదిక. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన అనంతరం జరిగే మహానాడు కావడంతో, నూతన పాలనకు రూపురేఖా విలాసాలను నిర్దేశించే సభ. అందుకే ఇది కీలకం. ఎన్నికల హామీలు, పాలన తీరుపై స్పష్టత, బృహత్తర అభి



వృద్ధి యాజమాన్యం గురించి పార్టీ శ్రేణులకు సమాచారం అందించేందుకు, అధికారంలో ఉన్న నేతలు తమ లక్ష్యాలు షేర్ చేసుకునేందుకు ఇది అత్యుత్తమ అవకాశం.

ఈ మహానాడు సందర్భంగా పార్టీలో పునరోత్సాహం కలిగించే ముఖ్య నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వివిధ కమిటీల ఏర్పాటు, యువ నాయకత్వానికి అవకాశం కల్పించే మార్గదర్శక చర్యలు, పార్టీ శ్రేణుల బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలు చర్చకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

## వ్యూహాత్మక మార్గదర్శకత్వం

ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపికి దక్కిన సీట్లు ఘన విజయానికి నాయకత్వ పటిమకు స్పష్టమైన కారణంగా నిలిచింది. చంద్రబాబునాయుడు అనుభవం, రాజకీయ వ్యూహ శాస్త్రం, ప్రజల్లోకి తీసుకెళ్లిన అభివృద్ధి దృక్కోణం, ఈ విజయాన్ని పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా ప్రదర్శిస్తూ, అదే దృఢసంకల్పంతో ముందుకు సాగేందుకు చంద్రబాబు ఈ మహానాడును వేదికగా మార్చనున్నారు. ఈసారి మహానాడులో చంద్రబాబు మార్గదర్శకత్వం అత్యంత ప్రాధాన్యత కలిగింది. గత ప్రభుత్వ తీరును ఎండగట్టడమే కాకుండా, కొత్త ప్రభుత్వ ప్రాధాన్యాలు, అనుసరించబోయే విధానాలపై స్పష్టత ఇవ్వనున్నారు. పార్టీ శ్రేణులను ప్రజా సేవకు పునరంకిత దిశగా సమాయత్తం కాగల వేదిక. ఇది కేవలం పార్టీ కార్యకర్తలకే కాదు, ప్రజలకూ సందేశం.

వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసిపి భవిష్యత్తు చర్చల్లోనే లేకుండా పోయింది. ప్రజా వ్యతిరేకపాలన, అప్పుల వృద్ధి, నెరవేర్చని హామీలు, దుర్వినియోగ దుష్పరిపాలన వల్ల ప్రజలు వైసిపికి తలుపు మూసేసిన తరుణంలో కార్యకర్తలకు హితోపదేశం ఎంతో అవసరం. ఇప్పుడు చంద్రబాబు అదే ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి వచ్చారు. ఈ తరుణంలో మహానాడు ఒక ప్రతిఘటన వేదికగా మారనుంది. గత పాలనపై విమర్శల ద్వారా ప్రజల్లోకి సంకేతాలు పంపించడమే కాకుండా, భవిష్యత్తు పాలనలో ప్రాధాన్యతలు ఏమిటో స్పష్టత ఇవ్వనుంది.

## రాజకీయ దిక్సూచి!

ఈ మహానాడు టిడిపి భవిష్యత్ పయనానికి దిక్సూచి వంటిది. రాజకీయంగా, సంస్థాపితంగా పార్టీ ఎలాంటి మార్పులు చేపట్టనుంది? యువతను ఆకర్షించే చేరే దిశగా ఎలాంటి వ్యూహాలు రూపొందించనుంది? అనేవి ఈ మహానాడులో నిర్ణయిస్తారు. 2029 లక్ష్యంగా తీసుకుంటూ పార్టీ వ్యూహాలు రూపొందించబోతున్నారు. కడపలో జరుగుతున్న మహా నాడు, తెలంగాణలో పార్టీ పరిస్థితి, పొత్తుల వైఖరిపై చర్చలకు తలుపులు తెరుస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్న సంకల్పంతో చంద్రబాబు తిరిగి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు పార్టీ శ్రేణులకు ఆత్మవిశ్వాసం నింపే, వ్యూహాత్మక పునర్నిర్మాణానికి బీజం వేయనున్న మహానాడు.. నిజమైన కార్యకర్తల ప్రతిష్ఠాత్మక వేదికగా పునరాగమన పథానికే వేదికగా నిలుస్తోంది. ●

# ప్రజావాక్కు



### ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

దేశంలో ఉన్న అన్ని రవాణా వ్యవస్థల్లో రైల్వే రవాణా సగటు భారతీయునికి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనంకలిగిన వ్యవస్థగా ఉండేది. కానీ ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాలవల్ల అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాలవలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తం అవుతున్నది. గతంలో జరిగిన 200 రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350 మంది మరణించినట్లు, 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు తెలుస్తున్నది. 2020 సంవత్సరంలో కవాచ్ ప్రవేశపెట్టిన తర్వాతకూడా దాదాపు 200 ప్రమాదాలు జరిగాయి. రక్షణ భద్రత బదులుగా ఆధునికమైన నవీకరణఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రధానమంత్రి కలల స్వప్నమైన బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు. సాధారణ ప్యాసింజర్ రైళ్ల జనరల్ బోగీలను పెంచడంపెంచిన ఛార్జీలను తగ్గించడం ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపులను ఏర్పాటు చేయాలి.

- దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### పెరుగుతున్న అంతర్జాల వినియోగం

ఇటీవల కాలంలో అంతర్జాల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. రీల్స్ పేరిట వెర్రిచేష్టలు, ఆన్‌లైన్ గేమ్స్ మోసాలు, ఆన్‌లైన్‌లోనే వేధింపులు ఇంకా అనేక రకాల సైబర్ మోసాలను తరచూ మనం చూస్తూనే ఉన్నాం. వీటిబారిన పడకూడదంటే పాఠశాల, కళాశాలస్థాయి నుండి అంతర్జాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పౌర సమాజం బాధ్యతగా వ్యవహరించాలి.

-ఎం. ముత్యంరెడ్డి, సిద్ధిపేటజిల్లా

### పేదల ఆకలి పట్టని రేషన్ డిపోలు

ఆంధ్రప్రదేశ్ ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా అర్హులైన పేదలకు ఉచిత బియ్యంతోపాటు రాయితీపై కందిపప్పు, పంచదారను కూడా సరఫరా చేయాల్సి ఉండగా గత నాలుగైదు నెలలుగా కార్డుదారులకు కేవలం ఒక్క బియ్యం మాత్రమే సరఫరా చేస్తూ కొన్ని ప్రాంతాల్లో అరకొరగా పంచదార ఇస్తున్నారు. అంగన్‌వాడీలకు జ్యుడీషియల్ ప్రివ్యూ నుంచి అనుమతులు లభించిన తర్వాత కూడా కందిపప్పు టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లకుండా పౌర సరఫరాల శాఖ నిలిపివేసింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### యువతలో మానసిక సమస్యలు

నేటి ఉరుకులపరుగుల జీవితం, ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడిని ఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది. దీనికి ప్రధాన కారణం పాఠశాల, కళాశాలల ఒత్తిడి, సోషల్ మీడియా డిమాండ్, సమాజంలో తమ సొంతగుర్తింపును సృష్టించడానికి మానసికంగా సంఘర్షణకు గురవుతూ, పోరాడుతున్నారని వైద్యనిపుణులు చెబుతున్నారు. వీడియో గేమ్‌లు, షేర్‌చాట్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటివాటితో గడుపుతున్న టీనేజర్లు ఎక్కువగా హిక్కోమోరి సిండ్రోమ్ బారినపడుతున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఫలితంగా యుక్త వయస్సు నుండే యువత పలు మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రోడ్లను బాగు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో అప్పులు చేసి తెచ్చిన పప్పు కూడుగా డబ్బులు నేరుగా ప్రజల అకౌంట్లోకి వెళ్లిపోవడం వల్ల కెసిఆర్ స్వార్థం కారణంగా కాంగ్రెస్ వారి తెలివి తక్కువఆలోచన కారణంగా విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిన్న రాష్ట్రంగా మారింది. 13 జిల్లాలు 26 జిల్లాలుగా మారి ఉద్యోగుల సంఖ్యను పెంచేసింది. రాజకీయ నాయకుల సంఖ్యను కూడా పెంచేసింది. వారి పోషణ ప్రజలకు చాలా కష్టంగా మారింది. రోడ్లు అధ్వాన్నంగా ఉండడం వల్ల యాక్సిడెంట్లు విపరీతంగా జరుగుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రజల రక్షణ కోసం ఎగుమతులు, దిగుమతులు సక్రమంగా జరగడం కోసం రోడ్ల మీద దృష్టిపెట్టాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు

ప్రజల కష్టార్జితాన్ని సులువుగా నిమిషాలలో దోచేస్తున్నారు నేడు సైబర్ నేరగాళ్లు. వీరి బారినపడి నిత్యం ఎందరో అమాయకులు మోసపోతున్నారు. రోజుకో తీరున, రోజుకో పేరున కొత్త రకాల మోసాలతో జనాలని దోచుకుంటున్నారు. ఇంట్లో డబ్బుకు దొంగల భయం, బ్యాంకులో సైబర్ నేరగాళ్ల భయం అనే విధంగా నేడు ధనం భద్రంగా దాచుకునే అవకాశం లేకుండాపోయింది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గట్టిచర్యలు తీసుకోవాలి.

-కె. శేషగిరి, సికింద్రాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## వైవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైకాపాలో చేరిన బీజేపీ నాయకుడు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**




వైసీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైకాపా రీజనల్ కో ఆర్డినేటర్ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, దర్శి శాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ సమన్వకర్త చుండూరి రవి, టౌన్ ప్రెసిడెంట్ కఠారి శంకర్ పాల్గొన్న కార్యక్రమంలో బిజెపి నాయకులు వైవీ గౌతమ్ అశోక్, అభిలాష్ యాదవ్‌లు వైసీపీ పార్టీలో చేరారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అనుచరుడైనటువంటి వైవీ యాదవ్, ఈయన 1994 లో ఒంగోలు ఎమ్మెల్యేగా పోటి చేసినటువంటి వైవీ యాదవ్ తనయులు, ఆయన వారసుడిగా రాజకీయాల్లో రాణించాలన్న సంకల్పంతో ఆనాటి రాజకీయ పరిణామాలు నేపథ్యంలో బీజేపీ పార్టీలో చేరి ఒంగోలు జిల్లా ప్రధానకార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేశారు. స్వార్ధ రాజకీయాలను దృష్టిలో పెట్టుకోకుండా కేవలం తండ్రి లాగే.. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధన కోసం వైకాపాలో చేరామని వైవి గౌతమ్ అశోక్, అభిలాష్ యాదవ సోదరులు తెలిపారు. వీరితోపాటుతో పాటు శీలూరి అనిల్ బాబు, సుబ్బారావు, మల్లెల యశ్వంత్, చందు గణేష్,రాఘవ సభ్యులతో పార్టీలో చేరటం జరిగింది. మమ్మల్ని సాధారణంగా ఆహ్వానించి పార్టీలో చేర్పించుకున్న వైవి సుబ్బారెడ్డి, బుచేపల్లి వెంకాయమ్మగారు, వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ మాజీ మంత్రి వర్యులు కారుమూరి నాగేశ్వరావు, వైసీపీ ఒంగోలు పార్లమెంట్ సమానవ్యకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఒంగోలు పార్టీ జిల్లా అధ్యక్షులు బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ సమన్వకర్త చుండూరి రవి కుమార్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు కటారి శంకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషిచేస్తామని వైవి గౌతమ్ అశోక్, అభిలాష సోదరులు తెలిపారు.

## గ్రీవెన్‌సెల్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాప్రయత్నం చేసిన సౌభాగ్యం

**ఒంగోలు, ప్రభాతవార్త**

గ్రీవెన్‌సెల్‌లో పురుగుల మందు ఆత్మహత్యకు ప్రయత్నించిన సౌభాగ్యం. తనకు న్యాయం జరగలేదంటూ ఎన్ని మార్లు త్రిపురాంతకం మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ, మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో అనేక మార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసంలో అర్జీ ఇవ్వడానికి వచ్చిన ఆమెకు నేడు కూడా నిరాశ మిగలడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి సౌభాగ్యమ్మ పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలానికి సౌభాగ్యం అనే మహిళ ఇది మూడు సారి పురుగుల మందు తాగడం అని తెలిసింది. సౌభాగ్యమ్మ ఇంటిని కొందరు ఆక్రమించుకున్నారని ఎమ్మార్వో కార్యాలయంలో, సబ్ కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ నిర్వహించిన మీకోసంలో ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో చేసేదేమి లేక సోమవారం గ్రీవెన్‌సెల్‌లో పురుగుదల మందు తాగినట్లు తెలిసింది. ఆమెను హటావుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలను డాక్టర్ అందిస్తున్నారు. ఆమె ప్రాణహానీ ఏమి లేదని డాక్టర్లు చెప్పారు. టూటౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఈమెకు న్యాయం జరగలేదని రెండు దఫాలు పురుగు మందు తాగినట్లు తెలిసింది. తాను ఉంటున్న ఇల్లు కొందరు ఆక్రమించుకున్నారని, వారిని వెంటనే ఖాళీ చేయించి తనకు తగిన న్యాయం చేయాలని పలు సార్లు ఉన్నతాధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో సోమవారం ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు సమాచారం. కాళ్లు అరిగేలా అధికారుల చుట్టూ తిరిగినా కనికరం చూపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిసింది.

## పెత్తందారులను అరెస్టు చేయాలని భారీ ప్రదర్శన

**ఒంగోలు టౌన్, మే 26, ప్రభాతవార్త**



జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట గ్రామంలో అంబేద్కర్ ఊరేగింపు అడ్డుకున్న పెత్తందారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యం లో స్థానికంగా ప్రకాశం భవనం ఎదుట భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఇలాకాలో ఇంతటి అవమానం దళిత సమాజం జీర్ణించుకోలేక పోతోందని, దోషులకు శిక్షలు పడితేనే అందరూ శాంతిస్తారని ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర మాట్లాడుతూ రాజకీయ జోక్యంతో కేసులు పెట్టకపోవడం సహించరాని విషయమని, కుల వివక్ష నిర్మూలనలో ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. ర్యాలీలో దళిత నేతలు అశోక్, ఏడుకొండలు, దారా అంజయ్య, డిహెచ్‌పిఎస్ కరవది సుబ్బారావు, ఓపిడిఆర్ సుధాకర్, ఐఎల్‌పి దాసరి సుందరం, న్యాయవాది నూకతోటి రవికుమార్, యానాది సంఘం జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును రక్షించాలి - జెఏసి నేతల డిమాండ్


**ఒంగోలు టౌన్, మే 26, ప్రభాతవార్త**




విశాఖ ఉక్కును రక్షించాలని డిమాండ్ చేస్తూ కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయమని చెబుతూనే దొడ్డిదారిన అంతా చేస్తున్నారని, 4వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించి మూడు మాసాలుగా వేతనాలు నిలిపివేయడం కుట్రలో భాగమేనన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో వచ్చిన ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేయడం రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల మనోభావాలు దెబ్బతీయడమేనన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమారెడ్డి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడకుంటే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

## ఎమ్మెల్యే వర్ల కుమారరాజును సన్మానించిన మండవ

**ఒంగోలు, ప్రభాతవార్త**



కృష్ణా జిల్లా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమారరాజ సోమవారం మధ్యాహ్నం మహానాడుకు వెళుతూ మార్గమధ్యంలో ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ నివాసానికి వచ్చారు. గత సంవత్సరం జరిగిన సాధారణ ఎన్నికల్లో మురళీకృష్ణ తన స్వంత నియోజకవర్గం పామర్రులో తన విజయానికి చేసిన కృషిని మరువలేని అందుకే స్వయంగా కలవటానికి వారి ఇంటికి వచ్చానన్నారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ కుటుంబ సభ్యులు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజకి ఆతిధ్యం ఇచ్చి అనంతరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండవ సుబ్బారావు, నంబూరి శ్రీరాములు, గోగినేని కిషోర్, మాదాల రవి, మన్నం అంజయ్య, చుంచు వాసు బాబు ఉన్నారు.

## యోగా అభ్యాస శిబిరం

**ఒంగోలు, ప్రభాతవార్త**



యోగాంధ్ర-2025ను పురష్కరించుకొని నెల రోజులు రాష్ట్రంలో యోగా ప్రచార కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా జిల్లా జైలు, ఒంగోలులో ఖైదీల మానసిక శాంతి, శారీరక ఆరోగ్య అభివృద్ధి కోసం ప్రత్యేక యోగా అభ్యాస శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖైదీలుగా ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు, ధ్యాన పద్దతులను ఆచరించుచున్నారు. ఈ యోగా శిక్షణను ప్రముఖ యోగా గురువులు పతంజలి శ్రీనివాస్ శిష్య బృందం తాతా ప్రసాద్, కిరణ్ కుమార్, లక్ష్మి లావణ్య, విజయలక్ష్మి నేతృత్వంలో నిర్వహించగా, ఖైదీలలో విచ్చలమైన ఆలోచనలకు, ఆత్మవిశ్వాసం పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని వారు తెలిపారు. యోగా ద్వారా మానసిక ఆందోళన, ఒత్తిడిని తగ్గించుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ వరుణారెడ్డి మాట్లాడుతూ ఖైదీల సంస్కరణలో భాగంగా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను రూపొందించనున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైదీలు, జైలు సిబ్బంది అధికారులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సబ్సిడీపై విత్తనాలు అందించాలి: జేసికి వినతి

**ఒంగోలు టౌన్, మే 26, ప్రభాతవార్త**



ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటలకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి ఆధ్వర్యంలో పలువురు స్పందన కార్యక్రమాలు జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పచ్చి రొట్ట విత్తనాలు, సాయిల్ టెస్ట్ ఆధారంగా సూక్ష్మ పోషకాలను పూర్తి సబ్సిడీతో ఇవ్వాలని, అన్న దాత సుఖీభవ పథకాన్ని ఈ ఖరీఫ్ సీజన్‌కే అమలు చేయాలని కోరారు. భూ యజమాని ప్రమేయం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు ఇవ్వాలని, ప్రాజెక్టుల క్రింద కాలువలలో గుర్రపు డెక్క, తోడికాడ, పూడిక తీత తొలగించాలని, నాసిరకం విత్తనాలు నిరోధించేందుకు తనిఖీ బృందాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చెవిరెడ్డి అవుట్.. ప్రకాశం బాధ్యతలు వైవీకే..!

**ఒంగోలు, ప్రభాతవార్త**





రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లాపై ఫోకస్ పెట్టారా..? అక్కడ పార్టీ బలోపేతంపై దృష్టి సారించారా..? వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలు అప్పగించారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకత్వం లేదు. ఇప్పటి వరకు సారధ్య బాధ్యతలు చూస్తూ వచ్చిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరి పోయారు. ఆయన వైసీపీకి గుడ్‌బై చెప్పడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆ పార్టీకి నష్టం కలిగింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రూపంలో నాయకత్వం దొరికిన ఆయన స్థానికేతరుడు అన్న ముద్ర ఉండటంతో ప్రభావం చూపలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిని జగన్‌మోహన్‌రెడ్డిని ప్రయోగించారని ప్రచారం జరుగుతుంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు బాలినేని శ్రీనివాసరెడ్డి. రాజశేఖర్‌రెడ్డికి తోడల్లుడు, వైవీ సుబ్బారెడ్డికి భావ అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి బంధువు కావడంతో బాలినేనిని ప్రోత్సహించారు. 1999లో తొలిసారిగా కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చారు. అనంతరం 2004లో, 2009లో బాలినేని కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొందారు. 2009లో రాజశేఖర్‌రెడ్డి తన క్యాబినెట్‌లో బాలినేనికి స్థానం కల్పించారు. అలా ఉమ్మడి రాష్ట్రానికి మంత్రి అయ్యారు. బాలినేని అయితే జగన్‌మోహన్‌రెడ్డి కోసం మంత్రి పదవిని వదులుకుని మరి వైఎస్సార్‌సీపీలో చేరారు. 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందారు. 2019లో పార్టీ అధికారంలోకి రావడంతో కేబినెట్‌లో స్థానం కల్పించారు బాలినేనికి జగన్‌మోహన్‌రెడ్డి. కానీ మంత్రి వర్గం నుంచి తొలగింపు నుంచి అసంతృప్తికి గురైన బాలినేని ఎన్నికల అనంతరం వైఎస్సార్‌సీపీకి గుడ్‌బై చెప్పి జనసేనలో చేరారు. కాంగ్రెస్ తో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీ రోల్ ప్లే చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విశేష ప్రభావం చూపుతూ వచ్చారు. అటువంటి బాలినేని పార్టీకి గుడ్‌బై చెప్పడతో నాయకత్వ లోటు స్పష్టంగా కనిపిస్తుంది. అనూహ్య పరిస్థితుల్లో 2024లో ఒంగోలు పార్లమెంటు స్థానం నుంచి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేత పోటీ చేయించారు. బాలినేని జనసేన లోకి చేరడంతో ప్రకాశం జిల్లా బాధ్యతలను చెవిరెడ్డి చూస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు వైవీ సుబ్బారెడ్డికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని కూడా ప్రచారం సాగుతుంది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్థానంలో వైవీ సుబ్బారెడ్డి రావడం ఖాయం అని ప్రచారం సాగుతుంది. వైవీ సుబ్బారెడ్డి ఉత్తరాంధ్ర నియోజకవర్గ బాధ్యతలు చూసుకునే వారు. అయితే ఆ బాధ్యతల నుంచి తప్పించి ఆయన స్థానంలో విజయసాయిరెడ్డికి అవకాశం ఇచ్చారు జగన్. అదే సమయంలో రాజ్యసభలో వైసీపీ పక్ష నేతగా వైవీ సుబ్బారెడ్డికి ఛాన్స్ ఇచ్చారు. అయితే ఇప్పుడు సొంత జిల్లా ప్రకాశం జిల్లా బాధ్యతలను తన బాబాయికి కట్టబెడుతున్నారు జగన్. మరి ఆయన నియామకంతోనైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందా లేదా అన్నది చూడాలి.








## యోగా సాధనతోనే ఉత్తమ ఆరోగ్య మార్గం: కలెక్టర్ అన్సారియా

**మద్దిపాడు, మే26, ప్రభాతవార్త**

యోగా సాధనతోనే ఉత్తమమైన ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం గుండ్లకమ్మ ప్రాజెక్టు యోగభ్యాసనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో తాగు, సాగునీటి అవసరాలు తీరుస్తూ భౌగోళికంగా, ఆధ్యాత్మికంగా ప్రజల జీవన విధానంలో మమేకమై ముందుకు సాగుతుంది. గుండ్లకమ్మ నది, మద్దిపాడు మండలం మల్లవరం గ్రామంలో ఈ నదిపై నిర్మించిన ప్రాజెక్టు దీనికి ఒక మకుటం. ఈ రిజర్వాయర్ పక్కనే ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి మందిరం ఈ ప్రాంతానికి మరింత శోభాయమానంగా విరాజిల్లుతోంది. ప్రశాంత వాతావరణంతో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా ప్రసిద్ధిగాంచిన ఈ క్షేత్రం సోమవారం ఉదయం మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచి జిల్లా ప్రజల దృష్టిని ఆకర్షించింది. యోగాంధ్ర- 2025 లో భాగంగా జిల్లా యంత్రాంగం ఇక్కడ యోగసన కార్యక్రమం నిర్వహించడమే దీనికి కారణం. ఔను.. మందిర ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా,జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, స్థానిక శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొని యోగాసనాలు వేసి ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. ఈ యోగాభ్యాసన కార్యక్రమంలో 400 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాస ఉంచి మనసును, తనువును ఏకం చేసే ప్రక్రియే యోగాభ్యాసం అన్నారు. ఒత్తిడితో కూడిన నేటి ఉరుకులు, పరుగులు జీవితంలో ఆరోగ్యాఇన్న కాపాడుకోవాలని వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతితో మమేకం అవుతూ యోగా సాధనే దీనికి ఉత్తమ మార్గం అని ఆమె తెలిపారు. యోగా వలన కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ ప్రజల్లో దీని పట్ల మరింత ఆసక్తి పెంచేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ప్రజలకు శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి కూడా ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ సంతోషం, ఆరోగ్యం,సంపన్నవంతమైన సమాజ ఆవిష్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టిందన్నారు. యోగభ్యాసనం ఇందులో ఒక భాగం అని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా నెల రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జూన్ 21వ తేదీన జిల్లాలో 10 లక్షల మంది యోగసనాలలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కిరణ్ కుమార్, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా ఆయుష్ అధికారి బైద్య నాథ్, సీనియర్ మెడికల్ ఆఫీసర్లు పద్మజాతి, శిరీష, మందిర ఈవో నాగేశ్వరరావు, పతంజలి యోగా సంస్థ ప్రతినిధులు సుధీర్, రవి, గుప్తా, నాగేశ్వరరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ హాజీరా, మహిళాభివృద్ధి, శిశు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మండవ జయంతిబాబు, మార్నేని రాఘవరావు, మార్నేని కృష్ణారావు, మన్నం శ్రీనివాసరావు, నారిపెద్ది వరహాలు చౌదరి, మార్నేని సుబ్బారావు,తహశీల్దార్ ఎస్.నారాయణ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస ప్రసాద్, ఉపాధ్యాయులు మండవ రమేష్‌బాబు, సంక్షేమ, వైద్య శాఖల సిబ్బంది పాల్గొన్నారు.








## మహాసందడి..

- ఉమ్మడి జిల్లాల నుంచి సన్నద్ధం
- కడపకు నేతలు క్యూ
- కార్యకర్తలు, అభిమానుల సమీకరణ
- నియోజకవర్గాల వారీగా ఏర్పాట్లు
- బస్సులు, కార్లలో తరలింపు
- ప్రత్యేక విందు భోజనం

**ఒంగోలు, ప్రభాతవార్త**

పసుపు పండుగకు జనం సన్నద్ధమయ్యారు. తండోపతండాలుగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో టీడీపీ మహనాడు పండుగ నిర్వహిస్తున్నారు. ఆ పండుగలో భాగస్వామ్యం కావడానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి పసుదండు కదలనుంది. సోమవారం సాయంత్రం నుంచే అన్ని నియోజకవర్గాల నుంచి ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు నాయకత్వంలో వేలాదిగా తరలివెళ్ళనున్నారు. కడప సమీపాన ఉన్న పశ్చిమ ప్రాంతం నుంచి మంగళవారం ఉదయాన్నే నేతల సారధ్యంలో బస్సులు, కార్లలో వేలాదిగా తరలివెళ్ళనున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిగా జరగబోయే ఈ మహానాడు కడపలో బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ అడ్డాగా ఉన్న కడపలో టీడీపీ గత ఎన్నికల్లో కూడా విజయ ఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఇవాలా మహానాడు ఘనంగా నిర్వహించడం ద్వారా అక్కడ తమ సత్తా ఏమిటో చూపాలన్నది టీడీపీ వ్యూహంగా కనిపిస్తుంది. మహానాడు నిర్వహణకు 19కమిటీలను నియమించిన సంగతి తెలిసిందే. అందులో ముఖ్యమైన తీర్మాణాలను చేయనున్నారు. కమిటీల్లో మన ప్రాంత నేతలు, కొందరు నేతలు సభ్యులుగా నియమితులయ్యారు. కార్యకర్తలు కొంత మందికి ఇప్పటికే నామినేటెడ్ పదవులు దక్కాయి. వందలాది పోస్టులు రానున్నాయి. ఈ నేపథ్యంలో మహానాడులో పాల్గొనడానికి టీడీపీ శ్రేణులు భాగా ఉత్సాహ పడుతున్నారు. గత వైసీపీ అరాచక పాలక నుంచి బయటపడిన ఆనందంతో కేడర్ ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలోనూ మహానాడు సన్నాహక సభలు పెట్టుకోవడంతో పాటు జిల్లాలో మినీ మహానాడు ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. అందరిలోనూ జోష్ పెరిగింది. మధ్యాహ్నం నుంచే అన్ని నియోజకవర్గాల నుంచి టీడీపీ పసుపుదండు ఛలో మహానాడు అంటూ బయలుదేరింది. తొలి రెండు రోజులు ప్రతినిధుల సభ, మూడో రోజైన 29వ తేదీ ముగింపు సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. సాధారణంగా మహానాడు ఎక్కడ జరిగిన టీడీపీ శ్రేణుల్లో జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరవుతుంటారు. ఈసారి కడపలో ఏర్పాటు చేయడంతో మరింత ఎక్కువ సంఖ్యలో వెళ్లనున్నారు. తొలి రెండు రోజులు జరిగే ప్రతినిధుల సభకు నియోజకవర్గ, మండల స్థాయి ముఖ్య నాయకులు హాజరు కావాల్సి ఉంది. దీంతో ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు, ఇతర ముఖ్య నాయకులు బయలుదేరి వెళ్లారు. మహానాడు నిర్వహణకు 19 కమిటీలను ఏర్పాటు చేసిన టీడీపీ అధిష్టానం వాటిలో జిల్లాకు చెందిన ముఖ్య నాయకులను నియమించింది. జిల్లాకు చెందిన యువనేత మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యను రెండు కమిటీల్లో నియమించగా ఆయన గతం వారం రోజుల నుంచి అక్కడే ఏర్పాట్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. అంతే కాకుండా కనిగిరి, గిద్దలూరు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, అద్దంకి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవితో కలిసి మహానాడు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి సరాసరిగా 5వేల నుంచి 7వేల మంది వరకు బహిరంగ సభకు వెళ్లేలా వాహనాలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. తూర్పు ప్రాంతంలో ఉన్న ఒంగోలు,కొండపి,సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిరెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్‌లు ప్రతినిధుల సభకు ఒక్కో మండలం నుంచి వాహనాలు, బస్సులు ఏర్పాటు చేశారు. కొందరు నాయకులు అయితే సొంతవాహనాల్లో తరలి వెళ్లారు. చివరిరోజు సభకు కూడా తూర్పు ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో వెళ్లేందుకు సిద్దమవుతున్నారు.

# కేసరి వెంకటరెడ్డికి భద్రారెడ్డి నివాళి



**కొరిశపాడు ,మే 26,ప్రభాతవార్త**
మండలంలోని క్రిష్ణంరాజుపాలెంకు చెందిన పమిడిపాడు మాజీ సర్పంచ్, పమిడిపాడు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కేసరి వెంకటరెడ్డి దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర నాయకులు, అద్దంకి ఎఎంసి మాజీ చైర్మన్ వైవి భద్రారెడ్డి హాజరై వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి తదితరులు వున్నారు.

# పానెంకు, పులికం, కోయిల సత్కారం



**అద్దంకి ,మే 26 ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డిని నూతనంగా పార్టీ పదవులలో నియమితులైన వారు మర్యాదపుర్వకంగా కలిసి సత్కరించారు. రాష్ట్ర వైఎస్ఆర్ సిపి ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీగా కోయి అంకారావు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి బూత్కమిటీ జాయింట్ సెక్రటరీ పులికం కోటిరెడ్డిలు నియమితులు అయ్యారు. ఈ నేపద్యంలో వీరు ఇరువురు అద్దంకిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పానెం చిన్న హనిమిరెడ్డిని కలిసి దుశాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్ అన్న మిషన్ లోగో అవిష్కరణకు పానెంకు అహ్వానం




**అద్దంకి ,మే 26, ప్రభాతవార్త**
కడపలో ఈ నెల 31వ తేదిన జగనన్న మిషన్ లోగో అవిష్కరణ జరగనున్నది. ఈనేపద్యం లో సోమవారం అద్దంకిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డిని లోగో అవిష్కరణకు ముఖ్యఅతిధిగా హజరు కావాలని, జగనన్న మిషన్ టీం సభ్యులు ఆహ్వానం పత్రాన్ని అందజేశారు.

# సైదా కుటుంబ సభ్యులకు పానెం పరామర్శ



**అద్దంకి ,మే 26, ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని 1వ వార్డు మౌలానగర్కుకు చెందిన షేక్ సైదా ఇటీవల మృతిచెందారు. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి సోమవారం సైదానివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జ్యోతి హనుమంత రావు, కాకాని రాధాకృష్ణమూర్తి, కొత్తగోర్ల వెంకటసుబ్బారావు, ఎం.బాజీవలి తదితరులు వున్నారు.

# కేసరికి పానెం నివాళి



**కొరిశపాడు ,మే 26, ప్రభాతవార్త**
మండలంలోని క్రిష్ణంరాజుపాలెంకు చెందిన పమిడిపాడు మాజీ సర్పంచ్, పమిడిపాడు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కేసరి వెంకటరెడ్డి దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి హాజరై వెంకట రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈయన వెంట వైసిపి నాయకులు పులికం కోటిరెడ్డి, పాలపర్తి శ్రీధర్, పెనుమాక నిర్మల అనిల్, కరణంగారు సుబ్బయ్య, కోయి అంకారావు, రాజా, రాఘవరెడ్డి తదితరులు వున్నారు.

# 28న పొదిలికి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాక

**- పొగాకు రైతుకు అండగా పోరుబాట ఉద్యమం**

**- పొదిలికి విరివిగా రైతులు హాజరు కావాలి - పోస్టర్ను అవిష్కరించిన పానెం**





**అద్దంకి ,మే 26,ప్రభాతవార్త**
రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి రైతులను ఆదుకునేందుకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పోరుబాట ఉద్యమాన్ని చేపట్టారు. అందులో భాగంగా ఈనెల 28వ తేదిన ప్రకాశం జిల్లాలోని పొదిలికి వైఎస్ జగన్మోహన్రెడ్డి రానున్నారు. ఈ నేపద్యంలో సోమవారం అద్దంకి వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ బ్లాక్ బర్లీ, బ్యారన్ పొగాకు కొనుగోలులో మందకొడిగా వుండటం, దీనికి తోడు ధరలు పూర్తిగా పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఆయన అన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ప్రభుత్వం స్పందించడం లేదని, ఆయన విమర్శించారు. ప్రభుత్వంలో స్పందన తెప్పేందుకు, రైతుకు తాము అండగా వున్నామని బరోసా ఇచ్చేందుకు, 28న వైఎస్ జగన్మోహన్రెడ్డి పొదిలికి వస్తున్నారని ఆయన వివరించారు. ఈ పరిస్థితులలో రైతులు, పెద్ద ఎత్తున పొదిలికి చేరుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడ జగన్మోహనరెడ్డి చేపట్టిన మద్దతుగా పొదిలికి చేరుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్బంగా పోరుబాట పోస్టర్ను పార్టీకార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు మధ్య పానెం చిన్న హనిమిరెడ్డి అవిష్కరించారు. ఈ సమావేశంలో జ్యోతి హనుమంతరావు, కాకాని రాధకృష్ణమూర్తి, రఘురామరిష్ణ, భువనేశ్వరి, బాజీవలి,బాషా,రాజా, బాలు, విజయకుమార్, పరిమి ప్రసాద్, రాఘవరెడ్డి, తోపాటు నియోజకవర్గం లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా టిడిపి నాయకులు కొండా విజయ్ జన్మదిన వేడుకలు



**గిద్దలూరు, మే 26, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని పిఆర్ కాలనీలోగల సంజీవని వృద్దాశ్రమంలో అంబవరం గ్రామ టిడిపి యువనాయకులు కొండా విజయ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి రూ.5వేల విలువగల నిత్యావసర వస్తువులు అందజేశారు. సంజీవని వృద్దాశ్రమం నిర్వాహకులు కొండా విజయ్కు ధన్యవాదాలు తెలిపి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొండా విజయ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంజీవని వృద్దాశ్రమం నిర్వాహకులు, వృద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1నుండి రేషన్ షాపుల పంపిణీ

**- తహశీల్దార్ వెంకటేశ్వర్లు**






**రాచర్ల, మే 26, ప్రభాతవార్త**
జూన్ 1వ తేదీ నుండి డీలర్ల ద్వారా రేషన్ వద్దే (స్టోర్ బియ్యం) బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని మండల తహశీల్దార్ లోకసాని వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ (ఎండియు ఆపరేటర్లు) మరియు చౌక దుకాణ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ విషయం తెలియజేశారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కొన్ని నిబంధనలు విధించి ఆయా విధంగా బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టాలని సూచించిందని, ప్రభుత్వ ఆదేశానుసారం బియ్యం స్టోర్ వద్దనే కార్డుదారులకు అందించడం జరుగుతుందన్నారు. జూన్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు మధ్యాహ్నం నాలుగు గంటల నుండి రాత్రి 8గంటల వరకు రేషన్ షాపుల వద్ద డీలర్లు రేషన్ పంపిణీ చేయాలని అన్నారు. 65సంవత్సరాలు పైబడి నడవలేని వయోవృద్దులు, వికలాంగులు ఎవరైనా ఉంటే వారికి మాత్రమే రేషన్ బియ్యం ఇంటి వద్దకు వచ్చి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి అధికారులకు, మరియు డీలర్లకు సహకరించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా రేషన్ పంపిణీ చేసే డీలర్లు రేషన్ షాపుల వద్ద రేట్లకు సంబంధించిన బోర్డులు ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని కీ రిజిస్టర్ అందుబాటులో ఉంచాలని, రేషన్ షాపు లోపల, బయట, చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన డీలర్లకు సూచించారు. రేషన్ పంపిణీ సమయంలో గ్రామ వీఆర్ఏ ద్వారా గ్రామంలో దండోరా వేయించడం కానీ లేదా మైక్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. పై సూచించిన అంశాలన్నింటినీ తప్పకుండా డీలర్లు పాటించాలని ఆయన తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ కార్యక్రమం ఉదయం 8గంటల నుండి 12వరకు, మధ్యాహ్నం నాలుగు గంటల నుండి రాత్రి 8గంటల వరకు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి భారతిభాయ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హర్షగౌడ్, డీలర్లు, ఎండియు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు గిట్టుబాటు ధరలపై జగనన్న పోరుబాటను విజయవంతం చేయాలి

**- వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి**



**గిద్దలూరు, మే 26, ప్రభాతవార్త**
వైఎస్సార్సీపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 28వ తేదీ పొదిలి పొగాకు వేలం కేంద్రం సందర్శనను విజయవంతం చేయాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిరప, వరి, కంది, పొగాకు వంటి పంటలకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా రైతులను నష్టాలబాట పట్టించిందని విమర్శించారు. అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. జిల్లాలో పొగాకు రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావన్నారు. గత వైఎస్సార్సీపి ప్రభుత్వంలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మద్దతు ధర కల్పించి వారికి భరోసా ఇచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పొగాకు రైతుల కష్టాలు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు ఈనెల 28వ తేదీ సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పొదిలి వేలం కేంద్రానికి వస్తున్నారని తెలిపారు. కావున వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి జగనన్న పర్యటనను విజయవంతం చేసి రైతులకు అండగా నిలవాలని ఆయన కోరారు.

# విద్యుత్ తీగలు తగిలి రెండు గేదెలు మృతి



**గిద్దలూరు (కొమరోలు), మే 26, ప్రభాతవార్త**
విద్యుత్ తీగలు తగిలి రెండు గేదెలు మృతి చెందిన సంఘటన కొమరోలు మండలంలోని నారాయణ పల్లె గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు మండలంలోని నారాయణపల్లె గ్రామానికి చెందిన రైతుకు సంబంధించిన గేదెలు పొలంలో ఉండగా విద్యుత్ స్తంభాలు క్రింద పడిపోవడంతో విద్యుత్ తీగలు గేదెలకు తగలడంతో గేదెలు అక్కడికక్కడే మృతిచెందాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


## జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**హనుమంతునిపాడు, మే 26, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామం వైసీపీపార్టీ కార్యాలయం నందు మండలపార్టీ అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పొగాకురైతుల కష్టాలు తెలుసుకునేందుకు ఈ నెల 28న వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి పట్టణానికి రావడం జరుగుతుందని కావున రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వేశపోగు గురు ప్రసాద్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కస్తాల బాలాజీ, ఎంపీటీసీ రాజు, మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, సర్పంచ్లు కే.చిన్నా,ఆలా శివ, రమణయ్య, లింగేశ్వరరావు, మరియబాబు, నాయకులు వెంకటకాశయ్య, ఏరువ వెంకటరెడ్డి రమణారెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, రాఘవరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి,నాగార్జునరెడ్డి,కాటంరాజు,వెలుగొండయ్య,కృష్ణా,జయన్న, వెంకటేశ్వర్లు, దానియేలు, కొండపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డీలర్ వెంకటేశ్వరరెడ్డి, వి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధినేత వైఎస్ జగన్ పొదిలి పర్యటనను జయప్రదం చేద్దాం

**- వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి**




**హనుమంతునిపాడు, మే26, ప్రభాతవార్త**
పొగాకు రైతుకు అండగా ఈనెల 28న పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వస్తున్న వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఒక్క రైతు కూడా తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని, ముఖ్యంగా పొగాకు, మిర్చి, కంది, వరి ఇలా ఏ ఒక్క రైతు ఆనందంగా లేరన్నారు. పొగాకు రైతు పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పొగాకు కేజీ ధర రూ.360లు వరకు ధర వస్తే నేడు రూ.200 నుంచి రూ.280 మాత్రమే ఉందన్నారు. పొగాకు రైతు మేలు కోసం జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయించి మంచి ధరలు ఇప్పించిన ఘనత జగన్మోహన్రెడ్డిదేనన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పొగాకు, మిరప తమకు సంబంధం లేదనే విధంగా తప్పుకుంటున్నారని విమర్శించారు. జగనన్న పోరుబాట కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి, ఇన్ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం కావటంలో భాగం కావాలని గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి కోరారు.

# ఘనంగా పైలెట్ డే వేడుకలు



**పొన్నలూరు, మే26, ప్రభాతవార్త**
స్థానిక ప్రాథమిక వైద్యశాల వద్ద సోమవారం 108 వాహనాలపైలెట్డేవేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, గ్రామాలలో అనారోగ్యంగా ఉన్న వారు 108కి కాల్ చేయడంతో వెంటనే బాధితులను వేగంగా వైద్యశాలకు చేర్చి రక్షించడంలో పైలట్ల కృషి ఎంతో అమోఘమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కృష్ణ చైతన్య, రవి కిరణ్, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, పల్లపోతు వెంకటరావు, 108 సిబ్బంది వాసు, నాగబాబు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో వివక్ష తగదు

**- సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు**



**హనుమంతునిపాడు, మే26,ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం ఆర్అండ్బి రోడ్ల అభివృద్ధి పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం వివక్ష ప్రదర్శించడం తగదని సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. కనిగిరి నుండి వేములపాడు వరకు ఓబీ రోడ్డు నిర్మాణం గత 11 సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుందని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన అధికారంలో ఉండే పార్టీలు మారిన రోడ్డు దుస్థితి మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఏదో చేస్తున్నట్లుగానే కనిపిస్తున్నారే తప్ప సమస్య పరిష్కరించుటలో సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. చిన్నపాటి వర్షం వచ్చిన రోడ్లు గుంతల మయంతో నిండిపోయి ఉంటుందని వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ గుంత ఎంత లోతులో ఉందో తెలియక టూ వీలర్స్ వాహనాలు పడిపోతున్నాయని వివరించారు. ఎన్నికలకు ముందు ఓట్ల కోసం వచ్చే ప్రతి రాజకీయ పార్టీ నాయకుడు గతంలో నడికుడి రైల్వే మార్గం వెలుగొండ ప్రాజెక్టు పట్ల ఎలాంటి వాగ్దానాలు చేస్తూ వచ్చారు. ఓవీ రోడ్డు కనిగిరి నుండి వేములపాడు వెళ్లే రోడ్డు పట్ల కూడా ఇదే రకమైనటువంటి వాగ్ధానాలు ఇస్తూ వస్తున్నారని కనీసం గుంతలకు మట్టి తోలి మార్జిన్ డెవలప్ చేసిన ఘటనలు లేవన్నారు. అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు మరణిస్తున్నప్పటికి కనీసం సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తించడం అత్యంత దారుణమైన విషయమన్నారు. ఇప్పటికైనా పాలకవర్గం అధికార యంత్రాంగం స్పందించే విధంగా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్ తోటి చర్చించి రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముందస్తుగా పెద్ద పెద్ద గుంతలు అవసరమైన గ్రావెల్ తోలి వాహనదారులకు ప్రాథమిక దశలో ఎదురయ్యేటువంటి సమస్యలను పరిష్కరించుటలో కృషి చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రజల నుంచి నిరసన ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# పోలేరమ్మ దేవస్థానంలో దొంగతనం







**పొన్నలూరు, మే26, ప్రభాతవార్త**
పొన్నలూరు మండలం రెడ్డిపాలెం గ్రామంలోని శ్రీపోలేరమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు పడి హుండీలోని రూ.10వేల నగదు,గర్భగుడిలో సుమారు 40వేల రూపాయలు ఆభరణాలను దొంగిలించుకుని పోయినట్లు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాసరావు పొన్నలూరు ఎస్సై కే.అనూక్కి ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదు చేసి సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్లను పిలిపించి నేరస్థలంలో వేలిముద్రలు తీయించి నేరస్తుల కోసం సీసీ పుటేజ్ పరిశీలన, నేరస్తుల కోసం వారి సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా తయారు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు.

# మహానాడును విజయవంతం చేద్దాం

**- ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి**




**వెలిగండ్ల, మే26, ప్రభాతవార్త**
నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 27,28,29వ తేదీల్లో కడపలో జరగనున్న మహానాడును విజయ వంతం చేద్దామని ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం వెలిగండ్ల టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించి కార్యక్రమంలో మాట్లాడుతూ 43 ఏళ్ల టీడీపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కడపలో మహానాడు జరుగుతుందని 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి కడప జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాల్లో 7 టీడీపీ కైవసం చేసుకోవడంతో మహానాడు వైభవంగా జరుగుతుందుని, తొలి రోజు పార్టీ సంస్థాగత నిర్మాణంపై రెండో రోజు అభివృద్ధి, ప్రతిపక్షాల వైఫల్యాలపై చర్చ ఉంటుందన్నారు. మూడో రోజు సుమారు 5లక్షల మందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో రాయలసీమ వంటకాలు కూడా ఏర్పాటు చేశారన్నారు. కనిగిరి నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కార్యకర్తలు దేవిరెడ్డి రామిరెడ్డి, ఏరువ చెంచిరెడ్డి, రావి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు ఏర్పాట్లలో మంత్రులు బిజీ బిజీ

**- ఆర్టిఒలు, ఆర్టిసి అధికారులతో సమన్వయ సమావేశం**



**అద్దంకి ,మే 26, ప్రభాతవార్త**
తెలుగుదేశంపార్టీ రాష్ట్ర స్థాయి మహానాడు కడపలో ఈ నెల 27,28,29 తేదిలలో జరగనున్నది. ఈ నేపద్యంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ అగ్రనేతలు, మంత్రులు కడపలో మకాం వేసి ఏర్పాట్లను చక్క బెతున్నారు. మహానాడును విజయవంతం చేసేందుకు, పార్టీలో ఏర్పాటు చేసిన వివిధ కమిటీల సభ్యులందరూ ఎవరి ఎవరి బాధ్యతలలో నిమగ్నమై వున్నారు. సోమవారం మహానాడును విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా ఆర్టిసి రీజినల్ ఆఫీసులో ఆర్టిఒలు, ఆర్టిసి, అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ మహాసభను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, సూచించారు. మహానాడులో పాల్గొనే కార్యకర్తలు, ప్రజలకు, సకల వసతులు కల్పించాలని,ఈ సమావేశంలో నిర్ణయించారు. విద్యుత్శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్,మున్సిపల్ శాఖమంత్రి నారాయణతోపాటు పార్టీ రాష్ట్ర అగ్రనేతలు, మాజీ మంత్రులు, శాసనసభ్యులు పాల్గొన్నారు.

# జగనన్న రైతు పోరుబాటను విజయవంతం చేయాలి



**పొన్నలూరు, మే26, ప్రభాతవార్త**
రాష్ట్రంలోని రైతులు పట్ల కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 28న పొదిలి పొగాకు బోర్డు వద్ద మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న రైతు పోరుబాట కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లిఖార్జునరెడ్డి, జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పొన్నలూరులో సోమవారం మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో సీఎం చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పంటలకు కనీస మద్దతు ధర కల్పించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నారన్నారు. పొదిలి పొగాకు బోర్డు దగ్గర నిర్వహించే జగనన్న రైతు పోరుబాట కార్యక్రమంలో రైతులు వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యచరణ కార్యదర్శి కాటా మాధవరావు, కొండపి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న పొదిలి పర్యటనను విజయవంతం చేద్దాం

### - ఆదిమూలపు



**జరుగుమల్లి, మే26, ప్రభాతవార్త**

నియోజకవర్గం నుంచి భారీగా పార్టీ శ్రేణులు హాజరై, రైతులకు అండగా నిలబడాలని మాజీ మంత్రి, పీఏసీ మెంబర్ కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 28వ తేదీ బుధవారం పొదిలిలోని పొగాకు వేలం కేంద్రం పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పొగాకు కంది,మిరప,వరి మొదలైన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు మద్దతు ధర కల్పించి, అండగా నిలబడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరమైనా హామీలు నెరవేర్చలేదన్నారు. నష్టాల్లో ఉన్న రైతుల కష్టాలు తెలుసుకునేందుకు ఈ నెల 28వ తేదీన ఉదయం 9.30 గంటలకు జగనన్న పొదిలి వస్తున్న తరుణంలో ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యోగాతో మానసిక ప్రశాంతత






**జరుగుమల్లి, మే26, ప్రభాతవార్త**

సోమవారం జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం నుండి ప్రారంభమయ్యే నెల రోజుల ప్రచారంలో భాగంగా యోగా ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జరుగుమల్లి వారి పోటీ జీవనశైలి మానసిక ఆరోగ్య రుగ్మతలకు దారితీస్తుందని, ఇది వ్యాధి భారాన్ని పెంచే ఇతర సమస్యలకు దారితీస్తుందని పేర్కొంటూ, ప్రశాంతంగా ఉండటం, మనస్సును అదుపులో ఉంచుకోవడం అన్నారు. కార్యకలాపాలను చేపట్టనున్నట్లు జూన్ 21న మండల స్థాయి వ్యాప్తంగా వివిధ పంచాయతీ కార్యాలయాలలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో మండల జనాభా 42,866 మంది పాల్గొనాలని ఎం.వి రమణ మూర్తి,ఎంపీడీఓ ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యంపై యోగా యొక్క వివిధ ప్రయోజనాలను వివరిస్తూ విశాఖపట్నంలో నెల రోజుల పాటు జరిగే ప్రచారాన్ని,కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా విజయవంతం ఒక కార్యచరణ ప్రణాళికను అందరూ పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, డిప్యూటీ ఎంపీడీఓ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కడపలో మహానాడును విజయవంతం చేయాలి

### - టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్



**హనుమంతునిపాడు, మే 26, ప్రభాతవార్త**

కడపలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మహానాడుకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించే మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి నాయకులు,కార్యకర్తల భాగస్వామ్యంతో మహానాడును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మిట్టమీదపాలెంను సందర్శించిన న్యాయవాదుల బృందం



**సంతనూతలపాడు, మే26, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం మైనంపాడు పంచాయతీ పరిధిలోని మిట్టమీదపాలెం గ్రామమును సోమవారం నాడు జిల్లా న్యాయవాదులు బృందం సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ డాక్టర్ నూకతోటి రవికుమార్, పారా లీగల్ వాలంటరీ పాటిబండ్ల సతీష్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా సమస్యలు లేకుండా కలిసి మెలిసి జీవించాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయం, లోక్ అదాలత్ ద్వారా కేసు రాజీప్రక్రియ చట్టాలపట్ల ప్రజలకు వీరు అవగాహన కల్పించారు.ఆధార్‌కార్డు లేని పిల్లలను గుర్తించాలన్నారు. ఆధార్ కార్డు యొక్క ప్రాముఖ్యత నమోదుపై ప్రజలకు ఈ సందర్భంగా వారు వివరించారు. ఆధునిక యుగంలో మిట్టమీద పాలెం వివాద రహిత గ్రామంగా గుర్తింపు పొందటం హర్షనీయమని డాక్టర్ రవికుమార్,సతీష్‌లు వెల్లడించారు.గత కొంత కాలంగా ఈ గ్రామం వివాద రహిత గ్రామంగా నమోదైనట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనంపాడు వీఆర్వో పి.మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 30న మెగా జాబ్‌మేళా

**సంతనూతలపాడు ,మే26, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా మహిళా ప్రాంగణంలో ఈనెల 30వ తేదీన మెగా జాబ్ మేళ జరగనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జే.రవితేజ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదికి పైగా బహుళ జాతీయ కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గం జిల్లాలో 18 నుండి 30 సంవత్సరాల మధ్య గల పదో తరగతి నుండి పీజీ వరకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి నెలకు రూ.12వేల రూపాయలు నుండి రూ.20వేల రూపాయల వరకు వేతనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.వివరాలకు ఎస్‌కే భాష,9963005209 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ వెల్లడించారు.

### కడప మహానాడులో ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్, నాగేశ్వరరావులు

**సంతనూతలపాడు, మే26, ప్రభాతవార్త**

కడపజిల్లా ప్రాంతంలో ఈ నెల 27 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర మహానాడు కార్యక్రమంలో ముందుగా సోమవారం నాడు ఏర్పాట్లను సంతనూతలపాడు,కందుకూరు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పరిశీలించారు.మహానాడు ప్రాంగణంలో స్టేజి, భోజనాలు,వంటల ఏర్పాట్లను వారు ఈ సందర్భంగా పరిశీలించారు.



## గ్రంధాలయంలో కొనసాగున్న వేసవి విజ్ఞాన శిబిరం



**సంతమాగులూరు, మే 26, ప్రభాతవార్త**

సంతమాగులూరు శాఖా గ్రందాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగున్న తుంది. విజ్ఞాన శిబిరం సోమవారానికి 24వ రోజుకు చేరినట్లు గ్రంధాలయ పాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి తెలిపారు. విజ్ఞాన శిబిరంలో ప్రతి రోజూ 20 మంది వరకు విద్యార్థులు యువకులు పెద్దలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

## బాలికపై అత్యాచారానికి యత్నించిన వ్యక్తి అరెస్ట్




**కంభం రూరల్, మే 26 ,ప్రభాతవార్త**

మండలంలోని జంగంగుంట్ల గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన మునిగేటి శరవయ్య అనే వ్యక్తి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సోమవారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొద్ది రోజులుగా బాలిక పట్ల నిందితుడు ఫోన్‌లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా సన్నపురెడ్డి రమణమ్మ ఎంపిక

**మద్దిపాడు, మే 26, ప్రభాతవార్త**

వైసీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శిగా సన్నపురెడ్డి రమణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేరుగ నాగార్జున నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సన్నపురెడ్డి రమణమ్మ మాట్లాడుతూ మహిళ రాష్ట్ర కార్యదర్శిగా పదవి రావడానికి కృషి చేసిన మేరుగ నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహానాడుకు తరలివెళ్ళిన తెలుగుతమ్ముళ్లు





**మద్దిపాడు, మే26, ప్రభాతవార్త**

కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి సోమవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంతిబాబు నేతృత్వంలో 18 కారులో తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంతి బాబు మాట్లాడుతూ మహానాడు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. గ్రామాల్లో తెలుగు దేశంపార్టీ కార్యకర్తలు మండవ గోపినాథ్, చుండూరి రఘురాం, కొప్పోలు విశ్వనాథం, రావిఉమా మహేశ్వరరావు, రావినరసింహారావు , ముత్తనపల్లి రామలింగం, దేవబత్తిన ప్రసాద్, కోకూరి శ్రీనివాసరావు, కాకర్ల విజయ కుమార్, పారానరసింహారావు, కొమ్మలపాటి సుబ్బారావు ,చింతల శ్రీనివాసరావు, మండవ లక్ష్మీ నారాయణ తదితర కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ముద్దాయికి 20ఏళ్లు కఠిన కారాగార శిక్ష



**వేటపాలెం, మే26, ప్రభాతవార్త**

బాపట్ల జిల్లా వేటపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో 2003లో నమోదైన మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.10,000 జరిమాన విధిస్తూ ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కే.శైలజ సోమవారం తీర్పు వెలువరించారు. కేసు యొక్క పూర్వ పరాలు పరిశీలిస్తే వేటపాలెం మండలం వేటపాలెం గ్రామంలో తన తల్లిదండ్రులతో పాటు నివాసం ఉంటూ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో9వ తరగతి చదువుకుంటున్న 13 సంవత్సరాల మైనర్ బాలికను వారి ఇంటి సమీపంలో సిమెంటు కార్ఖానా నిర్వహిస్తున్న ముద్దాయి తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు(65) మాయ మాటలతో లోబరుచుకుని పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెప్తే చంపేస్తాను అని బెదిరించడంతో జరుగుతున్న దారుణం గురించి ఎవరికి చెప్పలేదు. ఈ నేపథ్యంలో బాలికకు కడుపునొప్పి రావడంతో ఆమె తల్లి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చూపించగా ఆమె గర్భవతి అని తెలియగా అయోమయానికి గురి అయి తల్లి జీజీహెచ్ గుంటూరుకు తీసుకెళ్లగా గర్భవతి అని నిర్ధారించారు. ఈ విషయంపై బాలికను ప్రశ్నించగా ముద్దాయి వ్యవహారమంతా బయట పెట్టింది. జరిగిన ఘటన గురించి తెలుసుకుని 2023 నవంబర్ 17న బాలిక తల్లి స్థానిక వేటపాలెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై సురేష్ కేసు నమోదు చేశారు. కేసు విచారణ అధికారి అయినప్పటి చీరాల డీఎస్పీ ప్రసాద్‌రావు నేర స్థలాన్ని సందర్శించి, ప్రత్యక్ష సాక్షులను విచారించి భౌతిక సాక్ష్యధారాలను సేకరించి ముద్దాయి నేరం చేసినట్లు తగిన సాక్షాధారాలతో నిరూపించి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఫోక్సో కోర్టులో కేసు విచారణకు రాగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదోపవాదాలు వినిపించి నిందితులపై మోపబడిన నేరాన్ని సాక్షాధారాలతో నిరూపించారు. సోమవారం తుది తీర్పు వెలువరించిన కోర్టు 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించింది. మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుతం తరుపున 6 లక్షల నగదు పరిహారం చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్‌డూడి మాట్లాడుతూ మహిళల మీద బాలికల మీద చెడు ఉద్దేశంతో ప్రవర్తించేవారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి వెలువరించిన తీర్పు ఇందుకు నిదర్శనమన్నారు. కేసు దర్యాప్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా అభినందించారు.

## మజ్జిగ చలివేంద్రం సందర్శించిన కౌతరపు






**చీరాల, మే26, ప్రభాతవార్త**

ఎన్‌ఆర్‌అండ్‌పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ వద్ద నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ చలివేంద్రం ప్రారంబించి 30 రోజులు అయిన సందర్భంగా చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రోజు ఒక్కింటికి రూ.3,100ల ఖర్చుతో ఇప్పటికి రూ.93వేలు ఖర్చు చేసి పాదచారుల వేసవి దాహం తీర్చుటకు ఖర్చు చేయుట అభినందించదగ్గ విషయమని నిర్వాహకులు తెలియజేశారు. రాబోయే రోజులలో మరెన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, శ్రీరాం రమేష్, డీవీ సురేష్, మద్దు జయప్రసాద్, మద్దు శ్రీనివాసరావు, సుబ్బారావు, బుల్లిబాబు, నారాయణ, రమణారావు, కాటమరాజు, రామారావు, వాకింగ్ మిత్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టును ఖండించిన బూచేపల్లి



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఎవరో ఇచ్చిన అబద్ధపు వాంగ్మూలం ఆధారంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గం. నిన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేశామని పోలీసు ధృవీకరించారు. నిన్న మధ్యాహ్నం 2గంటలకు గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేస్తే ఎక్కడ ఉంచారు. ఎక్కడికి తీసుకెళ్తున్నారు అన్న కనీస సమాచారం కూడా లేకుండా గోప్యంగా ఉంచటం చట్ట విరుద్ధమని మాజీ మంత్రిగా పని చేసిన ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు కనీస సమాచారం ఇవ్వాలన్న బాధ్యత పోలీసు డిపార్టుమెంట్‌పై లేకపోవడం బాధ్యత రాహిత్యమేనని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడూ ఈ విధంగా అక్రమ కేసులు నమోదు చేయడం జరగలేదని, గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదని, ఇది మంచి పద్ధతి కాదని దర్శి ఎమ్మెల్యే, జిల్లావైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పట్టిన అక్రమ కేసు విషయంలో వైఎస్సార్‌సీపీ చట్టబద్ధంగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి క్లీన్ చీట్‌తో బయటకి వస్తారని నమ్మకం తమకుందని, వైసీపీ కేడర్ మొత్తం కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు అధికార పార్టీ ఇచ్చిన హామీలు గురించి ప్రశ్నిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను కూడా భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది అప్రజాస్వామికం అని దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు.

## పేరం కోటేశ్వరరావును పరామర్శించిన అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి



**సంతమాగులూరు, మే 26 ,ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పేరం కోటేశ్వరరావు మాత ృమూర్తి ఇటీవ మృతి చెందగా సోమవారం అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి స్తానిక నాయకులతో కలి కొప్పరంలోని పేరం కోటేశ్వరావు ఇంటికి వెళ్ళి కుటుంభ సభ్ యులను పరామార్శించారు. ఈయన వెంట సంతమాగులూరు మండల పార్టీ కన్వినర్ ఊట్ల నాగేశ్వరరావు తదితరలు ఉన్నారు.

## అండగా ఉంటా - ముప్పవరపు సుచరిత

### - సుచరిత మద్దతుగా భారీ ర్యాలీ





**నాగులుప్పలపాడు, మే26, ప్రభాతవార్త**

ముప్పవరపు వీరయ్య చౌదరి ఆశయాలు కొనసాగిస్తూ మా కుటుంబానికి మద్దతుగా ఉన్న అందరికి అండగా ఉంటానని ఆయన సతీమణి సుచరిత పార్టీ కార్యాలయంలో ఉద్ఘటించారు. సోమవారం సాయంత్రం రైల్వే స్టేషన్ నుండి భారీ ర్యాలీగా ముప్పవరపు సుచరిత ఇంటి వరకు కార్యకర్తలు అభిమానులు మద్దతు దారులు వెళ్లారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సుచరిత మాట్లాడుతూ అందరికి అండగా ఉండి వారి కష్ట సుఖాలలో ఆదుకునేందుకు తన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా అందరితో పరిచయాలు లేకుండా మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు మనోజ్‌కుమార్ ఒక్కొక్కరిగా పరిచయం చేస్తూ అందరిని పేరుపేరునా సుచరిత పలకరిస్తూ సాధనంగా కన్నీటి దాచుకుని నవ్వుతూ పలకరించారు. పార్టీ కార్యక్రమాలు గురించి ఇంటూరి శ్రీనివాసరావును అడిగి తెలుసుకుని మహానాడుకు కార్యకర్తల వెళ్ళేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. వీరయ్య చౌదరి హత్యానంతరం తొలిసారిగా అమ్మనబ్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ఆయన సతీమణి సుచరిత కార్యకర్తలకు అండగా ఉంటానని పిలుపునివ్వడంతో వీరయ్య చౌదరి తమకు చెప్పినందుకు అండగా ఉందని కార్యకర్తలు ఒకసారిగా నినాదాలు చేశారు.




## పిడుగు పడి రహదారికి అడ్డంగా కరెంటు స్తంభం

**చీరాల, మే 26, ప్రభాతవార్త**

రహదారికి అడ్డంగా పడిన కరెంటు స్తంభాన్ని విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే తొలగించాలని పాత చీరాల కొత్తపాలెం పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఆదివారం రాత్రి పిడుగు పాటుకు కొత్తపాలెం పంచాయతీలో విద్యుత్ స్తంభం రహదారికి అడ్డంగా పడిపోయింది. దీనిని తొలగించాలని గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను కోరినప్పటికి ఇప్పటికి తొలగించలేదు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఆదివారం రాత్రి విద్యుత్ స్తంభంపై పిడుగు పడి రోడ్డుకు అడ్డంగా పడిందని సమాచారం అధికారులకు ఇచ్చినప్పటికి నేటికి తొలగించలేదని అన్నారు. విద్యుత్ తీగలతో కరెంటు ఉందో లేదో తెలియని దగ్గరలో హోటల్ ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి స్తంభాన్ని తొలగించాలని కోరారు.



# ప్రజల కష్టాలు చూస్తూ ఊరుకోలేను

## - నీటి సమస్యలపై చైర్మన్ అబ్దుల్ గఫార్ సత్వర చర్య

**కనిగిరి, మే26, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పాత సాయిబాబా గుడి ప్రాంతంలోని తాగునీటి సమస్యపై మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సోమవారం తక్షణ చర్యలు చేపట్టారు. రెండు నెలలుగా బోరు నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఫిర్యాదు చేయగా, చైర్మన్ ఆ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. చైర్మన్ స్పందిస్తూ ప్రజల కష్టాలు చేస్తూ ఊరుకోలేను. వెంటనే బోరు మరమ్మత్తులు చేపట్టి, రెండు రోజుల్లోగా తాగునీరు అందుబాటులోకి రావాలంటూ అధికారులకు ఆదేశాలు ఇచ్చాను అని తెలిపారు. నీటి సమస్యలపై నిష్క్రియత వద్దని, మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యం, ఇటువంటి సమస్యలు ఉన్న చోట్ల సిబ్బంది వెంటనే స్పందించాలని గఫార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ షరీపుద్దిన్, వార్డు ఇన్‌ఛార్జి లావణ్య, లైన్‌మాన్ వలి పాల్గొన్నారు. చైర్మన్ తక్షణ స్పందనపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - కనిగిరి టీడీపీ నాయకుల పిలుపు

**కనిగిరి, మే26, ప్రభాతవార్త**

కడపలో ఈనెల 27,28,29వ తేదీల్లో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఘన విజయం చేయాలని కనిగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జ్ఞాపకార్థంగా నిర్వహించే మహానాడు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చాటి చెప్పే గొప్ప వేదిక. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యచరణ నిర్ణయించబడ్డాయి అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని నేతలు కోరారు. కనిగిరి పట్టణంతో పాటు మండలాల్లోని ప్రతి బూత్ స్థాయిలో నాయకులు సన్నద్ధత చూపాలని, కార్యకర్తలు సామూహికంగా కడప మహానాడుకు బయలుదేరేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన నారా లోకేష్ వంటి ప్రముఖులు నేతృత్వంలో జరగనున్న ఈ మహానాడు, రాష్ట్ర రాజకీయ దిశను నిర్ణయించేంత ప్రభావవంతమైనదిగా మారుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# తెలుగుదేశం మహానాడు విజయవంతం చేయండి

## - డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి పిలుపు

**కనిగిరి, మే26, ప్రభాతవార్త**



కడపలో మే 27నుంచి 29 వరకు జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదంగా మార్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు జ్ఞాపకార్థంగా నిర్వహించే మహానాడు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చాటిచెప్పే గొప్ప వేదికగా నిలుస్తుంది. పార్టీ భవిష్యత్తు కార్యాచరణలు ఇందులో నిర్ణయించబడతాయని తెలిపారు. ప్రకాశం జిల్లాలోని ప్రతి మండలంలో, బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు పూర్తి సన్నద్ధతతో పాల్గొనాలని కోరారు. కడప మహానాడుకు సామూహికంగా తరలిరావాలని సూచించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన నారా లోకేష్ నేతృత్వంలో జరిగే ఈ మహానాడు రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశకంగా నిలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కనిగిరి స్నేహహస్తం ఆధ్వర్యంలో భోజనం వసతి

**కనిగిరి, మే26, ప్రభాతవార్త**



సోమవారం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వారి బంధువులకు, యాచకులకు, మతిస్థిమితం లేని వారికి స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భోజనవసతి కల్పించారు. స్నేహహస్తం అధ్యక్షుడు సుధీర్‌బాబు మాట్లాడుతూ వారంలోరెండు రోజులు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణీ మహిళలకు, పేదలకు మా వంతు సహకారం అందిస్తామని, పేదల ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందనిఅటువంటి సేవాకార్యక్రమాలు ఎల్లప్పుడూ మా స్నేహహస్తం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,స్నేహహస్తం సభ్యులు కాశీపీరా,బేబీ రాజ్, కాశీం,గౌస్, మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు విజయవంతానికి కనిగిరి టీడీపీ శ్రేణులు సిద్ధం

## - శావల దేవదత్ నేతృత్వంలో సమీక్షా సమావేశం

**కనిగిరి, మే26, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మహానాడు మహా పండుగ. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహాసభలను ఘనంగా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో కనిగిరి నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు భారీగా తరలివెళ్లేలా జనసమీకరణ, ప్రయాణ సౌకర్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్, నియోజకవర్గ జనసమీకరణ పరిశీలకులు శావల దేవదత్ నేతృత్వం వహించారు. మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, రావమల్ల శ్రీనివాసరెడ్డి, వెంగయ్య, ఎస్టీఆర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, దాసరి మల్లిఖార్జున, గుంటుపల్లి శ్రీనివాసులు, ఎస్సీ మాలకొండయ్య, నరసింహులు, ప్రభాకర్ చౌదరి, బ్రహ్మంగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కనిగిరి నుంచి భారీగా కార్యకర్తలను మహానాడుకు తరలించేందుకు రవాణా, వసతి ఏర్పాట్లపై నాయకులు సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన కార్యచరణకు రూపకల్పన చేశారు. మహానాడు జయప్రదం కావాల్సిందే అన్నదే అందరిలో ఉన్న ఏకగ్రీవ సంకల్పంగా కనిపించింది.

# పొగాకు రైతులకు నష్టం జరగనివ్వం

## - కంపెనీల యాజమాన్యాలను ఒప్పించి కొనుగోలు చేయిస్తాం

## - మార్కాపురం ఎమ్మెల్యే కందుల

**కొనకనమిట్ల, మే26, ప్రభాతవార్త**



పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లభించేలా పొగాకు కంపెనీల యాజమాన్యాలను ఒప్పించి ప్రభుత్వం కొనుగోలు చేయిస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పొదిలిలో జరిగిన మీడియా సమావేశం లో పాల్గొని మాట్లాడారు. వైఎస్ జగన్ పర్యటనను ఖరారు కావడంతో ప్రభుత్వం దిగి వచ్చిందని వారి ఛానల్లో చెపుతున్నారన్నారు. ఇప్పుడు ఎవ్వరు చుచ్చుపోసుకుంటున్నారో ప్రజలు చూస్తున్నారని, ఎంత మంది చిప్పకూడు తింటున్నారో ప్రజలకు తెలుసన్నారు. మధ్యాహ్నం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి పొదిలి పర్యటనకు మాజీ సీఎం జగన్ వస్తున్నారని ఒక సంవత్సరానికే తట్టుకోలేక పోతే ఇక 10 ఏళ్లు మా ప్రభుత్వం ఉంటే గుండెలు ఆగిపోయేలా ఉన్నాయని విమర్శించారు. మద్యం స్కాంతో పాటు, బియ్యం స్కామ్ అన్ని బయటకు వస్తాయన్నారు. రైతులు ఎంత పండించారో చివరి క్వింటా వరకు కొనుగోలు చేయిస్తామని లోగ్రేడ్ కొనుగోలు సాగుతుందన్నారు. గత ప్రభుత్వ ప్రతినిధుల దెబ్బతికి కంపెనీలు దేశం విడిచిపారిపోయాన్నారు. పొదిలి పొగాకు బోర్డు పరిధిలో 11 మిలియన్ల పండిచాల్సి ఉండగా 18 మిలియన్ల పంట పండించటం జరిగిందని గుర్తు చేశారు. రైతులు అధైర్య పడొద్దని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత


**దర్శి, మే26, ప్రభాతవార్త**





మే నెల 5వ తేదీన ముండ్లమూరు మెగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ముండ్లమూరులోని ప్రభుత్వ హైస్కూల్ నందు టోర్నమెంట్ ప్రారంబించడం జరిగింది. దాదాపు 60 జట్టులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనగా వాటిల్లో ఫైనల్ సెమిస్కో నాయుడుపాలెం జట్టు చేగువేరా టీం అండ్ రమణాలపాలెం పోటీపడ్డాయి. వాటిలో రౌండ్ విజయం సాధించింది. తరువాత సెమీ ఫైనల్ మ్యాచ్ చేగువేరా టీం ఫ్రోం నాయుడుపాలెం రోడ్డు మధ్య జరిగింది. సెమీ ఫైనల్ మ్యాచ్ రమణాలవారిపాలెం నాయుడుపాలెం మధ్య జరిగింది. బ్యాటింగ్ తీసుకుంది. 10 ఓవర్ల మిగిసేసరికి 87 పరుగులు చేశారు. రమణాలవారిపాలెం టీం వారు 88 పరుగులు చేసి క్రమంలో రెండు బాలు మిగిలి ఉండగానే 88 పరుగులు చేసి విజయవం సాధించారు. ఫైనల్‌గా రుణాలు రమణాలవారిపాలెం టీం ఫైనల్‌కి వెళ్లింది. ఫైనల్‌లో ముండ్లమూరు మెగా యూత్ ఫ్రెండ్స్ టీం రమణాలవారిపాలెం మధ్య మ్యాచ్ జరిగింది. రమణాలవారిపాలెం టాస్క్ స్కిల్స్ బ్యాటింగ్ తీసుకుంది. 10 ఓవర్ల ముగిసిన సమయానికి 83 పరుగులు చేశారు. మొత్తం పెర్ఫార్మ్ చేసిన కత్తిబాబుని మేన్ఆఫ్ ది సీరిస్ ఎన్నుకున్నారు. అలాగే టోర్నమెంట్లో మొదటి బహుమతిగా బేతపూడి రామారావు దుర్గ ప్రసాద్ సంయుక్తం 25 2016లో బహుకరించారు. ద్వితీయ బహుమతిగా మాజీ సర్పంచ్ అయినటువంటి మేదరమెట్ల వెంకటరావు అచ్చయ్యలు సంయుక్తంగా 15000 లు బహుకరించారు. తృతీయ బహుమతిగా ఆనం నాగేశ్వరరావు 10016లో బహుకరించారు. ఈ టోర్నమెంట్ అనేక మంది స్పాన్సర్స్ ఉన్నారు. మైక్ సెట్ స్పాన్సర్ చేసినటువంటి తాతపూడి పెదరాశి, టీడీపీ నాయకులు అలాగే ప్రతి మ్యాచ్ కలదు. స్పాన్సర్ చేసినటువంటి వారు తాతపూడి ప్రవీణ్ ప్రతి మ్యాచ్ బాలు స్పాన్సర్ చేసినటువంటి ఆ మేదరమెట్ల వీరనారాయణ. అలాగే టోర్నమెంట్ మొత్తం జరగడానికి 102 చైర్స్ బల్లాలు స్పాన్సర్ చేసినటువంటి వీరపనేని శ్రీను అలాగే మ్యాచ్‌కి వాటర్ స్పాన్సర్ చేసినటువంటి వారు తాతపూడి శాలెం రాజు అలాగే మ్యాన్ ఆఫ్ ది సీరిస్‌కి బ్యాడ్ టు బహుకరించినటువంటి వారు గంధం జాకబ్ అలాగే కమిటీ టీంకి టీషర్ట్స్ క్యాన్సర్ చేసినటువంటి వారు కుమ్మిత పారారెడ్డి. ఫస్ట్ మ్యాచ్ సుంకరవారిపాలెం 97/8 చక్రాయపాలెం 65/4 విన్ బై సుంకరవారిపాలెం, ముత్తరాజువారిపాలెం 88/7 హర్షిణి కాలేజీ టీమ్ 58/10 విన్ బై ముత్తరాజువారిపల్లె, అద్దంకి స్కూల్ టీమ్ 110/9 తమ్ములూరు, 58/7 విన్ బై అద్దంకి స్కూల్ టీమ్, పూరిమెట్ల 80/7 ముండ్లమూరు 81/4 విన్ బై ముండ్లమూరు కమిటీ గంధం జాకోబ్ గండి జాన్ పాల్ కత్తిబాబు, ఈ కార్యక్రమంలో నాయకులు, ముండ్లమూరు యూత్ తదితరులు పాల్గొన్నారు.

# కడపకు తరలిన దర్శి పసుపు సైన్యం



**దర్శి, మే26, ప్రభాతవార్త**

దర్శిలోని గడియారస్తంబం దగ్గర వద్ద గల దారం సుబ్బారావు ఆఫీసు నందు దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ టీడీపీ శ్రేణులతో మహానాడుకు ప్రతి ఒక్కరూ రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ నాగవేణి-సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, క్లస్టర్ టీడీపీ నాయకులు కిలారి కొండయ్య, బడే, వెనుబాటు, తెల్లయ్య, నియోజకవర్గంలోని వివిధ హోదాలో ఉన్న ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## పొగాకు రైతులు కోసం జగనన్న చేపట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - వైసీపీ మండల అధ్యక్షులు చింత శ్రీనివాసులురెడ్డి

### - వైసీపీ జిల్లా కార్యదర్శి సూదిదేవర అంజయ్య, రైతుల విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు బంక నాగిరెడ్డి, వైసీపీనాయకులు మేడగం రమణారెడ్డి

**ముండ్లమూరు, మే26, ప్రభాతవార్త**



ఈనెల 28వ తేదీన ఆకు రైతులో పడుతున్న బాధలు మీద కష్టాలు మీద ఇబ్బందులు మీద మన ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన కార్యక్రమాన్ని పొగాకు రైతులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వైసీపీ మండల అధ్యక్షులు చింతా శ్రీనివాసులురెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి సూదిదేవర అంజయ్య, రైతు విభాగం దర్శి నియోజకవర్గ అధ్యక్షుడు బంక నాగిరెడ్డిలు, మేడగం రమణారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ముండ్లమూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 28వ తేదీన వైఎస్ జగన్ అన్న పొగాకు రైతులు కోసం పొదిలి వస్తున్నారని దర్శి ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పొగాకు రైతులు వైసీపీ కార్యకర్తలు పాల్గొని జగనన్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు పండుగల వ్యవసాయం చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి వచ్చిందని రైతులకు మేలు చేసేందుకు జగనన్న ఈ కార్యక్రమం తలపెట్టారని గతంలో ఏ పంట చూసుకున్న గిట్టుబాటు ధర కల్పించారని ఒక వేళ గిట్టుబాటు ధర లేక పోతే మార్క్‌ఫైట్‌ని రంగంలోకి దించి పండి కేటాయించి పంటలు కొనుగోలు కేంద్రాలని ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ రోజు ఏ పంట వేసినా రైతులకి లాబాలు రావడం లేదన్నారు. గతంలో రైతులు వేసిన పంటని నమోదు చేసి ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రైతులకు ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, గత రెండు సంవత్సరాల నుండి పొగాకు వేస్తుంటే 10 ఎదురుచూస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# 31న శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో ధ్వజ ప్రతిష్ట మహోత్సవం

**రాచర్ల, మే 26 ,ప్రభాతవార్త**





మండలంలోని యడవల్లి గ్రామంలో ఈ నెల 31వ తేదీ శనివారం ఉదయం 8 గంటల 12నిమిషాలకు శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో స్వామివారి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29వ తేదీ గురువారం అంకురార్పణ, 30వ తేదీ శుక్రవారం మంగళ హారతి, 31వ తేదీ శనివారం ధ్వజారోహణం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం, తదితర కార్యక్రమాలు జరుగుతాయని వారు అన్నారు. పూజ కార్యక్రమాలు కందనూరి పార్థసారధి, హరీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధ్వజప్రతిష్ట మహోత్సవం సందర్భంగా 31వ తేదీ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందని భక్తులను ఆహ్లాదపరిచేందుకు కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

**దర్శి, మే26, ప్రభాతవార్త**





దర్శిలోని పోలేరమ్మ తల్లి దేవస్థానంలో సోమవారం తిరునాళ్ల మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్లు సమర్పించారు.

# పాఠశాలల ఆయా వర్కర్ల నూతన కార్యవర్గం ఏర్పాటు

**కొనకనమిట్ల, మే26, ప్రభాతవార్త**

కొనకనమిట్ల మండల ప్రభుత్వ పాఠశాలల ఆయా వర్కర్ల యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటయింది. కార్యదర్శిగా మెలకా రాజేశ్వరి అధ్యక్షులుగా తాళ్లూరి సునంద, ఉపాధ్యక్షులుగా పెరికే మరియకుమారి, కోశాధికారిగా గడ్డం లక్ష్మీ కాంతం సభ్యులు గాయం బాడి సుబ్బులు, పప్పూరి లక్ష్మీ, బూదాల ఎలిజెబెత్‌లు ఎన్నికయ్యారు.వీరితో పాటు గౌరవ అధ్యక్షులుగా యంబాడి పుల్లమ్మ, కే.కోటేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఎస్‌డీ యాసిన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జీపీ రామారావులు పాల్గొన్నారు. ఏపీ రైతు సంఘం నాయకులు కొండయ్యలు పాల్గొన్నారు.

# నేడు తాళ్లూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తాళ్లూరు, మే26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో తాళ్లూరులో విద్యుత్ 33 కేవీ టవర్స్‌కు కొత్త లైన్‌లు ఏర్పాటు చేసే పనులు జరుగుతుండటంతో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఇన్‌ఛార్జీ ఏఈ ఇమ్మానియేలు బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి తగిన జాగ్రత్తలు పాటించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు.

# పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

## - వృధా అవుతున్న విద్యుత్

**కొనకనమిట్ల, మే26, ప్రభాతవార్త**

మండంలోని పలు గ్రామంలలో వీధి దీపాలు రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్ వృధా అవ్వటమే కాకుండా బల్బులు కాలిపోతున్నాయని ప్రజలు అంటున్నారు. మండల కేంద్రం కొనకనమిట్ల ఎస్సీ కాలనీల్లో ఎదురాళ్లపాడు, కాట్రగుంటతో పాటు పలు గ్రామాలలో వీధి దీపాలు పగటిపూట యధేచ్ఛగా వెలుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఫీజు బాక్కసలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి, పగలు వెలగటం వల్ల బల్బులు తరచుగా కాలిపోతున్నాయంటున్నారు. ఒక వైపు విద్యుత్ వృధా అవుతుందంటున్నారు. ఇప్పటికై పగటి వేళల్లో వీధి దీపాలు వెలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించండి

## - తహశీల్దార్ ఎస్.నారాయణరెడ్డి

**మద్దిపాడు, మే26, ప్రభాతవార్త**



రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని తహశీల్దార్ ఎస్.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తహశీల్దారన కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ ఎస్.నారాయణరెడ్డి మాట్లాడుతూ జూన్ నెల నుంచి రేషన్ డీలర్లు నేరుగా లబ్దిదారులకు రేషన్ అందించాలని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వే తేదీ లోపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 8 గంటల వరకు షాపుల వద్దనే లబ్దిదారులకు రేషన్ అందించాలన్నారు. మధ్యాహ్న సమయం 12గంటల నుండి సాయంత్రం 4గంటల వికలాంగులకు వృద్దులకు రేషన్‌ను ఇంటి వద్దకే సరఫరా చేయాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి డీలరు స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని బోర్డులు ఏర్పాటు చేసి నిల్వ సరుకు నమోదు చేయాలని దానితో పాటు వాటితో పాటు డీఎస్ఓ తహశీల్దార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీల నెంబర్లను ప్రదర్శించాలన్నారు. తూకం రాళ్లు లేని వారు, తూనికలు కొలతలు శాఖల వారి ద్వారా రాళ్లు తీసుకుని వాటని సర్టిపై చేయించుకోవాలన్నారు. ఒకటో తేదీ నుండి జిల్లా స్థాయి అధికారులు ప్రతి డీలన్ షాపుపై తనిఖీలకు వచ్చే అవకాశం ఉందని, డీలర్లు ఇటువంటి అవకతవలకు పాల్పడ్డ వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రంగా ఉంచుకోవాలని జూన్ ఒకటో తేదీన పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధుల ద్వారా రేషన్ సరఫరా చేయాలని తెలిపారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వంశీ మాట్లాడుతూ మండలంలోని డీలర్లంతా కలిసికట్టుగా పని చేసే అధికారులకు మండలంలోని డీలర్లంతా కలిసికట్టుగా పని చేసే అధికారులకు మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ఇసుక డంప్‌కు అనుమతి ఒక చోట... ఇసుక అక్రమ వ్యాపారం మరో చోట..!

## - పెద్దదోర్నాలలో మూడు పువ్వులు ఆరు కాయలుగా ఇసుక అక్రమ వ్యాపారం

**పెద్దదోర్నాల, మే26 ప్రభాతవార్త**

ఇసుక సరఫరాకు సంబంధించిన అనుమతి ఒక చోట ఉండగా వేరే ప్రాంతంలో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుంది. ఇసుక అక్రమ వ్యాపారం పెద్దదోర్నాల్లో జోరుగా జరుగుతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారు. దీంతో ఇసుక గిరాకిని బట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. అధికారుల మౌనం, నియంత్రణ లేమీ వెరసి ఇసుక వ్యాపారం ఊపు అందుకుంది. యర్రగొండపాలెం నియోజకవర్గంలో దూపాడు, కుంట, ప్రాంతాలలోనే ఇసుక డిపోలు ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అనుమతి మంజూరు లభించింది. మైన్స్ అండ్ బయాలజీ శాఖ అధికారులు ఎక్కడ ఇసుక డిపోలకు అనుమతిచ్చారో అక్కడ నుండే ఇసుక అమ్మకాలు చేయాలి, నిల్వలు ఉంచాలి. ఇసుక నిల్వలు కూడా అనుమతి ఉన్న ప్రదేశంలోనే ఉండాలి. అయితే దోర్నాలలో ఇసుక నిల్వలు చేసేందుకు అనుమతులు లేకపోయినప్పటికి స్థానిక ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇసుక నిల్వలు ఉంచారు. కర్నూలు - గుంటూరు రోడ్డు నేషనల్ హైవే పక్కన ఇసుక డంపు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు.





**వివరణ :**

ఈ విషయమై మార్కాపురం మైనింగ్ అండ్ జియాలజి అసిస్టెంట్ డైరక్టర్‌ను వివరణ కోరగా దోర్నాలలో ఇసుక డంపు చేయుటకు తాము అనుమతి ఇవ్వలేదని, విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. యర్రగొండపాలెం సంబంధించి దూపాడు, కుంట ప్రాంతంలోనే అనుమతి ఉందని, దోర్నాలకు ఇసుక నిల్వలు చేసే అనుమతి లేదని వివరించారు. స్థానిక మండల తహశీల్దార్ కిన్నెర శాంతిని వివరణ కోరగా ఇసుక అనుమతులు తమకు సంబంధం లేదని, మైనింగ్ శాఖకు సంబంధమని వివరించారు.



27-5Pg5.qxd:27-5Pg5.qxd 01/01/01 9:54 AM Page 1



# యూనస్‌ను దించేందుకు ఆర్మీచీఫ్ కసరత్తు

## మరింత సంక్షోభంలోకి బంగ్లాదేశ్




**ఢాకా, మే 26:** బంగ్లాదేశ్ రాజకీయ వాతావరణం మళ్లీ ఉద్రిక్తతగా మారేలా సంకేతాలు కనిపిస్తున్నాయి. సైనిక చీఫ్ వాకర్ ఉజ్ జమాన్, తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్‌ను అధికారంలో నుంచి తొలగించేందుకు ప్లాన్స్ చేస్తున్నారని ప్రముఖ నిఘా వర్గాలు వెల్లడించాయి. జమాన్ ఈ ప్రయత్నాన్ని సైనిక స్థాయిలోనే కాదు, రాజకీయంగానూ శ్రమిస్తున్నట్టు సమాచారం. ఇటీవల ప్రభుత్వ ఉన్నతాధికారుల సమావేశాల్లో పాల్గొంటూ సైన్యం తమ ఉనికిని, ఉద్దేశాన్ని ప్రజలకు తెలిపిందని నిపుణులు అంచనా వేస్తున్నారు. జమాన్ ఎన్నికలు జూన్‌లో నిర్వహించాలన్న యూనస్ ఆలోచనకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన, బంగ్లాదేశ్ రాజ్యాంగంలో ఉన్న అస్పష్టతలను వాడుకొని యూనస్ అధికారాన్ని సవాలు చేయాలని భావి స్తున్నట్టు తెలుస్తోంది. రాజ్యాంగం ప్రకారం, ప్రభుత్వం రద్దైన 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వ హించాలి. కానీ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి చట్టపరంగా సరైన ఆధారంలేదని నిఘా వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి. దేశ రాజకీయాలను పునరుద్ధరించేం దుకు జమాన్ కీలక ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ప్రత్యేకంగా, షేక్ హసీనా, ఖలీదా జియా నేతృత్వంలోని ప్రధాన రాజకీయపార్టీలను కలిపి ఎన్నికల్లో పోటీ చేయించేదిశగా ఆయన ఆలోచన చేస్తున్నారని వర్గాలు చెబుతున్నాయి. అయితే, యూనస్‌ను అధికారంలో నుంచి తప్పించడంలో జమాన్ విఫలమైతే, పరిస్థితిని తాత్కాలికంగా తన ఆధీనంలోకి తీసుకొని దేశం రాజకీయంగా స్థిరంగా ఉండేలా చూస్తారని సమాచారం.

**అత్యవసర పరిస్థితి దిశగా సైన్యం పావులు కదుపుతోందా?:** ఎన్నికల ప్రక్రియలో జాప్యం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమవుతుందని భావిస్తున్న సైన్యం, అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్‌ను అత్యవసర పరిస్థితిని ప్రకటించమని ఒత్తిడి చేస్తున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అలాంటి సందర్భంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయమని కోరే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 58 ప్రకారం, అవసరమైతే అధ్యక్షుడు తక్షణ అధికారాలు చేపట్టే అధికారం పొందుతారు. ఇదే అధికారం ద్వారా యూనస్‌ను అధికారానికి దూరం చేయాలని సైన్యం భావిస్తున్నట్టు సమాచారం. 2007 తరహాలో మళ్లీ రాజ్యాంగ అస్పష్టత వస్తోందని ఇది కొత్త పరిణామం కాదని నిఘా వర్గాలు గుర్తు చేస్తున్నాయి. 2007లో కూడా బంగ్లాదేశ్‌లో సైనిక మద్దతుతో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటిలాగే ఇప్పుడు కూడా అదే స్క్రిప్ట్ తిరిగి నడుస్తున్నట్టు తెలుస్తోంది. జమాన్ – యూనస్ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు, విదేశీ జోక్యం, రఖైన్ కారిడార్ ప్రతిపాదనలు, దేశ భద్రతకు ముప్పుగా మారతాయన్న ఉద్దేశంతో తాము జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్టు సమాచారం. జమాన్ ఇప్పటికే నావికాదళం, వైమానిక దళాల అధిపతుల మద్దతు పొందారు. ఇప్పుడు ప్రజల మద్దతు కూడా తనవైపుగా తిప్పేందుకు యత్నిస్తున్నారు.

# యుద్ధోన్మాదంతో పుతిన్

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఆగ్రహం



**వాషింగ్టన్, మే 26:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణకు సంబంధించి ఒకవైపు చర్చలు జరగుతున్న వేళ పుతిన్ సైన్యం అతిపెద్ద వైమానిక దాడులు చేయడంపై మండిపడ్డారు. పుతిన్ పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని తన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ నాకు చాలా కాలంగా తెలుసు. ఆయనతో ఎప్పుడూ నాకు మంచి సంబం ధాలే ఉన్నాయి. కానీ ఆయనకు ఏదో జరిగింది. పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఎటువంటి కారణం లేకుండానే ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారు. అనవసరంగా చాలా మందిని చంపేస్తున్నారు. పుతిన్ ఉక్రెయిన్‌లో కొంత భూభాగాన్ని కాదు, ఆదేశం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఆయన దృష్టిలో అది సరైనదే కావొచ్చు. కానీ, ఇది రష్యా పతనానికే దారితీస్తుందని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీరును కూడా ట్రంప్ విమర్శించారు. జెలెన్‌స్కీ మాట్లాడే విధానం కూడా ఆ దేశానికి ఏమాత్రం మేలు చేయదని అన్నారు. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతి మాటా సమస్యలు సృష్టిస్తోందని చెప్పారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇకనైనా ఆపాలని పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం తాను అమెరికా అధ్యక్షుడిగా ఉండి ఉంటే, ఈ యుద్ధం మొదలయ్యేదే కాదని పునరుద్ఘాటించారు. అసమర్థత, ద్వేషంతో మొదలైన ఈ ఉద్రిక్తతలను ఆపేందుకు ప్రయత్నిస్తున్నామని డొనాల్డ్ ట్రంప్ రాసుకొచ్చారు. ఉక్రెయిన్‌పై రష్యా ఆదివారం భీకర దాడులు చేసింది. రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా సైన్యం 367డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికా రులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో 12 మంది మృతి చెందగా, చాలా మంది గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలు స్తోంది. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ, అమెరికా మౌనంగా ఉంటే అది పుతిన్ ను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని విమర్శించారు.

# సిందూర్ దాడుల తర్వాతనే పాక్‌కు సమాచారం ఇచ్చాం

## కాంగ్రెస్ ఆరోపణలు తప్పపట్టిన విదేశాంగమంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ,మే 26:** ఆపరేషన్ సిందూర్ దాడులు గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను కేంద్రప్రభుత్వం ఖండించింది. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడింది. ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు సమాచారం అందించామని తెలిపింది. ఈ మేరకు విదేశాంగశాఖకు చెందిన కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశం సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టతనిచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు సమాచారం అందించాం. ఎంపీల బృందాలు ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో పర్యటిస్తున్నాయి. అందుకే దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలని జైశంకర్ అభ్యర్థించారు. ఆపరేషన్ సిందూర్ పాక్ దళాల విశ్వసనీయత, నైతికతను దెబ్బతీసిందని జైశంకర్ చెప్పారు. ఉగ్రవాదంపై భారత వైఖరిని మూడు దేశాల తప్ప మిగిలిన దేశాలు విమర్శించలేదని ఆయన పేర్కొన్నారు. భార త్ తీసుకున్న నిర్ణ యాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసిం చాయని వెల్లడించారు. ఉగ్రస్థావ రాలపై ఆపరేషన్ కంటే ముందే పాక్ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రచారం చేయడం వాస్తవాలను వక్రీక రించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. అయితే పాకిస్థాన్ సమాచారం విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌కు ముందు గానే ఆపరేషన్ విషయం చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశంలో జైశంకర్ స్పందించినట్లు ఉన్నారు. దాడుల తర్వాతే డిజిఎంఒ స్థాయిలో పాక్ సంప్రదింపులు జరిపిందని జైశంకర్ చెప్పారు.

# 8 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు



**న్యూఢిల్లీ,మే 26:** రాజ్యసభలోని ఎనిమిది స్థానాలకుగాను ఎన్నికల సంఘం ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించనున్నది. తమిళనాడు, అస్సాం రాష్ట్రాల్లో ఉన్న ఎనిమిది స్థానాలకు జూన్ 19న ఎన్నికలు నిర్వహించి అదేరోజు ఫలితాలుకూడా ప్రకటిస్తుంది. రాష్ట్రాల శాసనసభ, మండళనుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సభ్యుల కాలపరిమితి జూన్, జులైల్లోనే ముగుస్తోంది. అందువల్లనే ఈ రెండురాష్ట్రాల్లో రిటైర్ అవుతున్నవారిస్థానంలో మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తోంది. అస్సాంలో రెండు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. మిషన్ రంజన్‌దాస్, బీరేంద్ర ప్రసాద్ బైశ్యలు రిటైర్ అవుతున్నారు. జూన్14వ తేదీ వారు రిటైర్ అవుతున్నారు. ఇక తమిళనాడులో అయితే ఆరుగురు రాజ్యసభ సభ్యులు రిటైర్ అవుతున్నారు. వచ్చేనెల 24వ తేదీవరకూ వారికి పదవీకాలం ఉంటుంది. వారఅన్బుమణిరామ్‌దాస్, ఎం షన్ముగం, ఎన్ చంద్రశేగరన్, ఎం మహ్మద్ అబ్దుల్లా, పి విల్సన్, వైకోలు ఉన్నారు. వచ్చేనెల 2వ తేదీ నోటిషికేషన్ జారీ అవుతుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ జూన్‌తొమ్మిదిగా నిర్ణయించారు. జూన్ పదవ తేదీ పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు జూన్12వ తేదీగా నిర్ణయించారు. కమిషన్ ఈ ఎ న్నికల్లో వయొలెట్ రంగు స్కెచ్‌పెన్నులను మాత్రమే వినియోగిస్తోంది. బ్యాలట్‌పత్రాలపై మార్కింగ్‌నకు ఈ రంగు పెన్నులు మాత్రమే వినియోగించేందుకు అనుమతించింది. ఎన్నిక సజావుగా సాగేందుకు పరిశీలకులను నియమిస్తున్నామని, అదనంగా కొవిడ్19 మార్గదర్శకాలు కూడా పాటించాలని ఆదేశించింది. పోలింగ్‌ముగిసిన వెంటనే లెక్కింపును ప్రారంభిస్తారు. జూన్ 23నాటికల్లా మొత్తం ఎన్నికల ప్రనరకియ ముగుస్తుందని ఇసి తెలిపింది. అలాగే ఇదే జూన్ 19వ తేదీ ఎన్నికల సంఘం ఐదు శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా నిర్వహిస్తోంది.

# పాకిస్థాన్‌లో జ్యోతికి విఐపి భద్రత

## ఎకె47తో ఆరుగురు సెక్యూరిటీ



**న్యూఢిల్లీ, మే 26:** దేశ రహస్యాలను పవిత్ర యాత్రాస్థలాల వివరాలను శతృదేశానికి చేరవేసిందన్న అభియోగాలపై ఎన్‌ఐఎ అరెస్టుచేసిన హర్యానా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ పర్యటనలో ఆమెకు అడుగడుగునా ఎకె47తో కూడిన భద్రతను కల్పించారు. కనీసం ఆరుగురు సాయుధ సిబ్బంది ఆమెకు భద్రతగా వెళ్లారు. లాహోర్‌లోని అనార్కలి బజార్‌లో ఆమె పర్యటించిన దృశ్యాలు ఆమె ఫోన్‌లనుంచే వైరల్ అయ్యాయి. అదే సమయంలో ఒక స్కాటిష్ యూట్యూబర్‌కూడా పాక్‌లో పర్యటిస్తు ఆమెకు ఎందుకంత సెక్యూరిటీ ఇచ్చారని ఆశ్చర్యపోయినట్లు తేలింది. కాల్లమ్ అబ్రాడ్ పేరిట నిర్వహిస్తున్న యూట్యూబ్ నిర్వాహకుడు కాల్లమ్ మిల్ గత మార్చిలో పాకిస్తాన్‌లోపర్యటించాడు. లాహోర్‌లోని అనార్కలి బజార్‌పర్యటనలో అనేకమంది సాయుధ సిబ్బంది జాకెట్లు ధరించి మరీ అక్కడ తిరుగుతుండటం చూసాడు. వారిమధ్యనుంచే జ్యోతి మల్హోత్రా విడియో షూట్‌చేయడం కూడా చూసాడు. తనను తాను జ్యోతితో పరిచయం చేసుకున్న కాల్లమ్‌ను ఎన్నిసార్లు వచ్చారని అడిగితే ఐదుసార్లు వచ్చానని చెప్పాడు. మీరు ఇండియాకు వచ్చినపుడు నేను కూడా పరిచయం చేస్తానని, పాకిస్తాన్ ఆతిథ్యం ఎలా ఉందని కాల్లమ్‌ప్రశ్నిస్తే జ్యోతి చాలా గొప్పగా ఉందని బదులిచ్చిందని చెప్పాడు. ఆమెకోసమే ఈ సెక్యూరిటీ ఉందని అప్పుడు కాల్లం గుర్తించాడు. ఆమెచుట్టూ ఆరుగురు ఎకె47 తుపాకులతో ఉన్నారన్నారు. మరికొందరు పర్యాటకులుగా ఉన్నారని వారుకూడా జ్యోతి మల్హోత్రతో ఉన్నారన్నారు. అయితే సాయుధులు యూనిఫామ్‌లో లేరని సాదా దుస్తుల్లోనే కనిపించినట్లుస్కాటిష్ యూట్యూబర్ తెలిపాడు. ఆమెకు ఎందుకంత బందోబస్తు ఇచ్చారు. ఇంటెలిజెన్స్‌లోని అత్యున్నతస్థాయి అధికా రులతోకూడా ఆమెకు పరిచయాలు న్నాయని స్కాటిష్ యూట్యూబర్ తన విడియోలో తెలిపాడు. అంతేకాకుండా భారత్‌కు వచ్చినతర్వాత జ్యోతిని అరెస్టుచేసిన ఎన్ఐఎ, పోలీసులు దర్యాప్తులో తేలింది. జ్యోతివద్దనుంచి మొత్తం ఆమె వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటినీ స్వాధీనంచేసుకున్నట్లు తేలింది. పాకిస్తాన్‌లో మాత్రం జ్యోటికి విఐపి ట్రీట్‌మెంట్ లభించిందని స్కాటిష్ యూట్యూబర్ విడియోద్వారా తేలింది.




# పాకిస్థాన్‌కు రహస్యాలు లీక్ చేస్తున్న సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్!

**న్యూఢిల్లీ, మే 26:** సిఆర్‌పిఎఫ్‌కు చెందిన సిబ్బంది ఒకరు పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో మమేకం అయి భారత్ కీలక సమాచారాలు, రహస్యాలను చేరవేస్తున్నట్లు రూఢికావడంతో ఎన్‌ఐఎ అరెస్టు చేసింది. మోతిరామ్ జాట్ అనే ఈవ్యక్తి సిఆర్‌పిఎఫ్‌లో పనిచేస్తున్నాడు. రహస్యసమాచారాన్ని, జాతీయభద్రతకు సంబంధించిన కీలక డేటాను పాకిస్తానీ ఇంటెలిజెన్స్ అధికారులకు చేరవేస్తున్నట్లు తేలింది. 2023నుంచి మోతిరామ్ ఈ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నట్లు ఎన్‌ఐఎ గుర్తించింది. అంతేకాకుండా వివిధ ఛానెళ్లనుంచి పిఐఒలు మోతిరామ్‌కు సొమ్ములు కూడా పంపిస్తున్నట్లు ఎన్‌ఐఎ ఆరాతీసింది. ఢిల్లీలో అరెస్టుచేసిన మోతీరామ్‌ను ప్రస్తుతం ఇంటరాగేషన్ చేస్తున్నారు. వచ్చే జూన్ ఆరవ తేదీవరకూ ఆయన ఎన్‌ఐఎ కస్టడీలో ఉండాలని స్పెషల్‌కోర్టు ఆదేశించింది. సిఆర్‌పిఎఫ్ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనచేస్తూ మోతీరామ్‌ను సర్వీసునుంచి డిస్మిస్‌చేస్తున్నట్లు ప్రకటించింది. జాట్ సోషల్‌మీడియా కార్యకలాపాలపై నిఘా వేసిన ఎన్‌ఐఎ ఇతర కేంద్రేజెన్సీల సాయంతో పక్కాగా సమాచారం రాబట్టింది. తదుపరి విచారణకు మోతీరామ్‌ను ఎన్‌ఐఎకు అప్పగించినట్లు తెలిపింది. దీనితోపాటుగానే ఈనెల 21వ తేదీనుంచే అమలుకు వచ్చేటట్లు ఆతడిని సిఆర్‌పిఎఫ్ సర్వీసులనుంచి డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# యశ్వంత్‌వర్మ కేసు వివరాలు ఆర్టీఐ కింద ఇవ్వలేం..!

## అర్జీదారుకు సుప్రీంకోర్టు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, మే 26:** యశ్వంత్‌వర్మ ఇంటి ఆవరణలో నోట్లకట్టల వివాదంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాలు, అంతర్గత విచారణ నివేదికలు, చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా ప్రధాని నరేంద్రమోడీకి రాసిన లేఖలు వంటివాటిని బహిర్గతం చేయాలంటూ సమాచారహక్కు చట్టం కింద దాఖలయిన పిటిషన్‌ను సుప్రీం తిరస్కరించింది. అంతేకాకుండా రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానిమోడీలకు ఇచ్చిన సమా చారం వారి స్పందనను కూడా తెలియజేయాలని అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఈ విచారణ మొత్తం గోప్యంగానే ఉంటుందని, ఆర్‌టిఐ దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటరీ ప్రతిష్టను ఉల్లంఘించినట్లవు తుందని అందుకే ఆర్టీఐకింద ఇవ్వడం సాధ్యం కాదని తెలియజేసారు. అంతకుముందు మాజీ సిజె ఖన్నా రాష్ట్రపతి, ప్రధానమంత్రులకు తన సిఫారసులను రాసారు. అలాగే త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదికను కూడా తన లేఖకు జత చేసారు. అలాగే జస్టిస్ వర్మనుంచి వచ్చిన స్పందనను కూడా ఆయన జోడించారు. ఇపుడు కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంటు పరిధిలోనే యశ్వంత్‌వర్మపై చర్యల అంశం ఉంటుందని అన్నారు. జడ్జి రాజీనామా చేయాలని చేసిన సూచనలు కూడా అమలుకు రానందున ఆయన్ను పదవీచ్యుతి చేయాల్సిం దేనని సంజీవ్‌ఖన్నా సూచించారు. ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిననివేదికలో యశ్వంత్ వర్మకు వ్యతిరేకంగా అనేక సిఫారసులున్నాయని అందువల్ల రాజీనామాచేయడమే మంచిదనిక ఊడా సూచించారు.

మొత్తం 50 మందినుంచి వాం గ్మూలాలను సేకరించారు. ఢిల్లీపోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా, ఢిల్లీ ఫైర్‌సర్వీస్ చీఫ్ వంటి ఉన్నతాధికారులనుంచి కూడా నివేదికలు కోరింది. జస్టిస్‌వర్మ అధికారిక నివాసం ల్యూటెన్ ప్రాంతంలో గత మార్చి 14వ తేదీ రాత్రి 11.35 గంటలకు జరిగిన ప్రమాదం అదుపుచేసేందుకు వెళితే అక్కడ నోట్లకట్టలు ఉన్నాయని అన్నారు. మార్చి24వ తేదీ సర్వోన్నత న్యాయస్థానం కొల్లిజియం జస్టిస్ వర్మను తన మాతృ సంస్థ అలహాబాద్ హైకోర్టుకు పంపించింది. అదేనెల 28వ తేదీ సుప్రీంకోర్టు జస్టిస్ వర్మకు ఎలాంటి కేసులు బాధ్యతలు అప్పగించవద్దని అలహాబాద్ హైకోర్టుకు సూచించింది.



# గంగూలీ సోదరుడి కుటుంబానికి తృటిలో తప్పిన ప్రాణాపాయం

**పూరి(ఒడిశా)మే 26:** క్రికెటర్ సౌరవ్ గంగూలీ ఫ్యామిలీకి తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఒడిశాలో ఆదివారం సౌరవ్ గంగూలీ సోదరుడు స్నేహాశిష్ గంగూలీ మరియు అతని భార్య అర్పితకు సముద్రంలో ప్రమాదం సంభవించింది. వారు ప్రయాణిస్తున్న స్పీడ్ బోట్ మునిగిపోవడంతో తృటిలో తప్పించుకున్నారు. పూరీలో సెలవులను ఎంజాయ్ చేస్తున్న గంగూలీ దంపతులు బీచ్‌లో వాటర్ స్పోర్ట్స్ ఆస్వాదిస్తున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. లైఫ్‌గార్డ్‌లు పర్యాటకులను రక్షించడానికి ప్రయత్నిస్తుండగా సముద్ర జలాల్లో స్పీడ్ బోట్ తలక్రిందులయింది. అధికారులు వారిని రక్షించడానికి రబ్బరు ఫ్లోట్‌లను ఉపయోగించారు. పడవలో ప్రయాణికుల సామర్థం తక్కువగా ఉండటం వల్ల పడవ తేలికగా ఉండటం వల్ల అది బోల్తా పడిందని అర్పితా గంగూలీ ఆరోపించారు. సముద్రం ఇప్పటికే చాలా అల్లకల్లోలంగా ఉంది. పడవలో 10 మంది సామర్థం ఉంది. కానీ వారు ముగ్గురు నుండి నలుగురు వ్యక్తులను మాత్రమే ఎక్కించుకున్నారు. ఆ రోజు సముద్రంలోకి వెళ్ళిన చివరి పడవ ఇదే. సముద్రంలోకి వెళ్ళడంపై మేము ఆందోళన వ్యక్తం చేసాము, కానీ ఆపరేటర్లు అంతా బాగానే ఉందని మాకు చెప్పారని శ్రీమతి గంగూలీ అన్నారు. సముద్రంలోకి వెళ్ళిన వెంటనే, ఒక పెద్ద అల పడవను ఢీకొట్టిందని ఆమె చెప్పారు. లైఫ్‌గార్డ్‌లు రాకపోతే మేము బతికేవాళ్లం కాదన్నారు. పడవలో ఎక్కువ మంది ఉంటే, బహుశా అది తిరగబడి ఉండేది కాదని ఆమె అన్నారు. పడవలను నడిపే ఆపరేటర్ల నైపుణ్యంపై మరింత పరిశీలన చేయాలని గంగూలీ పిలు పునిచ్చారు. అధికారులు ఇక్కడ ఈ క్రీడలను నిషేధించాలి. పూరి బీచ్‌లో సముద్రం చాలా అల్లకల్లోలంగా ఉంటుంది. నేను కోల్‌కతాకు తిరిగి వెళ్లిన తర్వాత, ఇక్కడ జల క్రీడలను నిలిపివేయమని కోరుతూ పోలీసు సూపరింటెండెంట్ మరియు ముఖ్యమంత్రికి లేఖ రాస్తాను అని ఆమె చెప్పారు.



# రోడ్‌షోలో మోడీపై పూలు చల్లి స్వాగతం పలికిన సోఫియా ఖురేషి కుటుంబం!

**వదోదర, మే 26:** ఆపరేషన్ సింధూర్ తర్వాత తొలిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వడోదరలో రోడ్‌షోతో పర్యటనను ప్రారంభించారు. త్రివర్ణపతాకాలతో ప్రధానికి వడోదర ప్రజలు ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ప్రధాని మోదీకి నారీశక్తి స్వాగతం పలికింది మోదీకి 30వేల మంది మహిళలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఆపరేషన్ సింధూర్‌తర్వాత తొలిపర్యటన గుజరాత్‌లోచేసిన మోడీకి స్వరాష్ట్రంలో అపూర్వ స్వాగతం లభించింది. ప్రత్యేకించి వేలాదిగా మహిళలు రోడ్లకిరువైపులా బారులు తీరి మోడీ కాన్వాయ్‌పై పూలు చల్లుతూ కనిపించారు. కాగా గుజరాత్‌లోని వడోదరలో ప్రధాని మోదీ పాల్గొన్న సింధూర్ సమ్మాన్‌యాత్రలో కల్నల్ సోఫియా ఖురేషీ కుటుంబం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సోఫియా ఖురేషీ వడోదర చెందినవారు. ఆమె కుటుంబీకులు అక్కడే స్థిరపడ్డారు. ప్రధాని మోదీ వడోదరలోనే రోడ్‌షో చేయడంతో, ఖురేషీ కుటుంబసభ్యులు రోడ్‌షోలో స్పెషల్‌గా కనిపించారు. మోదీపై కల్నల్‌సోఫియా ఖురేషీ కుటుంబ సభ్యులు పూలవర్షం కురిపించారు. ప్రధాని మోదీ వారికి అభివాదం చేశారు. కాగా పహల్గామ్ ఉగ్రదాడిని కల్నల్ సోఫియా ఖురేషీ కుటుం బీకులు ఖండించారు. మోదీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ తమకు చాలా గర్వంగా ఉందని సోఫియా సోదరి షాయనా చెప్పారు. భారత్‌వైపు ఎవరైనా చూడాలంటే ఇక భయప డతారని షాయనా చెప్పారు. మహిళల సిం ధూరం కోసం తన కూతురు యుద్ధం చేయడం తనకు గర్వంగా ఉందని సోఫియా తల్లి చెప్పారు.


# నరమాంస భక్షకుడికి జీవితఖైదు

**లక్నో, మే 26:** మనిషిని చంపి ఆ తలతో సూప్ చేసుకుని తాగే నరమాంశ భక్షకుడికి ఉత్తర్ ప్రదేశ్ లోని లక్నో కోర్టు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించింది. ఇద్దరు వ్యక్తుల హత్యకేసులో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సీరియల్ కిల్లర్ రామ్ నిరంజన్ అలియాస్ రాజా కోలందర్, అతడి సహచరుడు బక్ష్‌రాజ్‌కు లఖ్‌నవూ కోర్టు జీవితఖైదు విధించింది. కోలందర్ నరమాంస భక్షకుడని, మనిషితలతో చేసిన సూప్ తాగడానికి ఇష్టపడేవాడనే ఆరోపణలు ఉన్నాయి. జడ్జి శిక్ష విధించే సమయంలో కోలందర్ కోర్టు గదిలో నవ్వుతూ కనిపించాడు. అతడిలో ఎటువంటి పశ్చాత్తాపం, భయం కనిపించలేదు. ప్రయాగ్‌రాజ్‌కు చెందిన జర్నలిస్టు ధీరేంద్రసింగ్ హత్యకేసులో కోలందర్‌పై మొదటి ఎఫ్ఐఆర్ నమోదైంది. పోలీసులు ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పుడు అతడి బండారం బయట పడి, అనేక ఇతర నేరాలు వెలుగులోకి వచ్చాయి. ధీరేంద్రసింగ్ హత్యకేసు దర్యాప్తు కోసం పోలీసులు కోలందర్ ఫామ్‌హౌసుకు వెళ్లగా అక్కడ మనుషుల పుర్రెలు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని కోలందర్‌ను ప్రశ్నించగా పాతికేళ్ల కిందట 2000 సంవత్సరంలో మనోజ్ అనే వ్యక్తిని, అతడి డ్రైవరు రవిని తానే హత్య చేసినట్లు అంగీకరించాడు. వారి మృతదేహాలను ముక్కలుగా నరికి పూడ్చిపెట్టినట్లు కోలందర్, బక్ష్‌రాజ్ వెల్లడించారు. జర్నలిస్ట్ ధీరేంద్రను పిప్రీలోని తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి చంపినట్లు కోలందర్ తెలిపాడు.

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కమాండర్ మనీష్‌యాదవ్ హతం

**రాంచి, మే 26:** మావోయిస్టు కమాండర్‌గా పేర్కొంటున్న మనిష్‌యాదవ్ సోమవారం జార్ఖండ్‌లోని లతేహార్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయినట్లు పోలీసులు తెలిపారు. యాదవ్‌పై ఐదు లక్షల రివార్డుకూడా ఉంది. మరో వాంటెడ్ మావోయిస్టు కుందర్ ఖేర్వార్‌పైనా 10 లక్షల నగదు రివార్డు ఉంది. ఆతడిని ఎన్‌కౌంటర్‌ప్రాంతంనుంచే అరెస్టు చేసినట్లు తెలిపారు. కరంఖద్ ప్రాంతం, దౌనా ప్రనాంతాల్లోని అటవీప్రాంతాల్లో ఈ ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. లతేహార్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో మావో యిస్టుల సంచారం ఉందన్న సమాచారంతో భారీ ఎత్తున గాలింపు చర్యలకు పాల్పడ్డారు. ఆదివారం రాత్రినుంచే మావోయిస్టులకు, భద్రతా బలగాలకు కాల్పులుప్రారంభం అయ్యాయి.

ఆ తర్వాత తనిఖీల్లో మనిష్ యాదవ్ మృతదేహం లభించిందని పాలము డిఐసి వైఎస్‌రమేష్ తెలిపారు. మనీష్‌యాదవ్ తన బృందంతో అడవుల్లో ఉన్నట్లు సమాచారం అందగానే పోలీస్ టీమ్ ఏర్పాటుచేసి ఆపరేషన్ ప్రారం భించామన్నారు. మావోయిస్టులను గుర్తించిన వెంటనే సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులు ప్రారంభించారని, ప్రతిగా జరిపిన కాల్పుల్లో మనీష్‌యాదవ్ స్పాట్‌లోనే చనిపోయినట్లు తెలిపారు. రెండు ఆటోమేటిక్ తుపాకులు, రోజువారి వినియోగించే సామగ్రి ఆప్రాంతంలో లభించాయన్నారు. బీహార్ కేంద్రంగా ఉన్న



మావోయిస్టు యూనిట్లు, బుద్ధపహాడ్ శిక్షణా కేంద్రం కూడా ఇకముగిసినట్లేనని డిఐజి చెప్పారు. గయ జిల్లాలోనిచక్రబంధ ప్రాంతానికి చెందిన యాదవ్ బీహార్‌లోని బుధపహాడ్‌ప్రాంతంలో టాప్ మావోయిస్టు కమాండర్‌గా కొనసాగుతున్నాడు. దశాబ్దకాలంగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడు. దళంలో ఒక సామాన్య కేడర్‌నుంచి కమాండర్‌స్థాయికి వచ్చాడు. ఇపుడు ఎన్‌కౌంటర్‌జరిగిన ప్రాంతంలోనే ఆతని బంధువులు ఉంటున్నారని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జార్ఖండ్ పోలీసులు రెండో మేజర్ సక్సెస్‌ను సాధించారు. జజెఎంపి కమాండర్ పప్పు లోహ్రా, సబ్‌జోనల్ కమాండర్ ప్రభాత్ గంఝులను కూడా ఎన్‌కౌంటర్‌లో హత్యచేసారు. లోహ్రా, గంజులపైనా వరుసగా పదిలక్షలు, ఐదు లక్షల రివార్డులున్నాయి.

### భారత్ 'బాయ్‌కాట్' వేళ..

# పాక్-తుర్కియే తొలి భేటీ



**అంకారా, మే 26:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సాయం చేసిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ ఉత్పత్తులను నిషేధించాలంటూ 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం మార్మోగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. ఇస్తాంబుల్‌లో ఆదివారం రాత్రి వీరి సమావేశం జరిగింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పాక్ ప్రధాని చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. 'నా ప్రియమైన సోదరుడు ఎర్డోగాన్‌తో గౌరవప్రద భేటీ జరిగింది. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో మాకు అండగా నిలిచినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించి ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలను సమీక్షించాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. పాక్-తుర్కియే స్నేహబంధం సుదీర్ఘకాలం కొనసాగాలి' అని షెహబాజ్ షరీఫ్ పోస్టులో రాసుకొచ్చారు. అటు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా షెహబాజ్ వెంట వెళ్లారు. దీనిపై ఎర్డోగాన్ కూడా స్పందించారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహబంధం ఉందని అన్నారు. రాజకీయ, వాణిజ్య రంగాల్లో చారిత్రక బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత వీరిద్దరూ భేటీ అవడం ఇదే తొలిసారి. భారత్-తుర్కియే మధ్య విభేదాలు నెలకొన్న వేళ ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

27-5Pg6exHMNWJQE.qxd:27-5Pg6exHMNWJQE.qxd 01/01/01 9:57 AM Page 1



# ఖరీఫ్ పంటలకు సబ్సిడీతో విత్తనాలు అందించాలి

## కలెక్టరేట్, ఆర్డీఓ, మండల కేంద్రాల్లో కౌలు రైతుల ఆందోళన



కలెక్టరేట్‌లో వినతి పత్రం అందిస్తున్న కౌలు రైతుల సంఘం నాయకులు

**విజయవాడ,మూ26,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు, పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడీ యల్లమందారావు, కౌలురైతుల సంఘం జిల్లా నాయకులు నిమ్మగడ్డ వాసు తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికి ఇంతవరకు పంటల వారీగా ప్రణాళికలు, క్రెడిట్ ప్రణాళికలు, విత్తన ప్రణాళికలు ప్రకటించలేదని, సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఖరీఫ్ కు అవసరమైన పరపతి సౌకర్యం, విత్తనాలు, వ్యవసాయపరికరాలు అందించి రైతులకు అండగా నిలబడాలని కోరారు. నేడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని చేపట్టిన కార్యక్రమంలో భాగంగా యన్ టి ఆర్ జిల్లా, విజయవాడలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ లక్ష్మీ నరసింహా గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.జమలయ్య, యం.యలమందారావు, నిమ్మగడ్డ వాసు మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారని, వీరికి ఇంతవరకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయలేదని గ్రామసభలు నిర్వహించలేదని దీనివల్ల కౌలురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. మార్కెట్ లో అన్ని రకాల పంటల విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, విత్తనాల ధరలు పెరగడంతో పాటు నాణ్యతలేని విత్తనాలను బయట మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారని, చదువు లేని రైతాంగ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కల్తీ, నకిలీ విత్తనాలు రైతాంగానికి అంటగడుతున్నారన్నారు.

# గాలివానల వలన విద్యుత్తు సరఫరాకు ఇబ్బంది కలుగకూడదు

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



**విజయవాడ , మే 26,ప్రభాతవార్తప్రతినిధి:** ముందస్తు రుతుపవనాల ప్రభావంతో ఏర్పడే గాలివానల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఏపీట్రాన్స్కో , డిస్కాములతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం వచ్చినా, తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిస్కాములకు ఆయన సూచించారు. దీనికోసం డిస్కంల దిలీదిలు రోజూ వారి పరిస్థితిని సమీక్షించాలని ఏఈ నుండి ఎస్ఈ ) వరకు ఫీల్డ్ స్థాయిలో సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని కె విజయానంద్ పేర్కొన్నారు. అన్ని డిస్కంలు 247 కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ స్పందన, ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతాయని తెలిపారు. విద్యుత్ మరమ్మత్తు పనులు లేదా షట్డౌన్ల విషయంలో వినియోగదారులు మరియు ప్రజాప్రతినిధులకు ముందుగా మీడియా, మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఆయన ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం గా వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వేగవంతమైన స్పందన, పారదర్శక సమాచారం ఇచ్చే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. లైన్ మెయింటెనెన్స్ , చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ వంటి పనులు నిర్వహిస్తున్నప్పుడు, విద్యుత్ అధికారులు ప్రత్యక్షంగా అక్కడే ఉండాలని, ఇది ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడానికీ, సమర్థవంతంగా పనులు చేపట్టడానికి తోడ్పడుతుందన్నారు . ప్రతి డిస్కమ్ డైరెక్టర్కు రెండు లేదా మూడు జిల్లాల బాధ్యతలు అప్పగించాలని ఆయన ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో, విద్యుత్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరా పరిస్థితి, పీక్ డిమాండ్ సీజన్కు సిద్ధత, కింద జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, అలాగే ఇటీవల జరిగిన వాతావరణ ప్రభావాల నుంచి పునరుద్ధరణ చర్యల పురోగతిపై సమీక్ష చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో , ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం తో, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. వేసవి, అకాల వర్షాలు వంటి అత్యవసర సమయాల్లో విద్యుత్ అవసరాలను తీర్చేందుకు, డిస్కంలు పీక్ లోడ్ మేనేజ్మెంట్ను బలోపేతం చేయాలని , ళిదీళీళీ పనులను వేగవంతం చేయాలని , వినియోగ దారుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలను మరింత ప్రభావవంతంగా నిర్వ హించాలని సీఎస్ ఆదేశించారు. నమ్మకమైన విద్యుత్ సరఫరా అనేది రాష్ట్రాభివృద్ధికి దోహద పడుతుందన్నారు.



## తిరుపతిలో 'బైక్‌రైడర్ల'పై కొరడా!

**తిరుపతి,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం...విద్యాకేంద్రంగా విరాజిల్లుతున్న తిరుపతినగరం శివార్లలో యువత సామాజిక మాధ్యమాలు వేదికగా నగరరోడ్లపై బైక్‌రేసింగ్‌లు, బైక్ స్టంట్స్‌చేస్తున్నవారిపై తిరుపతి జిల్లా పోలీసులు కొరఢా ఝుళిపిస్తున్నారు. ఇప్పటివరకు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, చెడువ్యసనాలకు బానిసై శృతిమించిన వారిపై ఏకంగా పోలీసులు కేసులు నమోదు చేసేవారు. తాజాగా తిరుపతి నగరంలో డ్రోన్‌కెమెరాల,సోలార్ సిసికెమెరాల నిఘాతో ఇలాంటి పెడదారిన పట్టిన, నగరరోడ్లపైనేగాక శివార్లలోని బైపాస్‌లలో, చివరకు గరుడవారధిపై రాత్రి సమయాల్లో అర్ధరాత్రి దాటినా బైక్‌రేస్‌లు, బైక్‌స్టంట్స్, బైక్‌తో ఆర్ట్స్‌చేస్తుండటంతో డ్రోన్ కనిపెట్టి సమాచారం అందించింది. దీంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తిరుపతి ట్రాఫిక్ పోలీసులు, చంద్రగిరి పోలీసులను అలర్ట్‌చేశారు. తిరుపతి డిఎస్పీ రామకృష్ణమ ఆచారి, రూరల్ డిఎస్పీ ప్రసాద్ సిఐలతో సంఘటనాస్థలికి చేరుకున్నారు. ఇలాంటి వాటికి పాల్పడుతున్న పదిమంది యువతను అదుపులోకి తీసుకున్నారు. సామాజికమాధ్యమాల్లో పోస్టులు పెట్టి యువతను ఆకర్షిస్తున్న అకౌంట్స్‌ను గుర్తించారు. ఏకంగా సోమవారం యువత తల్లిదండ్రులను పోలీసుస్టేషన్‌కు పిలిపించి డిఎస్పీ రామకృష్ణమా ఆచారి, సిఐలు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పిల్లల వ్యసనాలు వెలుగుచూసింది. అంతేగాక అర్ధరాత్రిదాటిన తరువాత పిల్లలు ఇంటికి వస్తే గట్టిగా ప్రశ్నించాలని, ఇలాంటి బైక్‌లతో రేసింగ్‌లకు పాల్పడితే కేసులు నమోదుచేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో దళితులు అభివృద్ధి

## - మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి


విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

**చిత్తూరు రూరల్, మే 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. చిత్తూరు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారి చిన్నయ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాలలు, మాదిగలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. చిత్తూరు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 954 యూనిట్లు, తిరుపతి జిల్లాలో 1,267 యూనిట్లు మంజూరు అయ్యాయని, ఈ రెండు జిల్లాలకు కలిపి 2,221 యూనిట్లు మంజూరు అయితే 92 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 117 షాపులు వున్నాయని, 2014-2019 సంవత్సర మధ్యకాలంలో రాష్ట్రంలో 7,500 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెడితే అందులో 40 వేల కోట్ల రూపాయలు దళితుల అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో 2015-2018 సంవత్సర మధ్యకాలంలో జిల్లాలో 242 కోట్ల రూపాయలతో 4 లక్షల మంది యువతకు వివిధ రకాలుగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే సబ్‌ప్లాన్ ద్వారా జిల్లాలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. డ్రైవర్లుగా వున్న దళిత యువతను ఓటర్లుగా మార్చిన ఘనత సిఎం నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. గతంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా వున్న నారా లోకేష్ 4 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు రాష్ట్ర వ్యాప్తంగా వేస్తే అందులో ఎక్కువ శాతం దళిత గ్రామాల్లో వేయడం జరిగిందన్నారు.

# పిల్లల కళ్లముందే తల్లి దుర్మరణం

## కదులుతున్న రైలు ఎక్కబోతుండగా ప్రమాదం




**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రైలు బోగీ మారేందుకు యత్నించిన ఓ మహిళ ప్రమాదవశాత్తూ రైలు, ప్లాట్‌ఫాం మధ్య పడిపోయి ప్రాణాలు కోల్పో యింది. చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో కన్నపిల్లల కళ్ల ముందే ఆ తల్లి రైలు బోగీ నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి మృతి చెందిన ఘటన ఆదివారం చర్లపల్లి రైల్వేస్టేషన్లో విషాదాన్ని నింపింది. సికింద్రాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపిలోని అనకాపల్లి జిల్లా దొండపూడికి చెందిన మట్ట వెంకటేష్, శ్వేత (33) దంపతులు. నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న వెంకటేశ్ తన భార్య శ్వేత, ఇద్దరు పిల్లలతో కలిసి లింగంపల్లి హెచ్ఎంటీ టౌన్‌షిప్ చింతల్ చంద్రానగర్‌లో నివాసం ఉంటున్నారు. వేసవి సెలవులు పూర్తవుతున్న క్రమంలో కొద్దిరోజులు శ్వేత తన ఇద్దరు పిల్లలతో దొండ పూడిలో గడిపి రావాలనుకుంది. ఇందుకోసం భర్త వెంకటేశ్ ఆన్‌లైన్ టికెట్ కొనుగోలు చేశాడు. ఆదివారం ఉదయం భార్య, పిల్లలను లింగంపల్లి రైల్వే స్టేషన్ తీసుకువచ్చిన వెంకటేశ్ జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కించి డీ-3 బోగీలోని సీట్లలో కూర్చోబెట్టాడు. సీట్ నంబర్ సరిగా ప్రింట్ కాక పోవడంతో.. వీరు డి-8 బోగీలో ఎక్కాల్సి ఉండగా పొరపాటుగా డి-3లో ఎక్కారు. రైలు లింగంపల్లి స్టేషన్‌కు చేరాక..వేరే ప్రయాణికులు వచ్చి తమ సీట్లు అని చెప్పడంతో ఆమె విషయాన్ని గుర్తించారు. తన వద్ద ఉన్న టికె టును మరోసారి సరిచూసుకోగా తన బోగీ డి-8గా గుర్తించింది శ్వేత. రైలులో రద్దీ ఎక్కువగా ఉండడంతో 3-డి నంబరు బోగీ నుంచి 8-డి నంబర్ బోగీ వరకు బోగీల మార్గం నుంచి వెళ్లడం సాధ్యం కాలేదు. బోగిలో రద్దీ ఉండటంతో ఆమె చర్లపల్లి స్టేషన్‌లో రైలు దిగి ఇద్దరు పిల్లలతో పాటు డి-8 బోగీ వద్దకు చేరుకున్నారు. పిల్లలను, లగేజీని హుటాహుటిన బోగీ లోకి ఎక్కించి తాను ఎక్కేందుకు ఉపక్రమిస్తున్న సమయంలోనే రైలు కదులుతూ వేగం పుంజుకుంది. దీంతో కాలుజారి కిందపడిన శ్వేత బోగీకి ప్లాట్‌ఫామ్ మధ్యలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలై పట్టాల పక్కన పడిపోయింది. ప్రమాదాన్ని గుర్తించిన ప్రయాణికులు, పోలీసులు ఆమెను రక్షించే ప్రయత్నం చేస్తుండగానే అప్పటికే మృతి చెందింది. తమ కళ్లెదుటే తల్లి చనిపోవడంతో పిల్లలు బోరున విలపిస్తూ తల్లడిల్లిపోయారు. సమాచారం అందుకుని ఘటన స్థలానికి చేరు కున్న భర్త వెంకటేశ్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఆన్లైన్ టికెట్లో ప్రింట్ సరిగా పడని కారణంతోనే తన భార్య రైలు ప్రమాదానికి బలైందన్నాడు. శ్వేత మృతదేహానికి గాంధీ మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించారు.

# అక్రమ ప్యాకింగ్ వాటర్‌పై బిఐఎస్ కొరడా

## - విజయనగరంలోని శ్రీ గంగా భవానీ ఆక్వా ఇండస్ట్రీస్ పై దాడులు



**విజయవాడ, మే 26, ప్రభాతవార్త :** భారతప్రమాణాల మంత్రిత్వ శాఖ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం విజయవాడ శాఖాధికారులు అక్రమ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్ పై దాడులు నిర్వహించారు. బిఐఎస్ సర్టిఫికేషన్ లేకుండానే లో నకిలీ బిఐఎస్ లేబుల్స్‌తో ప్యాకింగ్ చేసిన వాటర్‌ను మార్కెట్లో చలామణి చేస్తున్న విజయనగరంలోని శ్రీ గంగాభవాని ఆక్వా ఇండస్ట్రీస్ విజయవాడ బిఐఎస్ అధికారులు రైడ్ చేసి వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా బిఐఎస్ విజయవాడ శాఖ సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ సెక్షన్ 17(3) ప్రకారం సరైన నిబంధనలు పాటించని సంస్థలపై చట్ట ప్రకారం తాము చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకు మొదటి ఉల్లంఘన సందర్భంలో 2 ఏళ్ళ జైలు శిక్ష లేదా రెండు లక్షల జరిమానా, రెండోసారి అయితే 5ఏళ్ళ జైలు, రు5లక్షల జరిమానా వుంటుందన్నారు. కోర్టు నిర్ణయం మేరకు ఉత్తత్తి చేసిన, విక్రయించిన వస్తువులపై పదిరెట్లు వరకు జరిమానా పొడిగిస్తామన్నారు. నకిలీ వస్తువుల పంపిణీ చేయకుండా నిరోధానికి ప్రజలంతా అప్రమత్తంగా వుంటూ బిఐఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిం చాలన్నారు. అలాగే బిఐఎస్ నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రజలెవరికైనా తెలిస్తే సదరు సమాచారాన్ని బిఐఎస్ యాప్ ద్వారా ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని,

ఫిర్యాదు దారు వివరాలు గోప్యంగా వుంచుతామన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు

## ఇఓ వికె శీనా నాయక్


మీడియాకు వివరిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 26, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో జరిగే అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన జరపించి త్వరలో భక్తులకు అందుబాటులోకి తెస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సోమవారం ఆయన ఆలయ ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జూన్ 3 నుండి 5 వరకు నవగ్రహ మండపం పున:ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో అన్నదాన భవనం, లడ్డూపోటు తదితర నిరా మ్ణాలను దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేలా పనులు వేగిరం చేసామన్నారు. రాతియాగశాల , పూజా మండపాలు శ్రావణమాసంలో అందుబాటులోకి తెస్తామన్నారు ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్, రైల్వేస్టేషన్, పున్నమిఘాట్ వద్ద నుండి బస్సులు ఏర్పాటు చేసి కొండపై ట్రాఫిక్ రద్దీ నివారణకు త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. సీతమ్మవారి పాదాల వద్ద 4 ఎకరాల్లో హోల్డింగ్ ఏరియా సిద్ధం చేస్తున్నామని, అవసరమైతే కుమ్మరిపాలెం వద్ద టిటిడి స్థలంలో కూడా హోల్డింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తామన్నారు. దుర్గాఘాట్‌ను విస్తరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ పథకం ద్వారా నిధులను రాబట్టడానికి విజయవాడ ఎంపి, పశ్చిమ ఎమ్మెల్యేలు విశేష కృషి చేస్తున్నారన్నారు. అలాగే అమ్మవారి నైవేద్య విరామ సమయంలో ఉదయం 11.30 నుండి 1.30 వరకు విఐపి దర్శనాలు నిలిపేశామన్నారు. ఆ సమయంలో క్యూలైన్లో భక్తులకు, వృద్దులకు, పసిపిల్లలకు ఇబ్బందికలగడానికి తాను స్వయంగా చూశానని, దాంతో విఐపి దర్శనాలు క్రమబద్దీకరణ చేశామన్నారు. దర్శనానికి వచ్చే విఐపిలు వివరాలతో కూడిన ఫార్మట్‌ను ముందుగా తమకివ్వాలన్నారు.

## చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పాలసీ

### మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,మే 26,ప్రభాతవార్త ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి, సినీ రంగానికి సంబంధించి ఇటీవల చోటు చేసుకున్న పలు పరిణామాల గురించి రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. ఆయన "ఎక్స్"సినిమా విషయాలపై పరిజ్ఞానం లేని వారు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. సినీ ప్రముఖులు కలవలేదని మేము ఎప్పుడైనా పరి శ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా? అని ప్రశ్నించారు. డీజీపీని మేమేదో అన్నట్లు వక్రభాష్యాలు చెప్పేవాళ్ళు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. సినిమా టికెట్ల రేట్లు పెంచమని సినీ రంగం నుండి నిర్మాతలు విడివిడిగా వచ్చి తమను కలుస్తారని, తాము కూడా అందుకు సరే అని చెబుతున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారని తద్వారా అధికారులు కోర్టులు చుట్టూ తిరిగే దుస్థితి నెలకొందన్నారు. టికెట్ల ధరల పెంపుపై దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోందన్నారు. ఈ విధానాలన్నింటికి చెక్ పెట్టి నూతన ఫిల్మ్ పాలసీ ద్వారా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధానాలను తీసుకురావాలని భావించామన్నారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసమే తాము రేట్ల పెంపుకు అనుమతిస్తున్నామన్నారు. తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటామని కొందరు అహంభావంతో మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. ఇది సరైన విధానం కాదని సూచించారు. సినిమా రంగం వ్యాపారమని కొందరు మాట్లాడుతున్నట్లుగా సినిమా రంగానికి ప్రభుత్వంతో సంబంధం లేనప్పుడు గత ప్రభుత్వాన్ని సినీ ప్రముఖులు ఎందుకు కలిశారన్నారు.

# యోగాచరణతో దేహదారుఢ్యం, మానసిక ఆరోగ్యం మన సొంతం

## ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు


విజయవాడ యోగ అభ్యసన చేస్తున్న అధికారులు

**విజయవాడ,మే 26,ప్రభాతవార్త ప్రతినిధి**శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆయుష్ శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో థీమ్ యోగా కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు, నగర ప్రజలు పాల్గొని డా. రత్న ప్రియదర్శిని మార్గనిర్దేశనంతో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ మే 21న ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు వివరించారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం కల్పించాలనే యోగాంధ్రను నిర్వహిస్తున్నామని, గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందని.. రాష్ట్రస్థాయి విజేతలు జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో గౌరవ ప్రధానితో ఇంటరాక్ట్ కానున్నారని స్పెషల్ సీఎస్ కృష్ణబాబు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయానికి ఏడుగురు చొప్పున దాదాపు దాదాపు అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నా మన్నారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా గుర్తించి, ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే, యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ తదితరాల్లో పోటీలు జరుగుతాయన్నారు.

# కూటమి ప్రభుత్వమొచ్చాక ఆయుష్ బలోపేతం

## - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్



**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం ఆయుష్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఆయుష్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంతో పాటు వారికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానానికి రూపకల్పన చేసిందని ఆయన చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖతో నిరంతరం కూటమి ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ సోమవారం చెన్నయ్ లో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల మంత్రులు, అధికారుల రెండవ ఆయుష్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఆయుష్ ఆధారిత ఆరోగ్య పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా గతేడాది సెప్టెంబరులో ముంబయిలో మొదటి సదస్సును నిర్వహించింది. చెన్నైయ్ లో జరిగిన రెండవ సదస్సు ఇప్పుడు నిర్వహిస్తుంది. ఇందులో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మహానంది, బెలుం గుహల వంటి పర్యాటక కేంద్రాలతో పాటు సుదీర్ఘమైన సముద్ర తీరం కూడా ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ సముద్ర తీరం వున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకించి 960 కిలో మీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందన్నారు. దీంతో పాటు అత్యంత సుందరమైన బీచ్ లు కూడా ఏపీలో పర్యాటకులను ఆకర్షిస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానాన్ని రూపొందించిందన్నారు. ఈ కొత్త విధానంలో ఆయుష్ వెల్నెస్ వంటి అంశాలను సమ్మిళితం చేశామన్నారు. రాష్ట్రంలో పర్యాటకులను యాత్రా స్థలాలకన్నా మిన్నగా పర్యాటక కేంద్రాలు ఆకర్షిస్తున్నాయన్నారు. రాష్ట్ర పర్యటనకొచ్చే వారిలో దేశీయ పర్యాటకులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో యాత్రా స్థలాలతో పాటు పర్యాటక కేంద్రాలను కూడా విస్తరించి అక్కడ పర్యాటకుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ఆయుష్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు.

27-5ffffffffE.qxd:27-5Pg7exHMNWJQE.qxd 01/01/01 10:16 AM Page 1



# 28న ఆర్జీయుకెటి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

### ఆరేళ్ల బిటెక్ ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న ఒకే ఒక్క ట్రిపుల్ ఐటీ రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ)లో ప్రవేశాలకు ఈ నెల 28(బుధవారం)న నోటిఫికేషన్ వెలువడనుంది. బాసర లోని ఆర్జీయూకేటీలో 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ ప్రోగ్రాం ప్రవేశాలకు నోటిఫికేషన్‌ను 28 విడుదల చేయాలని నిర్ణయించినట్టు యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ విసి ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ తెలిపారు. ఆర్జీయూకేటీలో 2025-26 విద్యాసంవత్సరానికిగాను 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను 28న విడుదల చేయనున్నామని, ప్రవేశాలకి సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలో విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరచబడుతుందని విసి తెలి పారు. వివరాలకు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఈ ఏడాది నుంచి ఆర్జీయూకేటీలోని 1500 సీట్లతోపాటు అదనంగా మరో కొత్త కోర్సులను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభించనున్నట్టు తెలిసింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తోపాటు డాటాసైన్స్, మెషన్ లెర్నింగ్ కోర్సులను ప్రారంభించాలని.. ఒక్కో కోర్సులో 60 సీట్ల చొప్పున 180 సీట్లలో అడ్మిషన్లను తీసుకోనున్నట్టు తెలిసింది.

## తెలుగు వర్సిటీ రెగ్యులర్ కోర్సుల ప్రవేశం

**హైదరాబాద్ (నాంపల్లి), మే 26, ప్రభాతవార్త :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2025 విద్యాసంవత్సరానికిగాను వివిధ రెగ్యులర్ కోర్సుల ప్రవేశ ప్రకటనను సోమవారం విడుదల చేసింది. తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే శిల్పం-చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం, శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర, పర్యా టకం, భాషాశాస్త్రం, జర్నలిజం, జ్యోతిషం, యోగా కోర్సుల కొరకు ఎం.ఎ; డిగ్రీ; డిప్లొమా; సర్టిఫికెట్ ప్రోగ్రాంలలో అర్హత కలిగిన ఆశక్తిగత విద్యార్థుల ప్రవేశం కోసం విశ్వవిద్యాలయం ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతుంది. పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్లు డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సటీ.ఏసి.ఇన్; డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. పిఎస్‌టియుసెట్.ఓఆర్‌జి (ఆర్గ్)లను సందర్శించాలని, పూర్తిచేసిన దరఖాస్తులను తేదీ 24-6-2025లోగా సాధారణ రుసుముతో; తేదీ 30-6-2025 వరకు ఆలస్య రుసుముతో స్వీకరించడం జరుగుతుందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఈ ప్రకటనలో తెలిపారు.

## స్కిల్ వర్సిటీ నిర్మాణానికి ఒక్క గోడైనా కనీసం నిర్మించారా?

### బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్‌నాథ్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16 నెలలుగా ఒక్క సిమెంట్ బస్తా వినియోగించని దుస్థితిలో ఉన్నారని, యంగ్ ఇండియా నా బ్రాండ్ అని చెప్పుకుంటూ స్కిల్ యూనివర్శిటీ నిర్మాణానికి కనీసం ఒక్క గోడైనా కట్టించారా? బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్‌నాథ్ సారంగుల ప్రశ్నించారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి చేయలేక కేంద్రం ఏం చేయలేదు, మోడీ ఏం ఇవ్వలేదంటూ పిచ్చి ఆరోపణలు చేయడం తప్ప సిఎం దగ్గర ఇంకోటి లేదన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. జిహెచ్ఎంసి పరిధిలో 100 కోట్లకు ఎకరం విలువైన ప్రాంతాల్లో రోడ్ల మీద గుంతలే కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా, జిహెచ్ఎంసికి కేవలం రూ.3000 కోట్లు కేటాయించి, వాటిని కూడా పూర్తిగా వినియోగించలేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు. ఇటీవల పాతబస్తీ చార్మినార్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. అగ్నిమాపక శాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్ కేవలం రూ.10 కోట్లు అన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన గంటన్నర తర్వాత ఫైర్ సిబ్బంది వచ్చారు. ఇదేనా గవర్నెన్స్ అన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో అభివృద్ధికి చోటేలేదు. వారి పాలన అంటే డిస్ట్రక్షన్, కూల్చివేతలు, రైతు ఆత్మహత్యలు అన్నారు. హైదరాబాద్ నగరంలో అభివృద్ధి చేయకుండా పేదల ఇళ్లను కూల్చడం తప్ప ఇంకోటి కనిపించడంలేదన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఒక్క పార్క్ అయినా కట్టించండి, ఒక్క చెరువు అయినా పునరుద్ధరించండి అంటూ సవాల్ విసిరారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బండ ప్రకాష్, హరీశ్‌రావు

## ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### లేదంటే యుద్ధానికి సిద్ధమవుతాం

### శాసనమండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాష్

**నంగునూర్, మే 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కారు ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. హామీలు నెరవేర్చకుంటే యుద్దానికి సైతం సిద్ధ మవుతామని శాసన మండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం పాలమాకులలో సోమవారం పండగ సాయన్నా ముదిరాజ్,కొరవి కృష్ణస్వామి ముదిరాజ్‌ల విగ్రహాలను మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 యేళ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కెసిఆర్ హయాంలోనే మత్స్యకారులకు న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకొని గుర్తుంచుకుంటున్నామన్నారు. మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ అందాల పోటీల నిర్వహణకు ప్రభుత్వం వద్ద పైసలు ఉన్నాయి కానీ రైతులకు విత్తనాలు, మత్స్యకారులకు చేపపిల్లలు ఇవ్వడానికి మాత్రం పైసలు లేవట అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు జాప శ్రీకాంత్‌రెడ్డి, రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్టార్ అరుణ

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో ఏసీబీ డీస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఓ వ్యక్తి నుండి 30,000 లంచం తీసుకుంటు రూరల్ సబ్ రిజిస్టర్ అరుణ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఓ డాక్యుమెంట్ రైటర్ ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం 50 వేల రూపాయల డిమాండ్ చేసి 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ వై రమేష్ తెలిపారు. మొదట యాభై వేలు డిమాండ్ చేసి 30 వేల రూపాయలు తీసుకునేందుకు అంగీకరించినట్లు తెలిపారు.

# ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లు భేష్

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లు సమర్థతను నిరూపించుకున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ జెండర్‌లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 6 నెలల క్రితం ప్రయోగాత్మకంగా మహిళా శిశు సంక్షేమ, వృత్తిలో దివ్యాంగులు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్‌గా నియమించిన ప్రభుత్వం.. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రా ఫిక్ అసిస్టెంట్‌గా ట్రాన్స్ జెండర్లు 10 రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్‌లో నియమించి రికార్డు సృష్టించిందన్నారు. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని, ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో నిర్వహిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్‌లను నియమించామన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ ఉదయపూర్‌లో నిర్వహించిన చింతన్ శివిర్‌లో తాను ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు చెప్పారు. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్‌లను నియమించే ఆలోచనతో సిఎం ఉన్నట్లు తెలిపారు. పోలీస్ డ్రెస్‌లో ట్రాన్స్ జెండర్‌లను చూసి సామాన్యులు సెల్యూట్ కొడుతున్నారన్నారు. కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకొని తోటి ట్రాన్స్ జెండర్‌లలో నమ్మకం కలిగించాలని, ప్రభుత్వ సహాయాన్ని అందుకునేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ట్రాన్స్‌జెండర్‌ల ఆరోగ్య పరిరక్షణ కోసం త్వరలో మరిన్ని మైత్రి క్లినిక్లను ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టెంట్లుగా తమకు అవ కాశం కల్పించిన మంత్రి సీతక్కను, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్‌ను ట్రాన్స్‌జెండర్లు సన్మానించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, వృద్ధులు, దివ్యాంగులు ట్రాన్స్ జెండర్ల శాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ, ప్రముఖ రచయిత్రి, మహిళా హక్కుల నేత కొండవీటి సత్యవతి, ప్రజ్వల ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ వల్లనే దేశంలో సాకారం కానున్న కులగణన

### దేశంలో విస్తృత కులగణనకు కేంద్రం రూ.8వేల కోట్లు కేటాయించాలి

### అఖిల భారత కాంగ్రెస్ ఒబిసి రౌండ్‌టేబుల్ సమావేశంలో మంత్రి పొన్నం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్‌గాంధీ వల్లనే దేశంలో కులగణన సాకారం కాబోతుందని తెలంగాణ బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తమ ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను సిద్ధం చేసుకుంటోంది. అందులో భాగంగా సోమవారం దేశ రాజధాని ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఓబీసీ ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించింది. సమావేశంలో ఏఐసిసి నాయకులు, పిసిసి అధ్యక్షులు, ఓబిసి మంత్రులు, బిసి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లన దేశంలో కులగణన సాకారం కాబోతుందని.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమ య్యామని తెలిపారు. రాహల్ గాంధీ డిమాండ్ చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగ కుల గణనకు నిర్ణయం తీసుకుందన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లను మోడీ ప్రభుత్వం కేటాయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అయితే దేశంలో కుల గణన చేసేందుకు సుమారు రూ.8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. కులగణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదని.. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలని.. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు. లక్షలాది మందితో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమావేశంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేసిన కులగణన గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కులగణన అనంతరం సామాజిక న్యాయం జరిగేలా రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని దానికి అన్ని పార్టీలు మద్దతు ఇచ్చారని మంత్రి పొన్నం తెలిపారు.

# నకిలీవిత్తన సరఫరాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

### డిజిపికి ఫిర్యాదు చేసిన బిజెపి ఎస్‌టి మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలపై మనీలాండరింగ్ యాక్ట్, అలాగే యజమానులపై పిడియాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి ఎస్‌టి మోర్చా అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతాల్లో నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం కల్పించాలంటూ బిజెపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర బృందం, డిజిపిని కలిసి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా ఎస్ఐఎంజెఎఎన్‌టిఎ, హైటెక్, భేయర్, ఎస్ఐబిఐ వంటి కంపెనీలు నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నాయని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతోనే ఈ మోసాలు జరుగుతున్నాయన్నారు. నాణ్యమైన విత్తనాలపై భరోసా ఉంచిన గిరిజన రైతులు పూర్తిగా నష్టపోయారు. అప్పుల్లో కూరుకుపోయిన కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన విషాదకర ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇది కేవలం వ్యవసాయ విఫలం కాదు - అమాయక గిరిజ నులపై అవినీతి రాష్ట్ర ప్రభుత్వ కుట్ర. బాధ్యులైన కంపెనీలపై పీడియాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. భవిష్యత్తులో ఇటువంటి మోసాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 3000 ఎక రాలు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి 800 వందల మంది గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాని డిమాండ్ చేశారు. చనిపోయిన 5 గురు రైతుల కుటుం బాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నారు. బాధ్యులైన ప్రభుత్వ అధికారులపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా నియంత్రణ చర్య లు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాల న్నారు. మంత్రి సీతక్కకు ఇసుక క్వారీలపై ఉన్న శ్రద్ధ, అందాల పోటీలపై ఉన్న ఆసక్తి గిరిజన రైతుల ఆత్మహత్యలపై ఏమాత్రం లేదని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి సైతం ఈవిషయంలో స్పందించలేదని, ముఖ్యమంత్రి సమీక్షలు చేస్తున్నా, గిరిజన రైతుల విషయంలో పూర్తిగా విస్మరించారన్నారు. మంత్రివర్గంలో ఒక్క గిరిజన మంత్రిని కూడా నియమించని ఈ ప్రభుత్వ ధోరణి గిరిజనుల పట్ల అవమానకరంగా ఉందిని ఆవేదన వ్యక్తం చేశారు. డిజిపిని కలిసిన ఎస్‌టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ నేనావత్, రాష్ట్ర కార్యదర్శి కుంజా సంతోష్, మహేష్ రూపావత్, బానోత్ అనూష, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగం రక్షణకు చర్యలు తీసుకోవాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యత గల చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంతోనే పుట్టిన చేనేత వృత్తి పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాను రాను నిర్వీర్యం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగానికీ ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు వృత్తి ఆధునీకరించి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు చేనేత రంగాన్ని పరిరక్షించాలని.. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. సంఘం గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావుతోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, చేనేత రంగ నిపుణులు దొంతి నర్సింహారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, చేనేత సంఘాల నాయకులు కర్నాటి ధనంజయ, దేవాదాసు, రాపోలు జగన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ ఎస్ సబ్ తరహాలో బిసిలకు సైతం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. తద్వారా కుల వృత్తుల పరిరక్షణకు.. వృత్తుల వారికి నిధులను కేటాయించి వాటిని ఆధునీకరించి వాటిపై ఆధారపడిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు దీర్ఘ కాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో చేనేత సహకారా సంఘాలకు ఎన్నికలు తక్షణమే నిర్వహించా లన్నారు. ఎన్నికలకి ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సి న ప్రభుత్వం వాటిని దాటే వేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. చేనేత రంగం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పాలకులందరూ ఒక్క తాను ముక్కలేనని, ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప వారికి వృత్తిదారుల సమస్యలను పరిష్కారించాలనే చిత్తశుద్ధి లేద న్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి శాసనమండలి వేదికగా తన గళాన్ని వినిపిస్తానని, మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతోపాటు ఈ ఉద్యమానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు సంఘాలన్నీ సంఘటితం కావాలన్నారు.



## త్వరలో ఎస్‌ఆర్‌ఒ కార్యాలయాల్లో ఆధార్ ఇ-సంతకం

### పైలట్ ప్రాజెక్టుగా కూసుమంచి కార్యాలయాల్లో..

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ ఇ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధార్ ఇ-సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని, ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకు వస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పటాన్‌చెరు, యాదగిరిగుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్‌ఆర్‌ఒలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవ లందిస్తూ ప్రభుత్వ పేరుప్రతిష్టలు పెంచేలా సబ్‌రిజిస్ట్రార్ల పనితీరు ఉండాలన్నారు.




సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి

## రైతులను పట్టించుకోని ప్రభుత్వం

### ఇప్పటికే 442 మంది కర్షకులు చనిపోయారు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** ఎద్దు ఏడిస్తే రైతులు ఎంతగానో బాధపడతారని, అలాంటి రైతు ఏడిస్తే మన రాష్ట్రం కూడా బాధపడుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల దుస్థితిపై పట్టించుకోలేదని మండిపడ్డారు. సుమారు 30 లక్షల టన్నులు వరిధాన్యం తడిసి పోయిందని, ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 51 ఏళ్ల గుగ్గులోత్ కిషన్, సూర్యాపేట అన్నారం గ్రామంలో రైతు ఉప్పల వెంకన్న, జనగాం వెల్దీ గ్రామంలో యాదగిరి వంటి రైతులు నష్టాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 442 మంది రైతులు చనిపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పంటకు 2320 రూపాయల ఎంఎస్‌పి అందిస్తుందని, పంట కొనుగోలు ఖర్చు అంతా కేంద్రమే భరిస్తుందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులకు పని కల్పించకుండా, పంట కొనుగోలు సరిగ్గా జరపకుండా రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ ఇస్తూ, 10 రకాల పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని, రైతులను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఏవీ అమలు చేయకుండా రైతులను, మహిళలను, విద్యార్థులను, యువకులను మోసం చేసిందన్నారు.

## నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలి

### కాల్పుల విరమణ తక్షణమే ప్రకటించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** దేశంలోని నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని.. కాల్పుల విరమణను తక్షణమే ప్రకటించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. నక్సలైట్లపై కాల్పుల విరమణ తక్షణమే ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే నక్సలైట్లు రాసిన లేఖ ప్రకారం కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అర్థమవుతుందనితెలిపారు. నక్సలైట్లు .. టెర్రరిస్టులు కాదని వారు మన దేశ పౌరులని అన్నారు. తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌తో చర్చలు జరిపినప్పుడు మన దేశ పౌరులైన నక్సలైట్లతో శాంతి చర్చలు జరపడం పెద్ద కష్టమేమీ కాదని.. ఆటంకం ఏమి రాదని నారాయణ అన్నారు. సిద్ధాంతపరమైన విభేదాలే తప్ప మరొకటి కాదని, రెండు తుపాకి గొట్టాల ద్వారా సమస్య పరిష్కారం కాదని.. రాజకీయ చర్చలు జరిపి శాంతి ఒడంబడికకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని నారాయణ కోరారు.

# సుపరిపాలనకు సమగ్ర కులగణనే కీలకం : కేసన శంకరరావు

**మంగళగిరి, మే 26, ప్రభాతవార్త:** సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం సక్రమంగా అందించి,సామాజిక అభివృద్ధి సజావుగా జరిగేలా, జనరంజక సుపరిపాలనను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందించాలంటే, ఈసారి జనగణనతో పాటు సమగ్ర కుల గణన జరపడమే కీలకమని,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దేశ ప్రజలందరినీ వారి వారి కులాలతో సహా లెక్కించడం ద్వారా,ఆయా కులాల జనాభా ఎంతెంత ఉంది?... వారిలో ఎందరు సామాజిక,ఆర్థిక, రాజకీయ,విద్యా ఉద్యోగ రంగాలలో ఏ మేరకు వెనుకబడి ఉన్నారు?.... అనే అంచనాలు వేయడానికి ప్రభుత్వాలకు ఉపయోగపడుతుందన్నారు. దానితో దేశంలోని అన్ని కులాల ప్రజలందరినీ సమాన స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించడం,వివిధ పథకాలు ప్రభుత్వ విధానాల ద్వారా దేశాభివృద్ధికి దోహదమవుతుందన్నారు.2047 విజన్"వికసిత భారత్"తో పాటు రాష్ట్రంలో"విజన్ స్వర్ణాంధ్ర" సాధనతో ప్రపంచంలోనే మరో అగ్రరాజ్యంగా భారత్ అవతరించే అవకాశాలు మెరుగవుతాయన్నారు.అనాదిగా భారత్ లో ఆధిపత్యకులపెత్తందారీ వర్గాలు అణగారిన కులాల వారిని నిరంతరం అణిచివేతకు,దోపిడీకి, పీడనకు గురిచేస్తూ, వెనుకబడిన తరగతులుగా మార్చేశాయన్నారు. దానితో అన్ని రంగాలలో వివక్ష అసమానతలు తీవ్రతరమయ్యాయన్నారు. అలా సామాజిక అన్యాయానికి గురైన అట్టడుగు వర్గాలకు,సమన్యాయ మందించి,దేశంలో సమానత్వ సాధన ద్వారా దేశాభివృద్ధికి కులగణన చేయడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు.

మనువాదుల పుణ్యమా అంటూ ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక కులం పేరుతో గుర్తింపు ఉండడం వల్లనే,భారతీయ సమాజాన్ని కుల సమాజంగా రాజనీతిజ్ఞులు భావిస్తున్నారన్నారు. ఆనాటి బ్రిటిష్ ఇండియా పాలకులు పదేళ్లకు ఒకసారి 1931 వరకు, జనగణనతో పాటే కులగణన నిర్వహించారని, కానీ భారత పాలకులు మాత్రం నాటి నుండి నేటి వరకు జనగణన తో పాటు సమగ్ర కుల గణన చేయలేదన్నారు. ఈ విషయమై ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాటగా మేనమేషాలు లెక్కిస్తూ వచ్చాయన్నారు. ఓబీసీల సమరశీల పోరాటాలు ఒకపక్క, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మరో పక్క ఓబీసీలలో పోరాట చైతన్యం నింపడంతో, బెంబేలెత్తిన కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కులగణనకు ఒప్పుకోవడం సంతోషదాయకమన్నారు. కేంద్రంతో పాటు,అన్ని రాజకీయ పార్టీలు కుల గణనకు అంగీకరించడం ద్వారా, దేశంలో సుపరిపాలనకు నాంది పలికినట్లయిందన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయ మందించేందుకే కుల గణనని, కుల,మత,ప్రాంత,భాష, రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలుసామాజిక వర్గాలు భావించడం శుభ పరిణామ మన్నారు.అందులో భాగమే నిన్న ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉపముఖ్యమంత్రులచే జరిగిన అత్యున్నత సమావేశమన్నారు. దేశంలో సుపరిపాలన నందించేందుకు, చేపట్టనున్న సమగ్ర కుల గణనను ఏ మేరకు ఉపయోగించుకోవాలో,ఆ సమావేశంలో చర్చించడాన్ని దేశ ప్రజలందరితో పాటు, ముఖ్యంగా బీసీ సమాజం హర్షిస్తుందని శంకరరావు సంతోషాన్ని వ్యక్తం చేశారు.


27-5pg10exH.qxd:27-5pg10exH.qxd 01/01/01 9:23 AM Page 1




# ఐపిఎల్‌లో.. కాస్ట్‌లీ స్టార్లు ఫెయిల్యూర్


గ్లెన్ మాక్స్‌వెల్


రిషబ్ పంత్


మహమ్మద్ షమీ


రచిన్ రవీంద్ర

## రూ.కోట్లతో కొన్నా ఫలితం సున్నా చెత్త ప్రదర్శన చేసిన టాప్ 5 ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 18వ సీజన్ ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. అభిమానులు ఇప్పటివరకు చాలా ఉత్తేజకరమైన మ్యాచ్‌లను చూశారు. చాలా మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు తమ పేలుడు ఆటతో అందరి హృదయాలను గెలుచుకున్నారు. క్రికెట్ ప్రేమికులు అద్భుతమైన ప్రదర్శనను ఆశించిన చాలా మంది ఆటగాళ్ళు ఉన్నారు. కానీ వారు ఆ అంచనాలను చేరుకోలేకపోయారు. ఐపిఎల్ 2025కి ముందుజరిగిన మెగావేలంలో భారీ ధరకు అమ్ముడు పోయిన కొంతమంది స్టార్ ఆటగాళ్లు మైదానంలో ఫెయిల్ అయ్యారు. వీరు తమ టీమ్స్‌కు భారంగామారిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈజాబితాలో ఉన్న టాప్ 5 టీమిండియా క్రికెటర్స్ కూడా ఉన్నారు. 65 మ్యాచ్‌ల తర్వాత ఈ ఐపీఎల్‌లో అత్యంత చెత్త ప్రదర్శనగా నిలిచిన ఐదుగురు ఆటగాళ్లలో రిషబ్ పంత్ ఒకడు. ఈ ఐపిఎల్ ప్రారంభానికి ముందు, అందరి దృష్టి టీం ఇండియా ఆశాజనక వికెట్ కీపర్ రిషబ్ పంత్ పైనే ఉంది. పంత్ కోసం అన్ని జట్ల మధ్య పోటీ నెలకొంది. కానీ లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రికార్డు స్థాయిలో రూ.27 కోట్లకు వేలం వేయడం ద్వారా అతనిని తమ ఫ్లీట్‌లో చేర్చుకోవడంలో విజయవంతమైంది. కానీ మైదానంలో ప్రదర్శన విషయానికి వస్తే, పంత్ అందరినీ తీవ్రంగా నిరాశ పరిచాడు. రిషబ్ పంత్ లాగే, ఆస్ట్రేలియా బ్యాట్స్ మన్ గ్లెన్ మాక్స్‌వెల్ కూడా ఈ ఏడాది అత్యంత చెత్తగా ఆడాడు. వేలంలో గ్లెన్‌మాక్స్వెల్‌పై నమ్మకం ఉంచి, పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ రూ.4.20 కోట్లకుకొన్నది. కానీ అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఘోరంగా విఫలమయ్యాడు. గాయం కారణంగా వైదొలగడానికి ముందు అతను తన జట్టు తరపున మొత్తం ఏడు మ్యాచ్‌లు ఆడాడు. మహ్మద్ షమీ గాయం తర్వాత తిరిగి వచ్చిన టీం ఇండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి ఈ ఐపిఎల్ 18వ సీజన్ ప్రత్యేకం అంటూ ఏమీ లేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున తొమ్మిది మ్యాచ్‌ల్లో పాల్గొన్నాడు. అతను తొమ్మిది ఇన్నింగ్స్‌లో 56.16 సగటుతో ఆరు విజయాలు మాత్రమే సాధించాడు. ఇక గతేడాదిఅద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్న ఆస్ట్రేలియా యువ బ్యాట్స్‌మన్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ బ్యాట్ కూడా ఈ ఏడాది మాత్రం రాణించలేకపోయాడు. ప్రస్తుత ఐపిఎల్‌లో అతను తన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున మొత్తం ఆరు మ్యాచ్‌ల్లో పాల్గొ న్నాడు. అతను ఆరుఇన్నింగ్స్‌లో 9.17 సగటుతో 55 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కాగా ఈఏడాది న్యూజిలాండ్ క్రికెట్ జట్టు ఆశాజనక ఆట గాడు రచిన్‌రవీంద్ర ప్రదర్శన కూడా అంతగా లేదనే చెప్పవచ్చు. అతను చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఎనిమిదిమ్యాచ్‌ల్లో ఆడాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో 27.29 సగటుతో 191 పరుగులు మాత్రమే చేయగలిగాడు.




## ఫార్ములా రేస్ విజేత కుష్ మైనీ
### చరిత్ర సృష్టించిన ఇండియన్

**న్యూఢిల్లీ:** ఫార్ములా ఎఫ్ 2 రేస్-2025 చరిత్రలో తొలిసారి భారతీయుడు చరిత్ర సృష్టించాడు. 25 ఏళ్ల భారత యంగ్ రేసర్ కుష్ మైనీ విజేతగా నిలిచాడు. ఫార్ములా ఎఫ్ 2 స్ప్రింట్ రేసింగ్‌లో విజయం సాధించిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కాడు. మొనాకోలోని కోట్ డి అజుర్‌లో భారత్ కాలమానం ప్రకారం సోమవారం జామున జరిగిన ఈ స్ప్రింట్ రేసులో కుష్ తొలి స్థానంలో నిలిచాడు. దీంతో, మొనాకోలో టాప్‌లో నిలిచిన ఏకైక భారతీయ రేసర్‌గా అరుదైన ఘనత సాధించాడు. ఫార్ములా 2 యొక్క రివర్స్‌గ్రిడ్ నియమం ద్వారా మైనీ స్ప్రింట్ రేసును పోల్ పొజిషన్ నుండి రైడ్ ప్రారంభించి, దాదాపు 30 ల్యాప్‌ల్లో లీడ్‌లో కొనసాగాడు. తన ప్రత్యర్థి గాబ్రియేల్ మినీ నుంచి తీవ్ర పోటీ ఎదురైనప్పటికీ కుష్ నిలకడగా రాణించి, రేసు పూర్తి చేశాడు. అతడు 44:57.63 నిమిషాల్లోనే రైడ్ కంప్లీట్ చేశాడు. ఇక తన విజయం పట్ల కుష్ సంతోషం వ్యక్తం చేశాడు. తనకు మద్దతుగా నిలిచి వారందరికీ ధన్యవాదాలు తెలిపాడు. ఇక ఈ తాజా విజయంతో కుష్ తదుపరి ఫీచర్ పి-10 రేసుకు కూడా అర్హత సాధించాడు. కాగా 2024లో బుడాపెస్ట్ స్ప్రింట్ రేస్‌లో కుష్ మైనీ తన తొలి విజయాన్ని సాధించాడు. అతని విజయం ఎఫ్2 స్ప్రింట్ ఫార్మాట్‌లో అతని మూడవ ప్రచారాన్ని సూచిస్తుంది. ఎంపి మోటార్‌స్పోర్ట్‌తో 2022 ఎఫ్ఐఎ ఫార్ములా 3 డ్రైవర్స్ ఛాంపియన్‌షిప్‌లో 13వ స్థానంలో నిలిచిన తర్వాత ఈ భారత డ్రైవర్ ఫార్ములా 2కి చేరుకున్నాడు. అతని సింగిల్ సీటర్ ప్రయాణం 2016లో ఇటాలియన్ ఎఫ్4తో ప్రారంభమైంది, ఆ తర్వాత 2018లో బ్రిటిష్ ఎఫ్3లో మూడవ స్థానంలో నిలిచింది మరియు 2020లో రన్నరప్‌గా నిలిచింది. ఈ మార్గంలో, మైనీ ఎఫ్3 ఆసియా సిరీస్‌లో కూడా అనుభవాన్ని పొందాడు.

## ఫోర్ నేషన్స్ హాకీ టోర్నీలో.. భారత్ మహిళా టీమ్‌కే రెండో మ్యాచ్
### ఉరుగ్వేపై 3-2 తేడాతో విజయం



**న్యూఢిల్లీ:** నాలుగు దేశాల జూనియర్ మహిళల హాకీలో భారత్ దూసుకుపోతోంది. ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌లో భారత్ జూనియర్ మహిళల హాకీ జట్టు తన రెండో మ్యాచ్‌లో ఉరుగ్వేపై 3-2 తేడాతో విజయం సాధించింది. అర్జెంటీనాలోని రోసారియోలా జరిగిన ఈ మ్యాచ్‌లో కనికా డబుల్ గోల్స్ సాధించింది. కనికా (46వ నిముషం, 50వ నిముషం) సోనమ్ (21వ నిముషం) భారత్ తరపున గోల్ చేయగా, మిలాగ్రోస్ సీగల్ (3 నిముషం), అగస్టినా మారి (24 నిముషం) ఉరుగ్వే తరపున గోల్స్ చేశారు. ఆట ప్రారంభం నుంచి మూడో నిమిషంలోనే మిలాగ్రోస్ సీగల్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచడంతో ఉరుగ్వే తొలి ఆధిక్యంలో నిలిచింది. రెండవ క్వార్టర్‌లో, 21వ నిమిషంలో సోనమ్ పెనాల్టీ కార్నర్‌ద్వారా గోల్ చేయడంతో భారతదేశం ఈక్వలైజర్‌ను సాధించింది. అయితే, కేవలం మూడు నిమిషాల తర్వాత, అగస్టినా మారి పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేయడంతో ఉరుగ్వే తిరిగి ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ చివరి దశలో కనికా సివాచ్ కీలకమైన బ్రేస్ గోల్స్ చేసి భారత్ విజయం సాధించడంలో సహాయపడింది. ఆమె మొదట 46వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్‌చేసింది, ఆ తర్వాత 50వ నిమిషంలో నిర్ణయాత్మక ఫీల్డ్ గోల్ చేసి విజయాన్ని ఖరారు చేసింది. కాగా భారత్ జూనియర్ మహిళల హాకీ జట్టు తన తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 27వ తేదీన ఆతిథ్య అర్జెంటీనాతో తలపడనుంది.

## క్వలాండర్స్‌కు పాక్ సూపర్ లీగ్ టైటిల్
### 6 వికెట్ల తేడాతో గ్లాడియేటర్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** జింబాబ్వే ఆల్ రౌండర్ సికందర్ రాజా స్టన్నింగ్ ఆటను ప్రదర్శించాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో లాహోర్ క్వలాండర్స్ జట్టు తరపున అతను వీరవిహారం చేశాడు. కేవలం 7 బంతుల్లో 22 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వాస్తవానికి పిఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం టాస్ వేయడానికి 10 నిమిషాల ముందే అతను లాహోర్ స్టేడియం చేరుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆడిన సికందర్ రాజా బర్మింగ్‌హామ్ నుండి ఆగమేఘాల మీద లాహోర్ చేరుకుని లాహోర్ జట్టుకు టైటిల్ అందించాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన క్వెట్టా గ్లాడియేటర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 రన్స్ చేసింది. ఆ జట్టులో నవాజ్ 76 రన్స్ చేశాడు. ఆ తర్వాత భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన లాహోర్ జట్టుకు మరో బంతి మిగిలి ఉండగా విజయాన్ని అందుకున్నది. లాహోర్ టీమ్‌లో పెరీరా 62, నహీమ్ 46, షఫీక్ 41, రాజా 22 రన్స్ చేశారు. ఆరు వికెట్ల తేడాతో లాహోర్ గెలిచింది. ఈ మ్యాచ్‌లో సికందర్ రాజా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. 24 గంటల క్రితం ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో ఆడిన రాజా ఆ మ్యాచ్‌లో 25 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత 20 ఓవర్ల వరకు బ్యాటింగ్ చేశాడు. ఆ మ్యాచ్‌లో జింబాబ్వే ఓటమి పాలైంది. కానీ లాహోర్‌లో జరుగుతున్న పీఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్‌తో 3 ఓవర్లలో 47 రన్స్ అవసరమైన దశలో బ్యాటింగ్‌కు దిగిన సికందర్ రాజా బ్రేవ్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. చివరకు 3 బంతుల్లో 8 రన్స్ అవసరమైన టైంలో రెండు బౌండరీలు కొట్టి జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దీంతో లాహోర్ మూడోసారి టైటిల్ చేజిక్కించుకున్నది.

## వెస్టిండీస్ చేతిలో ఐర్లాండ్ చిత్తు
### మూడో వన్డే సిరీస్ సమం



**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో జరిగిన మూడో వన్డే సిరీస్‌ను వెస్టిండీస్ సమం చేసింది. మూడో వన్డేలో డక్ లూయిస్ పద్ధతిన 197 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్ 1-1తో సమమైంది. డబ్లిన్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 385 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. విండీస్ ఇన్నింగ్స్‌లో ఫస్ట్ డౌన్ బ్యాటర్ కిస్ కార్టీ అద్భుత సెంచరీతో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో 142 బంతులు ఎదుర్కొన్న కార్టీ 15 ఫోర్లు, 8 సిక్స్‌లతో 170 పరుగులు చేశాడు. వెస్టిండీస్ బ్యాటర్లలో కార్టీతో పాటు, కెప్టెన్ షాయ్ హోప్ (75), జస్టిన్ గ్రీవ్స్ (50) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఐరిష్ బౌలర్లలో బారీ మెక్‌కార్తీ 3 వికెట్లు పడగొట్టగా, లైమ్ మెక్‌కార్తీ 2, మెక్‌బ్రైన్, డకిరల్ తలా వికెట్ సాధించారు. అనంతరం వర్షం కారణంగా 46 ఓవర్లలో ఐర్లాండ్ లక్ష్యాన్ని 365గా నిర్ణయించారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 29.5 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలింది. ఐర్లాండ్ బ్యాటర్లలో కేడ్ కార్మైకేల్ (48) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. విండీస్ బౌలర్లలో జైడన్ సీల్స్ 3 వికెట్లు పడగొట్టి ఐర్లాండ్‌ను దెబ్బతీయగా, జోషఫ్, గ్రీవ్స్, ఛేజ్ తలా వికెట్ సాధించారు.

# వాణిజ్యం

## టయోటా కార్ల విక్రయాలు భేష్

**ముంబై, మే 26:** టయోటా కంపెనీ భారతదేశంలో ఫార్చ్యూనర్ కార్లనే ఏకంగా మూడు లక్షల యూనిట్లను విక్రయించింది. 2009లో ప్రారంభమైన ఈ కారు ఆ తర్వాత కాలంలోనే అనేక అప్‌డేట్స్ పొందుతూ వచ్చింది. ఇందులో భాగంగానే 2021లో లెజెండర్ వేరియంట్ విడుదలైంది. అంతకంటే ముందు ఫేస్‌లిఫ్ట్ వేరియంట్స్ కూడా లాంచ్ అయ్యాయి. ఫార్చ్యూనర్ ప్రస్తుతం 2.8 లీటర్ డీజిల్, 2.7 లీటర్ పెట్రోల్ అనే రెండు ఇంజిన్ ఎంపికలలో అందుబాటులో ఉంది. డీజిల్ వేరియంట్ 6 స్పీడ్ మాన్యువల్ లేదా 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలను పొందుతాయి. పెట్రోల్ వేరియంట్ 5 స్పీడ్ మాన్యువల్ లేదా స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్స్ పొందుతుంది. లెదర్ సీట్లు, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఆండ్రాయిడ్ ఆటో అండ్ ఆపిల్ కార్ప్లే కనెక్టివిటీతో కూడిన 8 ఇంచెస్ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, జెబిఎల్ స్పీకర్లు, డ్రైవింగ్ మోడ్‌లు, పార్క్ అసిస్ట్ వంటి ఫీచర్స్



ఫార్చ్యూనర్ కారులో ఉన్నాయి. టయోటా ఫార్చ్యూనర్ ధరల విషయానికి వస్తే, పెట్రోల్ 4/2 ఎటి వేరియంట్ ధర రూ.35.37 లక్షలు. డీజిల్ వేరియంట్ ధర 4/2 ఎంటి ధర రూ.36.33 లక్షల నుంచి రూ.51.94 లక్షల వరకు ఉంటుంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు..


**ముంబై, మే 26:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ అండతో సూచీలు వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభపడ్డాయి. ఈయూతో వాణిజ్య చర్చల గడువును జులై 9 వరకు పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడింది. తాత్కాలికంగా అనిశ్చితులు చల్లారడంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. నిఫ్టీ 25 వేల మార్కు ఎగువన ముగిసింది.



సెన్సెక్స్ ఉదయం 81,928.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరును కొనసాగించింది. ఇంట్రాడేలో 82,492.24 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 455.37 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 148 పాయింట్ల లాభంతో 25,001 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.75 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,332 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## డాలర్ డీలా..రూపాయి పైపైకి

**ముంబై, మే 26:** డాలర్‌తో పోలిస్తేరూపాయి విలువ 40పైసలు పెరిగింది. కరెన్సీ 85.02 వద్ద ప్రారంభమై ప్రారంభ ట్రేడింగ్ లో 84.98ని తాకింది. దీనికి డాలర్ విలువ పతనం, ఆసియా కరెన్సీలలో, ముఖ్యంగా చైనీస్ యువాన్‌లో ర్యాలీ మద్దతు ఇవ్వడంతో రూపాయి ధర పెరిగింది. ఇది ఏడు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. సోమవారం (మే 26)అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 40 పైసలు బలపడి 85.05 వద్ద ప్రారంభమైంది. డాలర్‌లో విస్తృత బలహీనత దేశీయ ఈక్విటీలు బలంగా ఉండటం వంటి కారణాలతో శుక్రవారం (మే 23) నుండి లాభాల వైపు రూపాయి ప్రయాణించింది. భారత కరెన్సీ 85.02 వద్ద ప్రారంభమై ప్రారంభ ట్రేడింగ్‌లో 84.98ని తాకింది. దీనికి డాలర్ విలువ పతనం, ఆసియా కరెన్సీలలో, ముఖ్యంగా చైనీస్ యువాన్‌లో మార్పులతో రూపాయి విలువ పెరగింది. ఇది ఏడునెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. రూపాయి విలువను ఏది నడిపిస్తోంది? ప్రపంచ ఆర్థిక ఆందోళనలు, అమెరికా వాణిజ్యంలో హెచ్చుతగ్గులు కారణంగా డాలర్ ఇండెక్స్ 0.34శాతం తగ్గి 98.67కి చేరుకుంది. డాలర్ విలువ తగ్గడంతో ఆసియా కరెన్సీలు అన్ని చోట్ల లాభపడ్డాయి. చైనీస్ యువాన్ డాలర్‌కు 7.1650కి బలపడి ప్రాంతీయ సెంటిమెంట్‌ను పెంచడంలో సహాయపడింది. ప్రభుత్వానికి ఆర్‌బిఐ రికార్డు స్థాయిలో రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్ ఆర్థిక ఒత్తిడిని తగ్గించడం ద్వారా రూపాయికి మద్దతు ఇస్తూనే ఉంది. శుక్రవారం (మే 23) రూ.1,794 కోట్ల నికర ఈక్విటీ కొనుగోళ్లతో బలమైన ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు భారత మార్కెట్లలో పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రపంచ సంకేతాలు, స్థానిక స్థూల డేటా ద్వారా ఈ వారం రూపాయి 84.9085.30 మధ్యలో ఉంటుందని కరెన్సీ వ్యాపారులు భావిస్తున్నారు. ఏప్రిల్ ఐఐపి, క్యూ1 జిడిపి సంఖ్యలతో సహా కీలకమైన దేశీయ డేటా పాయింట్లు ఈ వారం చివరిలో రానున్నాయి. ఇవి స్వల్పకాలిక సెంటిమెంట్‌ను రూపొందించవచ్చు. శుక్రవారం (మే 23) మార్కెట్ పుంజుకున్నప్పటికీ, ఈ నెలలో ఆసియా కరెన్సీలలో రూపాయి బలహీనమైన వాటిలో ఒకటిగా ఉంది. కొరియన్ వోన్, థాయ్ బాట్, ఇండోనేషియా రూపాయి బలమైన లాభాలను నమోదు చేశాయి. ఇక భారతదేశం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. త్వరలోనే జర్మనీని అధిగమించి మూడవ స్థానాన్ని కూడా పొందే అవకాశం ఉందని నీతీ అయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం తెలిపారు. నీతీ అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 10వ సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో భారత ఆర్థిక పురోగతిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఇప్పుడు ప్రపంచంలో మనం నాల్గవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ. భారత్ 4 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ. భారతదేశం జపాన్ కంటే పెద్దది. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే మనకంటే ముందు ఉన్నాయి. మనం ప్రణాళిక వేసిన, ఆలోచించిన దానికే కట్టుబడి ఉంటే, మనం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి మరో 2 నుండి 3 సంవత్సరాల సమయం మాత్రమే ఉంది అని బీవీఆర్ సుబ్రమణ్యం అన్నారు.



## అధిక-రిస్క్ మొబైల్ నంబర్లపై యుపిఐ లావాదేవీలు బ్లాక్

**ముంబై, మే 26:** భారత ప్రభుత్వం ఒక పెద్ద ప్రకటన చేసింది. ఇప్పటి నుండి అనేక మొబైల్ నంబర్లకు ఆర్‌బిఐ చెల్లింపులు చేయలేరు. దేశంలోని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆర్థిక మోస ప్రమాద సూచిక సాంకేతికతను ప్రవేశపెట్టింది. ఈ సేవ అన్ని మొబైల్ నంబర్‌లను విశ్లేషిస్తుంది. వాటిలో ఇది అధికరిస్క్ మొబైల్ నంబర్‌లపై యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేస్తుంది. దేశంలో ఆర్థిక నేరాలను గుర్తించి నిరోధించడానికి ఈ కొత్త సాధనాన్ని రూపొందించామని ప్రభుత్వం తెలిపింది. దేశంలో సురక్షితమైన ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి రూపొందించబడిన ఒక పెద్ద డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లో ఈ కొత్త ఆర్‌బిఐ వ్యవస్థ భాగం అని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు యూపీఐ లావాదేవీల నష్టాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. భారతదేశంలోని మొత్తం యూపీఐ లావాదేవీలలో 90 శాతం ఈ ప్లాట్‌ఫామ్‌లకే పరిమితం అయ్యాయి. ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ ప్రాథమికంగా ఏదైనా సైబర్ నేరంలో పాల్గొన్న లేదా ధృవీకరణ ప్రక్రియకు ప్రమోట్ చేయబడని లేదా నియంత్రణ సంస్థ నియమాలను ఉల్లంఘించిన మొబైల్ నంబర్‌లను గుర్తిస్తుందని టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సాంకేతికత ఈ సంఖ్యలన్నింటినీ రిస్క్ ఆధారంగా ఈ క్రింది విధంగా విభజిస్తుంది. మీడియం, హై, సీరియస్‌లీ హై. ఈ విభజన నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా ప్రకారం జరుగుతుందని తెలిపింది. ఈ విభజన జాబితా అన్ని వాటాదారులకు రియల్ టైమ్ ప్రాతిపదికన పంపిస్తుంది. ప్రమాదకర మొబైల్ నంబర్లను త్వరగా గుర్తించడం సులభం అవుతుంది. ఒక వ్యక్తి అంత హైరిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే, ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీ లన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియంరిస్క్ నంబర్‌కు డబ్బు పంపేటప్పుడు కస్టమర్‌లకు హెచ్చరిక సందేశం పంపిస్తుంది. లావాదేవీని మాన్యువల్‌గా పూర్తి చేయమని అడుగుతారు.




## ఇండియన్ స్టార్టప్‌తో యమహా జత..

**ముంబై, మే 26:** యమహా కంపెనీ త్వరలో రివర్ ఇండి ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. రాబోయే యమహా ఈవీకు ఆర్‌వై 01 అనే కోడ్ నేమ్ కూడా ఉంది. రివర్ ఇండి ఈవీ స్కూటర్ మాదిరిగానే బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, పవర్ ట్రెయిన్‌ను ఉపయోగిస్తుందని పలు నివేదికల ద్వారా స్పష్టమైంది. జపాన్‌కు చెందిన యమహా మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో రివర్ ఇండి కంపెనీ సుమారు 40 మిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. రివర్ ఇండీ భాగస్వామ్యంతో కొత్త యమహా ఆర్‌వై01 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ పండుగ సీజన్‌తో ఉత్పత్తి ప్రారంభించి ఈ సంవత్సరం చివరి నాటికి లాంచ్ అవుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త



ఈవీ భారతదేశం, అమెరికా, యూరప్లోని యమహా గ్లోబల్ ఇంజనీరింగ్ బృందాలు అభివృద్ధి చేస్తున్నాయి. యమహా డిజైన్ మరియు బ్రాండ్ ఎథోస్‌తో వచ్చే ఈ స్కూటర్ లాంచ్ అయినా ఇంజనీరింగ్, టెస్టింగ్, పరిశోధన, అభివృద్ధి, అన్నీ రివర్ కంపెనీ ద్వారా నిర్వహిస్తారు. డిజైన్ ఫైనల్ అయిన తర్వాత యమహా ఆర్‌వై ఈవీ స్కూటర్‌ను బెంగళూరులోని రివర్ కంపెనీ తయారు చేస్తుంది. ఇక్కడి నుంచే ఈ స్కూటర్ ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారు. దీని వల్ల దేశంలో ఉత్పత్తి పరిమాణం పెరుగడంతో ఖర్చులు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.యమహా ఆర్‌వై 01 భారతదేశంలో ప్రారంభిస్తే టీవీఎస్ ఐక్యూబ్, ఏథర్ రిజ్టా, బజాజ్ చేతక్, హీరో విడీ వీ1 వంటి ఈవీ స్కూటర్లకు గట్టి పోటీనిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps